అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

గురువారం 27-02-2025 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 11 | సంచిక : 57 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



50లక్షల డాలర్ల గోల్డ్ కార్డ్

సంపన్నులైన వలసదారులకు ట్రంప్ కొత్త ఆఫర్

వాషింగ్టన్ : సంపన్నులైన వలసదారులు అమెరికా పౌరసత్వం పొందేందుకు గానూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కొత్త ఆఫర్ ప్రకటించారు. 50లక్షల డాలర్లుతో గోల్డ్ కార్డు కొంటే పౌరసత్వం లభిస్తుందని చెప్పారు. గ్రీన్‌కార్డ్ ...13లో

ఆటగదరా శివ!

ఆకలి... ఆరాధన..



కీసరగుట్టలో మహాశివరాత్రి దృశ్యం



అనుమతులివ్వండి

రాష్ట్రాభివృద్ధికి చేయూతనివ్వండి..

- హైదరాబాద్ మెట్రో ఫేజ్-2... సెమీ కండక్టర్ మిషన్... ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం, డ్రైపోర్టులు మంజూరు చేయండి
- మూసీ పునరుజ్జీవానికి ఆర్థిక సహకారం అందించండి : ప్రధాని మోడీతో భేటీలో రేవంత్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే ముఖ్యమైన ఆరు ప్రాజెక్టులకు కేంద్రం నుంచి అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందించాలని ప్రధాని మోడీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మహానగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకూ అందుబాటులోకి తెచ్చే మెట్రో రైల్ ఫేజ్-2కు అనుమతించాలని కోరారు. గత ప్రభుత్వం పదేండ్లుగా నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధాని మోడీకి సీఎం తెలిపారు. బుధవారం ప్రధాని మోడీతో ఆయన అధికారిక నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఆయన వెంట రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఉన్నారు. దాదాపు గంటపాటు సాగిన ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన ఆరు అంశాలను ప్రధాని మోడీ దృష్టికి సీఎం తీసుకెళ్లారు.

ప్రధాని దృష్టికి ఆరు అంశాలు

మెట్రో రైల్ ఫేజ్-2, రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగం మంజూరు, మూసీ పునర్జీవన ప్రాజెక్ట్‌కు ఆర్థిక సహకారం, మూసీ-గోదావరి లింక్ ప్రాజెక్ట్‌కు రూ.2 వేల కోట్లు, రాష్ట్రానికి అదనపు ఐపీఎస్‌ల కేటాయింపు, ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టుకు అనుమతి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. హైదరాబాద్ నగరంలో మెట్రో ఫేజ్-2 కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన ఐదు కారిడార్లను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిందని తెలిపారు. కేంద్రంతో కలిసి జాయింట్ వెంచర్‌గా ఈ ప్రాజెక్ట్‌ను చేపడుతున్నట్టు వివరించారు. ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా 18శాతం (రూ.4,230కోట్లు), రాష్ట్ర ప్రభుత్వ వాటా 30శాతం (రూ.7,313 కోట్లు), రుణ భాగం 48శాతం (రూ.11,693 కోట్లు)గా ఉందన్నారు. బెంగళూరు సెకండ్‌ఫేజ్ (రూ. 14,78 కోట్లు)ను 2021లో, థర్డ్‌ఫేజ్ (రూ.15,611 కోట్లు) ను 2024లో కేంద్రం ఆమోదించినట్టు గుర్తుచేశారు. అలాగే చెన్నై మెట్రో సెకండ్ ఫేజ్ (రూ.63,246కోట్లు) 2024లో ఆమోదం పొందినట్టు వివరించారు. ఈ దిశలోనే హైదరాబాద్ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మెట్రో సెకండ్ ఫేజ్ కోసం ...5లో

కేంద్రం నుంచి ప్రాజెక్టుల్ని అడ్డుకుంటుంది కిషన్‌రెడ్డే..

ఆయన కేసీఆర్‌కు వ్యాపార భాగస్వామి

- సీబీఐ కేసుల ఎఫెక్ట్... త్వరలో బీజేపీలోకి బీఆర్ఎస్ విలీనం
- బీజేపీనే మాకు రాజకీయ ప్రత్యర్థి
- అప్పుడు రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయి? : ఢిల్లీలో మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ దుర్ఘటనకు బీఆర్ఎస్సే కారణం

14లో..

బీసీల గురించి మాట్లాడే అర్హత బీజేపీకి ఎక్కడిది?

- ప్రతి అంశాన్ని మతంతో జోడించడం సరికాదు : కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలపై సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పోరా డిన బీజేపీకి వారి గురించి మాట్లాడే అర్హత ఎక్కడిదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ప్రశ్నించారు. ఇస్లాం మతం స్వీకరించిన బీసీ లకు రిజర్వేషన్లు వర్తింప జేయడానికి వీల్లేదంటూ బీజేపీ నాయ కుడు, కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించ డాన్ని తీవ్రంగా ఖండించారు. దూదేకుల, పాకీపని చేసేవారు, రాళ్లుకొట్టి బతికేవారు, అత్తర్‌సా హెబ్‌లు, ఇతర అనేక రకాలైన వృత్తులు చేస్తూ, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా తీవ్ర




అణచి వేతకు గువుతు న్నారని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తరగతులు సామా జిక న్యాయం కావాలని రిజర్వే షన్లు కోరుతున్నారని తెలిపారు. ఇస్లాం మతం స్వీకరించినంత మాత్రాన రిజర్వేషన్లను వారికి అమలు చేయడానికి వీల్లేదనడం, ప్రతి అంశాన్ని మతంతో జోడించడం సరైందికాదని పేర్కొన్నారు.

తాము కులగణనకు వ్యతిరేకం కాదని బండి సంజయ్ చెబుతున్నారు కానీ పార్లమెంట్‌లో మాత్రం కులగణనను బీజేపీ వ్యతిరేకిస్తున్నదని జాన్‌వెస్లీ విమర్శించారు. కులగణనను వ్యతిరేకిం చడం వల్ల బీసీలకు సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం అమలు జరగబోదని తెలిపారు. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పోరాడిన బీజేపీ, బీసీల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. దేశవ్యాప్తంగా బీసీల హక్కులను కాలరాయడంతోపాటు, ఇక్కడ కూడా బీసీల పేరుతో ముస్లిం, మైనార్టీల హక్కులను ...13లో

మోగుతున్న వడ్డీల మోత

జనవరి నాటికి 124 శాతం మిత్తి చెల్లించిన సర్కార్



- వీలైనంత తొందరగా అప్పులను వదిలించుకునే యోచన
- కొత్త రుణాలపై ఎఫ్ఆర్‌బీఎం నిబంధనలు కఠినతరం
- ఒక్కపైసా విదల్చని కేంద్రం

నవతెలంగాణబ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ఖజానాపై వడ్డీల మోత మోగుతోంది. బీఆర్ఎస్ పదేండ్ల కాలంలో చేసిన అప్పులు, ఆ తర్వాత ఇప్పటి వరకూ తీసుకున్న రుణాలకు గాను మిత్తీలు నానాటికీ పెరిగి పోతు న్నాయి. దీంతో ఆదాయంలో సింహ భాగం కిస్తీలు, వడ్డీలకే చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో వడ్డీలకు రూ.17,729 కోట్లు చెల్లించాల్సి ఉంటుందంటూ ప్రభుత్వం తన బడ్జెట్‌లో అంచనాలేసుకుంది. ఇది 2024 ఏప్రిల్ నుంచి ప్రారంభమైన ఆర్థిక సంవత్సరం నుంచి ఈ యేడాది మార్చి వరకూ వేసుకున్న అంచనాలు. అయితే ఈ అంచనాలను మన వడ్డీల చెల్లింపులు ఎప్పుడో దాటేశాయి. జనవరి చివరినాటికే మిత్తీల రూపంలో సర్కారు అక్షరాలా రూ.22,056 కోట్లను వివిధ ఆర్థిక సంస్థలకు చెల్లించింది. అంటే వేసుకున్న అంచనాలకు అదనంగా 24 శాతం... మొత్తంగా 124 శాతాన్ని వడ్డీల కోసం ఖర్చు చేశారన్నమాట. కాగా గతేడాది ఇదే సమయానికి వడ్డీలకు ...2లో

జనవరి నాటికి ముఖ్యమైన చెల్లింపులిలా... (రూ.కోట్లలో)

అంశం	అంచనాలు	వాస్తవాలు	శాతం
వడ్డీలకు చెల్లింపులు	17,729	22,056	124
జీతాలు, భత్యాలు	40,041	35,555	88
పెన్షన్లు	11,641	14,153	121
సబ్సిడీలు	16,242	11,303	69

పట్టం కట్టేదెవరికి?



- హోరాహోరీగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం
- ప్రలోభాలతో గట్టెక్కాలనుకుంటున్న కొందరు అభ్యర్థులు
- డబ్బు, తాయిలాలతో ఉపాధ్యాయులకు గాలం
- కార్పొరేట్, రియల్టర్లను ఓడించాలనే పట్టుదలతో పంతుళ్లు
- విద్యారంగ పరిరక్షణ, టీచర్ల సంక్షేమం కోసం నిలబడే వారికే మద్దతు
- ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేడే

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో శాసనమండలి ఉపాధ్యాయ, పట్ట భద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు గురువారం పోలింగ్ జరగనుంది. ఉదయం ఎనిమిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవడానికి అవకాశము న్నది. ఈ ఎన్నికల కోసం ఎన్నికల కమిషన్ ఏర్పాట్ల ను పూర్తి చేసింది. మంగళవారం సాయంత్రం వరకు ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రచారం హోరాహోరీగా సాగింది. ఉపాధ్యాయులు, అధ్యాపకులను ఆకర్షించేందుకు విశ్వప్రయత్నం చేశారు. వరంగల్ - ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి మొత్తం 19 మంది, మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్- కరీంనగర్ ఉపాధ్యాయ నియోజక వర్గం నుంచి 15 మంది, పట్టభద్రుల నియోజక వర్గం నుంచి 56 మంది కలిపి మొత్తం ...6లో

సర్వం సిద్ధం

ఓటు హక్కు వినియోగానికి గుర్తింపు కార్డు తప్పనిసరి

- వరంగల్- ఖమ్మం- నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి

6లో..

15 మీ. దూరంలో రెస్క్యూ టీమ్‌లు

కార్మికులు సజీవంగా వస్తారని ఆశిస్తున్నాం

- అంతర్జాతీయ నిపుణులను తీసుకొచ్చాం
- గ్యాస్ కట్టర్‌తో డ్రిల్లింగ్ మిషన్‌ను తొలగిస్తున్నాం
- రెండ్రోజుల్లో ఆపరేషన్ పూర్తి చేసేందుకు ప్రణాళిక
- టన్నెల్ వర్క్స్ నిష్ణాతులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి
- రాజకీయ విమర్శలు తగదని వ్యాఖ్య




నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి / అచ్చంపేట

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చేం దుకు అంతర్జాతీయ నిపుణులతో సహాయక చర్యలు చేపట్టినట్టు మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఘటనా స్థలంలో బుధవారం ఉదయం మంత్రులు పనులను పర్య వేక్షించారు. అనంతరం అధికారులు, నిపుణులు, సహాయక బృందాల ప్రతినిధులతో సమీక్షించారు. ఆ తర్వాత ఎస్ఎల్‌బీసీ క్యాంప్ కార్యాలయం దగ్గర మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్‌రెడ్డితో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ ...13లో

కేఆర్ఎంబీ భేటీకి ఏపీ డుమ్మా

నేడు మళ్లీ సమావేశం



- రాహుల్ బొజ్జా అసంతృప్తి
- తమ వాదనలను కేంద్రానికి పంపాలని డిమాండ్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సమావేశానికి ఆంధ్రప్రదేశ్ సాగునీటి పారుదల అధికారులు గైర్హాజరయ్యారు. దీంతో గురువారం మళ్లీ భేటీ కావాలని బోర్డు చైర్మెన్ అతుల్‌జైన్ నిర్ణయించారు. ఈ మేరకు రెండు రాష్ట్రాల నీటి పారుదల శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ సమావేశానికి తెలంగాణ నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్‌బొజ్జా, ఇంజినీర్ ఇన్ చీఫ్ జి అనిల్‌కుమార్ వెళ్లారు. ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ అధికారుల వైఖరిని తప్పుబట్టారు. కృష్ణా బోర్డు సమావేశానికి ఎలాంటి సమాచారం లేకుండా గైర్హాజరు కావడం సరికాదన్నారు. ఏపీ అధికారుల తీరుపై రాహుల్ బొజ్జా అసంతృప్తి వ్యక్తం చేశారు. 'బోర్డు సమావేశం ఏర్పాటు చేస్తే.. ఉద్దేశపూర్వకంగానే ఏపీ అధికారులు రాలేదని' వ్యాఖ్యానించారు. కృష్ణా జలాలు, 119 టీఎంసీలను తాగు, సాగు నీటికి కేటాయించే విషయమై తాము చేసిన ...13లో

66,240 మంది ఉపాధి కూలీల ఖాతాల్లో డబ్బులు

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం షురూ

- ప్రస్తుతం ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో అమలు
- ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మిగతా జిల్లాల్లో..
- మండలానికి ఒక గ్రామంలో పథకం వర్తింపు



వివరాలు 3లో

దోషులుగా తేలిన నేతలపై జీవితకాల నిషేధానికి వ్యతిరేకం

ఆరేండ్ల పాటు వేటు సమంజసం



- పార్లమెంట్‌దే అంతిమ నిర్ణయం
- సుప్రీంకోర్టులో కేంద్రం అఫిడవిట్

వివరాలు 13లో

ఎన్నికల ప్రచారవ్యయంలో బీజేపీ టాప్

ఆదాయంలోనూ ఆ పార్టీదే పైచేయి



న్యూఢిల్లీ : 2023- 24లో ఎన్నికలు, సాధారణ ప్రచారం కోసం బీజేపీ అక్షరాలా రూ. 1,754 కోట్లు ఖర్చు చేసింది. ఆ సంవత్సరం వివిధ పార్టీలు చేసిన వ్యయం తో పోలిస్తే బీజేపీ పెట్టిన ఖర్చే అధికమని అసోసియేషన్ ...13లో

గిరిజన హక్కులకు తూట్లు

అటవీ భూముల నుంచి బలవంతంగా గెంటివేస్తున్న మోడీ సర్కార్

- వాణిజ్య అవసరాలకు ప్రకృతి సంపద ధారాదత్తం
- చట్టాలను కార్పొరేట్లకు చుట్టాలుగా మారుస్తున్న సర్కార్

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్రమోడీ తన తాజా 'మన్ కీ బాత్' కార్యక్రమంలో గిరిజనులపై ప్రశంసల వర్షం కురిపించారు. అనేక గిరిజన తెగలు మన చరిత్ర, సంస్కృతిలో అంతర్భాగమయ్యాయని, పలువురు గిరిజనులు దేవతలుగా కీర్తించబడ్డారని కొనియాడారు. అటవీ సంపద పరిరక్షణలో వారంతా భాగస్వాముల వుతున్నారని చెప్పారు. ప్రకృతితో ఎలా సహజీవనం చేయాలో వారు ఈ ప్రపంచానికి నేర్పారని తెలిపారు. ఈ నెల 23న ప్రధాని తన 119వ మన్ కీ బాత్‌లో గిరిజనం గురించి చెప్పిన మాటలు అక్షర సత్యాలు. అయితే ప్రకృతితో గిరిజనులకు ఉన్న అనుబంధాన్ని తన ప్రభుత్వం ఎలా తెంచేస్తోందో మాత్రం ఆయన చెప్పలేదు. తమ ఆవాసాలుగా భావించే నదులు, అడవులు, కొండలు, గుట్టలు, పచ్చిక బయళ్ల నుంచి గిరిజనులను ఎలా తరిమేస్తున్నదీ చెప్పలేదు.

నిరాశ్రయులవుతున్న లక్షలాది మంది ఎస్టీలు

2013లో రూపొందించిన ఓ అంచనా ప్రకారం... వన్యప్రాణుల సంరక్షణ కేంద్రాలు, జాతీయ పార్కుల ఏర్పాటు పేరుతో ఆరు లక్షల మంది గిరిజనులను కేంద్రం నిరాశ్రయులను చేసింది. దేశంలో ఉన్న పులుల సంరక్షణ ప్రాంతాల (టైగర్ రిజర్వ్) నుంచి 64,801 కుటుంబాలను కలిగిన 591 గ్రామాలను ఖాళీ చేయించే ప్రక్రియను వేగవంతం చేయాలని పులుల సంరక్షణ జాతీయ సంస్థ గత సంవత్సరం జూన్ 19న సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ సంస్థ కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ఆజమాయిషీలో నడుస్తోంది. టైగర్ రిజర్వ్‌లలో నివసిస్తున్న వేలాది మంది గిరిజనులు ఆ సంస్థ ఆదేశాలను నిరసిస్తూ ఆందోళన కొనసాగిస్తున్నారు. దేశంలోని యాభై టైగర్ రిజర్వ్‌ల నుంచి ఐదున్నర లక్షల మంది ఎస్టీలు, ఇతరులను బలవంతంగా ఖాళీ చేయించేందుకు కేంద్రం ప్రయత్నాలు చేస్తోంది. అయితే ఇలా షెడ్యూల్డ్ తెగల వారిని టైగర్ రిజర్వ్‌ల నుంచి బలవంతంగా ...13లో

Mann Ki Baat



మోగుతున్న వడ్డీల మోత

(మొదటిపేజీ తరువాయి)

చెల్లింపుల అంచనాల్లో 85 శాతాన్నే ప్రభుత్వం చెల్లించటం గమనార్హం.

బీఆర్ఎస్ పదేండ్ల కాలంలో చేసిన అప్పులను సాధ్యమైనంత త్వరగా వదిలించుకోవాలనే ఉద్దేశంతోనే వీలైనంత ఎక్కువ మేర అసలు, వడ్డీలను చెల్లిస్తున్నామని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే లెక్కకు మిక్కిలిగా ఉన్న రుణభారంతో ప్రభుత్వానికి కొత్త అప్పులు పుట్టే పరిస్థితి లేదని ఆయా వర్గాలు తెలిపాయి. మరోవైపు 2023 నుంచి ఎఫ్ఆర్‌బీఎమ్ (ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెటరీ మేనేజ్‌మెంట్) నిబంధనలను కేంద్రం కఠినతరం చేయటంతో ఆ రూపంలో కూడా నిధులు తెచ్చుకునేందుకు వీల్లేకుండా పోయింది. ఈ నేపథ్యంలోనే ఖజానాకు భారమైనా 'అప్పుల తిప్పల' నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నామని ఆర్థికశాఖ అధికారులు చెబుతున్నారు. ఇదే విషయాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సైతం ఇటీవల పలు సందర్భాల్లో ప్రస్తావించారు.

మరోవైపు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సైతం తాను చేసిన అప్పులకు ఏడాదికి రూ.12.67 లక్షల కోట్ల మేర వడ్డీలను చెల్లిస్తోంది. అంటే కేంద్రం నెలకు సగటున రూ.లక్ష కోట్లకు పైగా మిత్తి కడుతోందన్నమాట. ఆ చొప్పున గంటకు 145.66 కోట్లను వడ్డీల రూపంలో చెల్లిస్తున్నారు. ఇదే సమయంలో తెలంగాణతోపాటు ఇతర అనేక రాష్ట్రాలు ఆర్థిక సాయాలు, గ్రాంట్లు, వెనుకబడిన జిల్లాలు, ప్రాంతాలకు నిధులు కేటాయించాలని అడిగితే మాత్రం మోడీ సర్కారు చిల్లిగవ్వ కూడా విదల్చకపోవటం గమనార్హం. అప్పులు, వడ్డీలకు కట్టేందుకు డబ్బులుంటాయి గానీ, రాష్ట్రాలకు ఇచ్చేందుకు మాత్రం లేవా? అనే విమర్శలు వెల్లువెత్తుతున్నా కేంద్రం స్పందించకపోవటం విస్మయపరిచే అంశం.

అదే రోజు ఏసీ, ఎయిర్ కూలర్ డెలివరీ : క్రోమా

సికింద్రాబాద్ : ఈ వేసవిలో జంట నగరాల్లో తమ స్టోర్లలో ఏసీ, ఎయిర్ కూలర్ కొనుగోలు చేసిన వారికి అదే రోజు డెలివరీ అందిస్తోన్నట్లు క్రోమా తెలిపింది. సాయంత్రం ఆరు గంటల్లోపూ ఆర్డర్ చేసిన వారికి వేగవంతమైన సర్వీసును ఇస్తున్నట్టు పేర్కొంది. తమ క్రోమా స్టోర్లు లేదా టాటా న్యూ యాప్ ద్వారా ఆర్డర్ చేయవచ్చని ఇన్ఫినిటీ రిటైల్ లిమిటెడ్ (క్రోమా) సీఈఓ శిబాషిష్ రాయ్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 28 నగరాల్లో ఒకే రోజు డెలివరీలను అందిస్తున్నామన్నారు.

షార్ప్ నుంచి పెక్సెల్ స్మార్ట్‌బోర్డ్ విడుదల

న్యూఢిల్లీ : పని ప్రదేశాలు, తరగతి గదులలో మెరుగైన కమ్యూనికేషన్ కోసం పిక్సెల్ ఎడ్జ్ ఇంటరాక్టివ్ స్మార్ట్ బోర్డ్‌ను విడుదల చేసినట్లు షార్ప్ బిజినెస్ సిస్టమ్స్ (ఇండియా) తెలిపింది. హైదరాబాద్‌లో జరిగిన "షార్ప్ కనెక్ట్ జోన్" కస్టమర్ రోడ్‌షోలో దీన్ని ఆవిష్కరించింది. ఈ స్మార్ట్ బోర్డ్‌తో సౌకర్యవంతమైన కనెక్టివిటీ, సులభమైన కమ్యూనికేషన్, మెరుగైన సహకారాన్ని అందిస్తుందని స్మార్ట్ బిజినెస్ సొల్యూషన్స్ అధ్యక్షుడు సుఖ్‌దేవ్ సింగ్ పేర్కొన్నారు.

శక్తి గ్రూప్ రూ.1700 కోట్ల పెట్టుబడులు

భోపాల్ : సోలార్ పంపులు, మోటార్ల తయారీ, సరఫరాదారు అయిన శక్తి పంపులు (ఇండియా) రూ.1700 కోట్ల పెట్టుబడులను ప్రకటించింది. మధ్యప్రదేశ్‌లో జరిగిన ఇన్వెస్టర్ల మీట్‌లో ఇందుకు అంగీకరించినట్టు ఆ సంస్థ ఓ ప్రకటనలో పేర్కొంది. పితంపూర్‌లోని సుమారు 64 హెక్టార్ల పారిశ్రామిక భూమిలో జరగనున్న విస్తరణ ద్వారా పునరుత్పాదక ఇంధన సౌర వేఫర్‌ల నుండి సౌర ఘటాలు, సౌర పంపింగ్ వ్యవస్థలు, విద్యుత్ వాహన భాగాల కోసం అత్యాధునిక తయారీ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆ కంపెనీ చైర్మెన్ దినేష్ పాటిదార్ పేర్కొన్నారు.

కోర్టుల్లో కేసుల వాదనకు.. రూ.400 కోట్లకుపైనే..

ఖర్చు చేసిన కేంద్రం



న్యూఢిల్లీ: కోర్టుల్లో కేసుల వాదనకు మోడీ సర్కార్ గత పదేండ్లలో రూ.400 కోట్లకు పైగా ఖర్చు చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో వ్యాజ్యాల కోసం కేంద్రం రూ.66 కోట్లు వ్యయం చేసింది. గత ఆర్థిక సంవత్సరం కంటే ఇది రూ.9 కోట్లు ఎక్కువ. ప్రస్తుత బడ్జెట్ సమావేశాల సందర్భంగా లోక్‌సభలో అడిగిన ఒక ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు సమాధానం ఇచ్చింది. 2014-15లో వ్యాజ్యాల కోసం రూ.26.64 కోట్లు, 2015-16లో రూ.37.43 కోట్లు ఖర్చు చేసినట్టు తెలిపింది. 2014-15 నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరాల మధ్య గత పదేండ్లలో కోర్టుల్లో వ్యాజ్యాల కోసం రూ. 409 కోట్లకు పైగా ఖర్చు చేసినట్టు కేంద్ర ప్రభుత్వం పేర్కొంది.కాగా, దేశంలోని పలు కోర్టుల్లో పెండింగ్ ఉన్న సుమారు ఏడు లక్షల కేసుల్లో కేంద్రం ఒక పార్టీగా ఉందని న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘావాల్ ఇటీవల రాజ్యసభకు తెలియజేశారు. సుమారు రెండు లక్షల కేసుల వ్యాజ్యాల్లో ఆర్థిక మంత్రిత్వ శాఖ మాత్రమే లిటిగెంట్‌గా ఉందని చెప్పారు. లీగల్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ బ్రీఫింగ్ సిస్టమ్ డేటా ఆధారంగా ఈ వివరాలు వెల్లడించారు.మరోవైపు పెండింగ్ కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేయడానికి ప్రయత్నించే జాతీయ వ్యాజ్య విధానంపై ప్రభుత్వం కృషి చేస్తోందని న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘావాల్ తెలిపారు. ఎన్నో ఏండ్లుగా మార్పులు చేర్పులతో పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదిత ముసాయిదాపై కేంద్ర మంత్రివర్గం త్వరలో తుది నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

రైతు వేదికలు ఉన్నట్టేనా?

ఆగిన నిర్వహణా ఖర్చుల పైసలు

- 'రైతు నేస్తం' కార్యక్రమం, శిక్షణకు డబ్బుల్లేవ్
- చాలా చోట్ల ఊడ్చే దిక్కులేదు.. దుమ్ముపట్టిన వైనం
- ఊరికి దూరంగా ఉండటంతో మద్యం ప్రియులకు అడ్డాగా మారిన వైనం





నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రైతులకు బహుళ ప్రయోజనాల చేకూర్చాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన రైతు వేదికల నిర్వహణ కష్టంగా మారింది. నిర్వహణ ఖర్చులకు ప్రభుత్వం పైసలివ్వట్లేదు. కనీసం ఊడ్చి పరిసరాలను పరిశుభ్రం చేయించలేని పరిస్థితి ఉంది. కరెంట్ బిల్లు, మంచి నీళ్లు, శిక్షణా కార్యక్రమాలకు టీ, బిస్కెట్, స్టేషనరీ, వాచ్‌మెన్ వంటి నిర్వహణా భారమంతా వ్యవసాయ విస్తరణ అధికారులపైన పడటంతో చేతులెత్తేస్తున్నారు. నిర్వహణకు నిధులివ్వకపోవడంతో వారంలో రెండు రోజులు జరపాల్సిన రైతుల సమావేశాలు, పంటల సాగు, ఆధునిక పద్దతులు, వాణిజ్య పంటలు, ఎరువులు, విత్తనాలు, వాతావరణ పరిస్థితులు, తెగుళ్లపై అవగాహన, శిక్షణా కార్యక్రమాలు సైతం మొక్కుబడిగా మారాయి. రాష్ట్ర వ్యాప్తంగా 2601 రైతు వేదికలు ఏర్పాటుకాగా, ఒక్కో రైతు వేదికకు నెలకు రూ.9 వేల చొప్పున చెల్లించాల్సిన నిధులు ఆగిపోయాయి.

వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పుల మేరకు క్షేత్రస్థాయిలోనే వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉండేందుకు వీలుగా గత ప్రభుత్వం 2020లో రైతు వేదికల్ని నిర్మించింది. ప్రతి 5 వేల ఎకరాలకు ఒక క్లస్టర్‌ను ఏర్పాటు చేసి ఒక్కో క్లస్టర్‌కు రైతు వేదికను నిర్మించారు. మూడు, నాలుగు గ్రామాలకు కలిపి ఒక రైతు వేదికలున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లాలో 322 రైతు వేదికలున్నాయి. వ్యవసాయ రంగానికి సంబంధించిన విషయాలపై అవగహన, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించేందుకు నెల నెలా నిర్వహణ ఖర్చుల కోసం మొదట్లో రూ.3 వేల చొప్పున చెల్లించారు. నిర్వహణా ఖర్చులు పెరగడంతో 2022 ఆగస్టు వరకు రూ.9 వేల చొప్పున చెల్లించారు. రైతు వేదికలను ఏర్పాటుచేసిన సమయంలో అనేక విమర్శలు వచ్చాయి. గత ప్రభుత్వమే ఏర్పాటుచేసినా.. రైతు వేదికలకు అధికారులు చాలా చోట్ల వెళ్లే వారు కాదు. రైతు వేదికలను తమకు అనుకూలంగా ఉన్న చోట్ల అప్పటి పాలకులు నిర్మించారు. చాలాచోట్ల రైతులు ఉపయోగించలేని పరిస్థితి ఏర్పడింది. కొన్ని చోట్ల మాత్రమే రైతులకు ఉపయోగపడ్డాయి.

ఉమ్మడి మెదక్ జిల్లాకు రూ.7.82 కోట్ల బకాయిలు

రైతు వేదికలకు నెల నెలా రావాల్సిన నిర్వహణా నిధులను 2022 ఆగస్టు వరకు ప్రభుత్వం ఇచ్చింది. ఆ తర్వాత నిధులు సర్దుబాటు కావట్లేదన్న నెపంతో బకాయిపెడుతూ వచ్చింది. ఒక్కో రైతు వేదికకు నెలకు రూ.9 వేల చొప్పున ఉమ్మడి మెదక్ జిల్లాలోని 322 రైతు వేదికలకు నెలకు రూ.28,98,000 చెల్లించాలి. అలా 27 నెలలకు సంబంధించి రూ.7,82,046 బకాయిలు పేరుకుపోయాయి. నిర్వహణ నిధులు ఆగిపోవడంతో రైతు వేదికల తాళాలు తీయడం కూడా మానేసిన పరిస్థితి ఉంది.

నిధులు రావాల్సి ఉంది

రైతు వేదికల నిర్వహణ కోసం ఇవ్వాల్సిన నిధులు రావాల్సి ఉంది. 2022 సెప్టెంబర్ నుంచి నిధులు రావాలి. నిధులు కొరత ఉన్నది. వ్యవసాయ పరంగా రైతులకు అందించాల్సిన సేవలు, ఇతర పనుల్లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటున్నాం. నిధులు ఇస్తే నిర్వహణ మరింత మెరుగుపడుతది.

-శివప్రసాద్, జిల్లా వ్యవసాయాధికారి, సంగారెడ్డి

నిధుల్లేక నిర్వహణ గాలికి..

రైతు వేదికల్లో ఏఏ కార్యక్రమాలు చేయాలో ప్రభుత్వం నిర్ణయించింది. అన్ని రకాల కార్యక్రమాలు చేస్తూ వ్యవసాయ అధికారులు క్లస్టర్ పరిధిలోని రైతు వేదికల్లోనే రైతులకు అందుబాటులో ఉండాలి. అయితే ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో రైతు వేదికల కార్యక్రమాలన్నీ కుంటుపడుతున్నాయి. రైతు వేదికలకు నిర్వహణ కోసం కరెంట్ బిల్లుకు రూ.1000, తాగునీటి వసతికి రూ.500, స్టేషనరీ, జిరాక్స్‌కు రూ.1000, రైతుల శిక్షణా కార్యక్రమాలకు (మంచినీళ్ల,టీ, బిస్కెట్స్) రూ.2500, పరిసరాల పరిశుభ్రత, నైట్ వాచ్‌మెన్ కోసం రూ.3000, నిర్వహణ, మరమ్మతులు, రిపేర్లకు రూ.1000 చొప్పున ఖర్చుల కోసం నెలకు రూ.9 వేలు చెల్లించాల్సి ఉంది. రెండు సంవత్సరాలుగా నిర్వహణ నిధులివ్వకపోవడంతో వ్యవసాయ అధికారులు భరించాల్సి వస్తుంది. శక్తికి మించిన భారం కావడంతో చాలా కార్యక్రమాల్ని వదిలేశారు. రోజువారీగా రైతు వేదిక తలుపు తీసి పరిసరాల్ని పరిశుభ్రం చేసే పరిస్థితి లేదు. దుమ్ముధూళి పేరుకుపోయాయి. చాలా చోట్ల ఊరికి దూరంగా నిర్మించడంతో మద్యం ప్రియులకు అడ్డాగా మారాయి.

ఇంగ్లాండ్ కథ ముగిసే

- 8 పరుగుల తేడాతో అఫ్గాన్ అద్భుత విజయం
- ఉత్కంఠ ఛేదనలో బట్లర్‌సేన చతికిల
- ఐసీసీ 2025 చాంపియన్స్ ట్రోఫీ



లాహౌర్ (పాకిస్థాన్) : ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో అఫ్గనిస్థాన్ అద్భుతం చేసింది. బ్యాట్‌తో, బంతితో మెరుగైన ప్రదర్శన చేసిన అఫ్గనిస్థాన్ కీలక మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై 8 పరుగుల తేడాతో ఉత్కంఠ విజయం నమోదు చేసింది. గ్రూప్-బి సెమీఫైనల్ రేసు రసవత్తరంగా మారిన నేపథ్యంలో చావోరేవో తేల్చుకోవాల్సిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ చతికిల పడింది. అఫ్గనిస్థాన్ నిర్దేశించిన 326 పరుగుల లక్ష్యాన్ని ఇంగ్లాండ్ ఛేదించలేకపోయింది. 49.5 ఓవర్లలో 317 పరుగులకు కుప్పకూలింది. అఫ్గాన్ పేసర్ అజ్మతుల్లా ఓమర్‌జాయ్ (5/58) ఐదు వికెట్ల ప్రదర్శనతో విజృంభించగా.. మహ్మద్ నబి (2/57) రాణించాడు. ఛేదనలో 30/2తో కష్టాల్లో చిక్కుకున్నా.. జో రూట్ (120, 111 బంతుల్లో 11 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీతో ఇంగ్లాండ్‌ను రేసులో నిలిపాడు. బెన్ డకెట్ (38), జోశ్ బట్లర్ (38), జెమీ ఓవర్టన్ (32), హ్యారీ బ్రూక్ (25) రాణించినా.. ఆఖర్లో వరుసగా వికెట్లు కోల్పోవటం ఇంగ్లాండ్‌ను దెబ్బతీసింది. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గనిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లలో 325/7 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ (177, 146 బంతుల్లో 12 ఫోర్లు, 6 సిక్సులు) అఫ్గనిస్థాన్ తరఫున వ్యక్తిగత అత్యధిక స్కోరుతో పాటు చాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక స్కోరు రికార్డును బద్దలుకొట్టాడు. హష్మతుల్లా షాహిది (40), అజ్మతుల్లా ఓమర్‌జాయ్ (41), మహ్మద్ నబి (40) ఆఖర్లో కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. శతక వీరుడు ఇబ్రహీం జద్రాన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. ఒత్తిడిని జయిస్తూ ఇంగ్లాండ్‌ను చిత్తు చేసిన అఫ్గనిస్థాన్ సెమీఫైనల్ ఆశలను సజీవంగా నిలుపుకుంది. గ్రూప్-బి చివరి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై నెగ్గితే అఫ్గనిస్థాన్ నేరుగా సెమీఫైనల్‌కు అర్హత సాధించనుంది. ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా మ్యాచ్ సఫారీలను సెమీస్ అవకాశాలను శాసించనుంది.

హైదరాబాద్‌లో ఫిఫా అకాడమీ!

గచ్చిబౌలి స్టేడియంను పరిశీలించిన ఫిఫా ఉన్నతాధికారులు

హైదరాబాద్ : భారత్‌లో ఫిఫా తన రెండో ఫుట్‌బాల్ అకాడమీని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనుంది!. ఈ మేరకు ఫిఫా ఉన్నతాధికారుల బృందం బుధవారం హైదరాబాద్‌లో పర్యటించారు. భువనేశ్వర్‌లో ఇప్పటికే ఫిఫా టాలెంట్ డెవలప్‌మెంట్ స్కీమ్ (టీడీఎస్) అకాడమీ కార్యకలాపాలు మొదలయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు లభించటంతో గచ్చిబౌలి స్టేడియంలో ఫిఫా టీడీఎస్ అకాడమీ ఏర్పాటు యోగ్యత, సౌకర్యాలు, సదుపాయాలపై ఫిఫా డైరెక్టర్ జెడ్ రాడీ సహా ఏఐఎఫ్‌ఎఫ్ కార్యదర్శి అనిల్ కుమార్ సహా టెక్నికల్ డైరెక్టర్ షబ్బీర్ పాష, ఈసీ మెంబర్ షబ్బీర్ అలీలు బుధవారం గచ్చిబౌలి స్టేడియంను పరిశీలించారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్) ఎండీ సోనీబాలా దేవి సహా డిప్యూటీ డైరెక్టర్లు ఫిఫా అకాడమీ ఏర్పాటుకు అనుకూలతలను జెడ్ రాడీకి వివరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ క్రీడల ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్‌తో జెడ్ రాడీ భేటీ అయ్యారు. హైదరాబాద్‌ను ఫుట్‌బాల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం పట్టుదలతో ఉందని శాట్ చైర్మెన్ కే. శివసేనా రెడ్డి తెలిపారు.

నివాస ప్రాంతాలపై కూలిన మిలటరీ విమానం

- సుడాన్‌లో 46మంది దుర్మరణం



కైరో : సుడాన్‌లోని వాడి సయిద్నా వైమానిక స్థావరం నుంచి టేకాఫ్ అవుతుండగా విమానం కూలిపోయి 46 మంది మరణించారని ప్రాంతీయ ప్రభుత్వ వర్గాలు బుధవారం తెలిపాయి. సుడాన్‌కు చెందిన మిలటరీ విమానం ఖార్టూమ్ శివార్లలో నివాస ప్రాంతాల్లో కూలిపోవడంతో ఈ ఘోరం చోటు చేసుకుందని ఆ వర్గాలు చెప్పాయి. ప్రభుత్వ ప్రధాన కార్యాలయాలు కలిగిన రెడ్ సీ సిటీకి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఆ విమానంలో ఉన్నత స్థాయి సైనికాధికారులు వున్నారని స్థానిక మీడియా వార్తలు తెలుపుతున్నాయి. అయితే ఆ వార్తలను మిలటరీ ధ్రువీకరించనూ లేదు, ఖండించనూ లేదు. మొత్తంగా 46మంది మరణించగా, 10మంది గాయపడ్డారని ఖార్టూమ్ రీజనల్ ప్రభుత్వ మీడియా విభాగం ఒక ప్రకటనలో పేర్కొంది. గాయపడిన వారిలో చిన్నారులు కూడా వున్నారని, అందరికీ ఆస్పత్రిలో చికిత్సనందిస్తున్నట్టు వైద్య వర్గాలు తెలిపాయి. సాంకేతిక లోపమే ఈ ప్రమాదానికి కారణమని భావిస్తున్నట్టు పేరు వెల్లడించడానికి ఇష్టపడని సైనిక వర్గాలు తెలిపాయి. పెద్ద శబ్దం వినిపించిందని, ఆ వెంటనే నల్లని దట్టమైన పొగ కమ్ముకుపోయిందని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో అనేక ఇండ్లు నేలమట్టమయ్యాయి. ఈ కారణంగా ఆ ప్రాంతమంతా విద్యుత్ తీగలు తెగి అంధకారం అలుముకుంది.

ట్రంప్ తొలి క్యాబినెట్ సమావేశం..

- హాజరైన ఎలాన్ మస్క్



వాషింగ్టన్: ట్రంప్ రెండో సారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి క్యాబినెట్ సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి ప్రపంచ అపర కుబేరుడు, డోజ్ బాధ్యతలు చూస్తున్న ఎలాన్ మస్క్ సైతం హాజరయ్యారు. మస్క్‌కు ఎలాంటి మంత్రిత్వ శాఖ లేదా నిర్ణయాలు తీసుకునే అధికారం లేకపోయినప్పటికీ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రత్యేక ఉద్యోగి, అధ్యక్షుడికి సీనియర్ సలహాదారు హోదాలో ఈ భేటీలో పాల్గొన్నట్టు వైట్‌హౌస్ ప్రెస్ సెక్రెటరీ కరోలిన్ లీవిట్ పేర్కొన్నారు.

డోజ్‌కు నేతృత్వం వహిస్తున్న మస్క్.. ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించే విషయంలో దూకుడుగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఫెడరల్ ఉద్యోగులకు హెచ్చరికలు సైతం జారీ చేశారు. ఉద్యోగులు తమ పనిపై వివరణ ఇవ్వాలని మెయిల్స్ పంపి గడువు విధించారు. మరోవైపు మస్క్ నిర్ణయాలను ట్రంప్ సైతం సమర్థిస్తున్నారు. అధికారులు మస్క్ మెయిల్‌కు వివరణ ఇవ్వకుంటే పాక్షికంగాగానీ, పూర్తిగాగానీ ఉద్యోగాల నుంచి తొలిగిస్తామని ట్రంప్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా ఫెడరల్ ఉద్యోగులను తొలగించే ప్రక్రియలో భాగస్వాములం కాలేమంటూ ఎలాన్ మస్క్ నేతృత్వంలోని డోజ్‌లో పని చేస్తున్న 21 మంది సివిల్ సర్వీస్ ఉద్యోగులు మంగళవారం మూకుమ్మడిగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

అన్నదాతపై సుంకాల పిడుగు

ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో వ్యవసాయ ఎగుమతులపై ప్రభావం





న్యూఢిల్లీ : ఎంకి పెళ్లి సుబ్బి చావుకొచ్చిందన్నట్లు అమెరికా అధ్యక్షుడుగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికవడం మన వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపబోతోంది. అమెరికా నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై కొన్ని దేశాలు భారీగా సుంకాలు విధిస్తున్నాయని, తాము కూడా ఆ దేశాల నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై అదే విధంగా పెద్ద మొత్తంలో సుంకాలు వసూలు చేస్తామని ట్రంప్ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. దీని ఫలితంగా ఏప్రిల్ 1వ తేదీ నుంచి మన దేశంలోని పలు ఎగుమతి రంగాలు తీవ్రంగా నష్టపోతాయి. వాటిలో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు కూడా ఉన్నాయి. భారత్ నుంచి జరుగుతున్న సముద్ర ఉత్పత్తుల ఎగుమతులపై కూడా గణనీయమైన ప్రభావమే పడబోతోంది.

భారత్, అమెరికా మధ్య వాణిజ్య సంబంధమైన వివాదాలు ఈనాటివి కావు. ట్రంప్ తొలిసారి అమెరికా అధ్యక్షుడు అయిన తర్వాత 2018 మార్చిలో భారత్ నుంచి దిగుమతి అవుతున్న ఉక్కు, అల్యూమినియంపై అదనపు సుంకాలు విధించారు. ఫలితంగా మన దేశం నుంచి అమెరికాకు ఉక్కు ఎగుమతులు తగ్గిపోయాయి. ప్రతీకార చర్యగా భారత్ కూడా అమెరికా నుంచి దిగుమతి అవుతున్న యాపిల్స్, వాల్‌నట్స్, బాదం పప్పులపై అదనపు సుంకాలు విధించింది. అయితే బైడెన్ ప్రభుత్వంతో సంప్రదింపుల తర్వాత వాటిని ఉపసంహరించుకుంది. ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడు అయిన నేపథ్యంలో సుంకాలపై సంప్రదింపులు జరపడం మరింత కష్టంగా మారింది. ట్రంప్ అనుసరిస్తున్న కఠిన వైఖరే దీనికి కారణం.

ఎగుమతులు తక్కువే అయినా...

వ్యవసాయోత్పత్తులపై భారత్ విధిస్తున్న సగటు దిగుమతి సుంకం 37.66 శాతం. అదే అమెరికా విధిస్తున్న దిగుమతి సుంకం 5.29 శాతం మాత్రమే. అంటే ఈ రెండింటి మధ్య 32.37 శాతం వ్యత్యాసం ఉందన్న మాట. దేశ జనాభాను, ఆహార భద్రత అవసరాలను గమనంలో ఉంచుకున్న కేంద్ర ప్రభుత్వం వ్యవసాయోత్పత్తులను పెద్దగా ఎగుమతి చేయడం లేదు. కొన్ని సందర్భాల్లో వాటిపై ఆంక్షలు కూడా విధిస్తోంది. ఉదాహరణకు గత రెండు సంవత్సరాల కాలంలో బియ్యం, గోధుమలు, చక్కెర, ఉల్లిగడ్డల ఎగుమతులపై ఆంక్షలు విధించింది. రుతుపవనాలు అనుకూలించడం, ఉత్పత్తి స్థిరంగా ఉండడంతో దేశం నుండి వ్యవసాయ ఎగుమతులు పెరుగుతున్నాయి. గత పది సంవత్సరాల కాలంలో వాటి విలువ 22.70 బిలియన్ డాలర్ల నుంచి 48.15 బిలియన్ డాలర్లకు పెరిగింది. ముఖ్యంగా మన దేశం నుంచి అమెరికాకు సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతులు ఎక్కువగా జరుగుతున్నాయి. అయితే అమెరికా కనుక వాటి దిగుమతులపై 32.4 శాతం అదనపు సుంకం విధిస్తే ఎగుమతులు...ముఖ్యంగా రొయ్యల ఎగుమతులు దెబ్బతినే ప్రమాదం ఉంది. అలాగే మన దేశం నుంచి గేదె మాంసం కూడా అమెరికాకు ఎక్కువగానే ఎగుమతి అవుతోంది. దీని ఎగుమతుల ద్వారా 2023-24లో మన దేశం 3.74 బిలియన్ డాలర్లు ఆర్జించింది. అయితే ప్రమాణాలకు అనుగుణంగా లేదన్న కారణంగా ప్రస్తుతం గేదె మాంసాన్ని అమెరికా అనుమతించడం లేదు. కాబట్టి దాని ఎగుమతులపై కూడా ప్రభావం పడుతుంది.

ప్రభావం ఎక్కువే

భారత్ నుంచి అమెరికాకు ప్రతి ఏటా బియ్యం ఎగుమతులు పెరుగుతూనే ఉన్నాయి. 1993-94లో దేశీయ మార్కెట్‌లో ఏడు శాతంగా ఉన్న బియ్యం ఎగుమతులు 2022-23 నాటికి ఇరవై ఐదు శాతానికి పైగా పెరిగాయి. ప్రస్తుతం భారత్ 304.78 మిలియన్ డాలర్ల విలువ కలిగిన బాస్మతి, 45.1 మిలియన్ డాలర్ల విలువ కలిగిన బాస్మతి యేతర బియ్యాన్ని ఎగుమతి చేస్తోంది. అమెరికాకు గ్వార్ గమ్ (గ్వార్ అనే మొక్క నుంచి ఉత్పత్తి చేసిన జిగురు) ఎగుమతులు కూడా గణనీయంగానే జరుగుతున్నాయి. వీటి ద్వారా 2023-24లో 106 మిలియన్ డాలర్ల ఆదాయం సమకూరింది. గత కొన్ని సంవత్సరాలుగా మన దేశం నుండి తాజా పండ్ల ఎగుమతులు సైతం బాగానే జరుగుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో 13.20 మిలియన్ డాలర్ల విలువ కలిగిన పండ్లు ఎగుమతి అయ్యాయి. వీటిలో మామిడి పండ్ల ఎగుమతుల విలువే 10 మిలియన్ డాలర్లు ఉంటుంది. సుంకాల విషయంలో ట్రంప్ చేసిన హెచ్చరికల నేపథ్యంలో వ్యవసాయోత్పత్తుల ఎగుమతులు పడిపోయే ప్రమాదం ఉన్నదని నిపుణులు హెచ్చరించారు. దీనివల్ల అంతిమంగా నష్టపోయేది రైతులే.

మహాయుతిలో అసమ్మతి

ఫడ్నవీస్, శిండేల మధ్య కొరవడిన సఖ్యత | **శిండే వర్గమే టార్గెట్‌గా సీఎం నిర్ణయాలు**

- ఆ మంత్రుల శాఖల్లో జోక్యం
- వివాదస్పదమవుతున్న నియామకాలు
- శిండే గత సర్కారు నిర్ణయాలపై దర్యాప్తునకు ఆదేశాలు
- ముఖ్యమంత్రి తీరుపై శివసేన ఆగ్రహం
- సీఎం సమావేశాలకు శిండే దూరం
- ఆసక్తిగా మారిన మహారాష్ట్ర రాజకీయాలు

మహారాష్ట్రలోని అధికార మహాయుతి కూటమిలో అంతర్గత కుమ్ములాటలు చర్చనీయాంశంగా మారాయి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి, శివసేన చీఫ్ ఏక్‌నాథ్ శిండేలకు ఒకరంటే ఒకరికి పడటం లేదు. శిండే, ఆయన వర్గం మంత్రుల శాఖల్లో సీఎం వేలు పెట్టటం, ముఖ్యమంత్రి నిర్వహించే సమావేశాలకు డిప్యూటీ సీఎం డుమ్మా కొట్టటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తున్నది. గత కొంత కాలంగా కూటమిలో ఇదే పరిస్థితి ఉన్నది. 'ముఖ్య' నేతల మధ్యే ఇలాంటి ఘర్షణ వాతావరణం ఉండటంతో కూటమిలోని కిందిస్థాయి నాయకులు, కార్యకర్తలు డీలా పడిపోతున్నారు. అసలు ఇలాంటి పరిస్థితులతో కూటమి పూర్తికాలం అధికారంలో ఉంటుందా అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.

సీఎం మీటింగ్.. శిండే నో

ముఖ్యమంత్రి ఫడ్నవీస్ అధ్యక్షతన జరిగే పలు సమావేశాలకు శిండే డుమ్మా కొడుతూ వస్తున్నారు. ఈనెల 3న జరిగిన క్రిటికల్ క్యాబినేట్ మీటింగ్‌కు కూడా శిండే హాజరుకాలేదు. ఈనెల 12న జరిగి రెండు పట్టణాభివృద్ధి సమావేశాలకూ ఆయన రాలేదు. బదులుగా.. అంబర్‌నాథ్‌లో నిర్వహించిన ఒక మతవేడుకకు హాజరుకావాలని శిండే నిర్ణయించుకోవటం గమనార్హం. పట్టణాభివృద్ధి విభాగాన్ని శిండేనే చూస్తున్నప్పటికీ.. ఆయన హాజరు కాకపోవటానికి గల ప్రధాన కారణం ఫడ్నవీస్ అధ్యక్షతన సమావేశాలు జరగటమేనని బీజేపీ, శివసేనలలోని విశ్వసనీయ వర్గాలు చెప్తున్నాయి. ఫడ్నవీస్‌కు చెందిన విభాగాలకు కూడా శిండే అధ్యక్షత వహిస్తే ఆయనకు(ఫడ్నవీస్) ఓకేనా? అని శివసేన వర్గాలు ప్రశ్నిస్తున్నాయి.



శిండే వర్గం ఎమ్మెల్యేలకు వై-సెక్యూరిటీ కట్

ఫడ్నవీస్ సర్కారు శిండే వర్గానికి చెందిన 20 మంది ఎమ్మెల్యేలకు వై-సెక్యూరిటీని తొలగించటమూ అగ్గిరాజేసింది. సీఎం మెడికల్ ఎయిడ్ డెస్క్ హెడ్‌గా ఉన్న శిండే ముఖ్య అనుచరుడు మంగేశ్ చివ్తేను గతేడాది డిసెంబర్‌లో తొలగించారు. దీనికి స్పందనగా.. శిండే ఒక కొత్త మెడికల్ ఎయిడ్ డెస్క్‌ను సృష్టించి, దానికి చివ్తేను హెడ్‌గా నియమించి తన 'ప్రభావం'కు సంబంధించి ఫడ్నవీస్ సర్కారుక సంకేతాలు పంపాడని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.



ముంబయి : మహారాష్ట్రలో బీజేపీ, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ, ఏక్‌నాథ్ శిండే శివసేనల మహాయుతి కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచే ముఖ్యమంత్రి పీఠం విషయంలో ఏక్‌నాథ్ శిండే తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. కూటమికి పెద్దన్నగా ఉన్న బీజేపీ అధిష్టానం నిర్ణయంపై ఒక సమయంలో ఎవరికీ అందుబాటులోకి రాకుండా వెళ్లారు. ఆ సమయంలో ఇది తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎట్టకేలకు, ముఖ్యమంత్రిగా బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవీస్‌ను బీజేపీ అధిష్టానం ఎంపిక చేసినా.. అంతర్గతంగా శిండేకు ఉన్న అసంతృప్తిని మాత్రం పూడ్చ లేకపోయింది. ఆ అసంతృప్తి పరిణామాలే ఇప్పుడు కూటమిలో కనిపిస్తున్నాయని రాజ కీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

'మాది ఫెవికాల్ బాండ్'

బీజేపీ-శివసేన బంధంపై బహిరం గంగా అడిగినప్పుడు ఫడ్నవీస్, ఏక్‌నాథ్ శిండేలు ఎప్పుడూ చెప్పే మాట ఒకటే.. తమది 'ఫెవికాల్ బాండ్' అని. అయితే, పైకి ఆ విధంగా చెప్పినా.. వారి మధ్య అంత సఖ్యత లేదన్నది రాజకీయ విశ్లేషకుల వాదన. జల్నాలలో హౌజింగ్ ప్రాజెక్టుతో పాటు గత ఏక్‌నాథ్ శిండే సర్కారు తీసుకున్న నిర్ణయాలపై ప్రస్తుతం ఫడ్నవీస్ దర్యాప్తులకు ఆదేశించటమే దీనికి ఉదాహరణ అని వారు చెప్తున్నారు. ఈ కారణంగానూ ఫడ్నవీస్‌పై ఏక్‌నాథ్ శిండే అసంతృప్తితో రగిలిపోతున్నారని వివరిస్తున్నారు.

థానేలో శిండేకు ఫడ్నవీస్ గురి

ఈ పరిస్థితుల నేపథ్యంలో శిండేను ఆయ సొంత ప్రాంతమైన థానేలో పక్కకు పెట్టాలని బీజేపీ అధిష్టానం భావిస్తున్నదని ఇరు పార్టీలకు చెందిన విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. "శిండే ప్రాంతమైన థానేలో బీజేపీ జోక్యం చేసుకోవాలనుకుంటున్నది. బీజేపీ మంత్రి గణేశ్ నాయక్.. శిండే ఏరియాలో జనతా దర్బార్‌ను ఏర్పాటు చేయటం ప్రారంభించారు. దీనికి కారణం ఏంటి? ఇది.. ఒక కొత్త పవర్ సెంటర్‌ను సృష్టించి శిండే ప్రాధాన్యతను తగ్గించే ప్రయత్నమన్నది స్పష్టంగా అనిపిస్తున్నది" అని గణేశ్ నాయక్‌ను థానేక అనుసంధాన మంత్రిగా నియమించిన నిర్ణయంపై శివసేనకు చెందిన విశ్వసనీయవర్గాలు చెప్తున్నాయి.

పోర్ట్‌ఫోలియోల నిరాకరణ.. సమావేశాలకు డుమ్మా

కూటమిలో ఈ అసమ్మతి రాగాలు అధికారంలోకి వచ్చినప్పటి నుంచే ఉన్నాయి. ముఖ్యమంత్రి పదవికి తనను నియమించాలంటూ శిండే చేసిన డిమాండ్‌ను బీజేపీ అధిష్టానం నిరాకరించినప్పటి నుంచి ఇవి కనిపిస్తున్నాయి. ఆ తర్వాత.. శిండే వర్గానికి హౌం, ఆర్థికం వంటి కీలకమైన మంత్రిత్వ శాఖలు కేటాయించకపోవటంతో ఈ అసమ్మతి మరింత తీవ్ర రూపం దాల్చింది. అలాగే, శివసేన 14 మంత్రి పదవులను డిమాండ్ చేయగా.. 11 మాత్రమే దక్కటం శిండేకు మరింత కోపాన్ని తెప్పించిందని విశ్లేషకులు వివరిస్తున్నారు. నాశిక్, రాయ్‌గడ్ లకు సంరక్షణ మంత్రులుగా తమ వర్గంవారైన దాదాజీ భుసే, భరత్ గొగవాలేలను నియమించాలన్న శిండే అభ్యర్థనను కూడా బీజేపీ అధిష్టానం తిరస్కరించింది. వాటిని ఫడ్నవీస్ అనుచరుడు గిరీశ్ మహాజన్, ఎన్సీపీ ఏత సునీల్ తాత్కరే కూతురు అదితి తాత్కరేకు కేటాయించింది. ఈ నిర్ణయంపై భరత్ మద్దతుదారులు ముంబయి-గోవా రహదారిని దిగ్బంధించి తమ ఆందోళనను వ్యక్తం చేశారు.

వివాదంగా మారిన నియామకాలు, నిర్ణయాలు

ఈనెల తొలివారంలో మహారాష్ట్ర రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ చైర్మెన్‌గా ఐఏఎస్ అధికారి సంజయ్ సేథిని ఫడ్నవీస్ నియమించారు. రవాణా మంత్రిత్వ శాఖ శిండే ముఖ్య అనుచరుడు ప్రతాప్ సర్నాయక్ చేతిలో ఉన్నది. దీంతో ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ చైర్మెన్ నియామకం వివాదంగా మారింది.

అలాగే, రాష్ట్ర విపత్తు నిర్వహణ యంత్రాంగంలో శిండే మినహాయిస్తూ, మరో ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్‌ను చేరుస్తూ ఈనెల 6న నిర్ణయం తీసుకున్నారు. దీనిపై శివసేన నాయకుల నుంచి విమర్శలు రావటంతో చివరకు శిండే పేరును యంత్రాంగంలో చేర్చారు. శివసేన నేత ఉదయ్ సామంత్ బాధ్యత వహిస్తున్న పరిశ్రమల మంత్రిత్వ శాఖకు సంబంధించి.. ఆయనను సంప్రదించకుండానే తీసుకున్న కొన్ని కీలక నిర్ణయాలు వివాదంగా మారాయి. దీనిపై ప్రిన్సిపల్ సెక్రెటరీకి సామంత్ లేఖ కూడా రాశారు.

రాష్ట్రంలో తానే పవర్ సెంటర్ అనే సందేశాన్ని ఫడ్నవీస్ పంపాలనుకుంటున్నాడనీ, ఇందులో భాగంగానే ఫడ్నవీస్ శివసేన పట్ల సీఎం ఈ విధంగా వ్యవహరిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్నది మైనారిటీ ప్రభుత్వమనీ, శిండే వద్ద ఉన్న ఏడుగురు ఎంపీలపై ఆయనకు మంచి పట్టు ఉన్నదని అంటున్నారు. అంతేకాదు, శిండేను ఉపయోగించుకొని ఉద్ధవ్‌థాక్రే వర్గానికి చెందిన ఎంపీలను కూడా ఎన్డీఏలోకి లాగాలని చూస్తున్నదని వివరిస్తున్నారు. ఈ విషయం శిండేకు తెలుసనీ, ఈ కారణంతోనే తనను పక్కకు పెట్టటం ఫడ్నవీస్‌కు అంత సులువు కాదన్న నమ్మకం ఆయనకు(శిండే) ఉన్నదని రాజకీయ పరిశీలకు చెప్తున్నారు. మొత్తానికి, ఫడ్నవీస్, శిండేల మధ్య ఘర్షణ వాతావరణ సుస్పష్టమని అంటున్నారు. ఫలితంగా, మహారాష్ట్ర రాజకీయాలు ఆసక్తికరంగా మారాయని చెప్తున్నారు.

'నన్ను తక్కువ అంచనా వేయొద్దు'

శిండే ఇటీవల చేసిన వ్యాఖ్యలూ చర్చనీయాంశంగా మారాయి. తనను తక్కువ అంచనా వేయొద్దంటూ ఆయన మాట్లాడిన మాటల రాజకీయంగా, ముఖ్యంగా కూటమిలో తీవ్ర దుమారాన్ని రేపాయి. పరిస్థితి చేజారిపోతుండటంతో తన మాటలను కవర్ చేసుకునే ప్రయత్నంలో భాగంగా శిండే వివరణ ఇచ్చారు. అయినప్పటికీ ఆయన మాటలు బీజేపీ అధినాయకత్వాన్ని ఉద్దేశించి అన్నవేనంటూ రాజకీయం వర్గాల్లో, మీడియాలో, సామాజిక మాధ్యమాల్లో తీవ్ర ప్రచారం జరిగింది. అయితే, తాను ఉద్ధవ్‌ని కాదంటూ శిండే వ్యాఖ్యలకు స్పందనగా ఫడ్నవీస్ కామెంట్లు చేయటమూ ఇద్దరి మధ్య ఉన్న దూరాన్ని తెలియజేస్తున్నదని విశ్లేషకులు చెప్తున్నారు.

సిడ్కో ప్రాజెక్టుపై దర్యాప్తునకు సీఎం ఆదేశం

గత శిండే సర్కారు హయాంలో అమలు చేసిన కనీస మద్దతు ధర పథకంలో అవకతవకల ఆరోపణలపై ఫడ్నవీస్ దర్యాప్తునకు ఆదేశించారు. అలాగే, శిండే పునరుద్ధరించి రూ.900 కోట్ల సిడ్కో ప్రాజెక్టు పైనా దర్యాప్తునకు సీఎం ఆదేశించటం గమనార్హం. పట్టణాభివృద్ధి శాఖ కిందకు వచ్చే ఈ గృహ నిర్మాణ ప్రాజెక్టును 2020లో రద్దు చేయగా.. సీఎంగా ఉన్న సమయంలో శిండే పునరుద్ధరించారు.

మరిన్ని చర్చలకు రష్యా, అమెరికా సిద్ధం : క్రెమ్లిన్ వెల్లడి

ఉక్రెయిన్‌లో శాంతిని యూరప్ అడ్డుకుంటోందని లావ్‌రోవ్ వ్యాఖ్యలు

మాస్కో : రష్యా, అమెరికాలు మరిన్న చర్చలు జరిపేందుకు సమాయత్తమవుతున్నాయని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ప్రకటించారు. ముందుగా ఇరు దేశాల మధ్య నిపుణుల స్థాయి చర్చలు జరిగేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన బుధవారం తెలిపారు. గత వారం జరిగిన ఉన్నత స్థాయి సమావేశం, అంతకుముందు ఇరు దేశాల అధ్యక్షులు పుతిన్, ట్రంప్‌లు ఫోన్ కాల్ చేసుకున్న నేపథ్యంలో ఈ చర్చలకు సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు. అన్ని ఏర్పాట్లు పూర్తయిన తర్వాత ట్రంప్, పుతిన్‌లు ముఖాముఖి భేటీ జరిపే అవకాశం వుందని పెస్కోవ్ పునరుద్ఘాటించారు. అయితే ఆ సమావేశం ఎప్పుడు జరుగుతుందనే వివరాలు వెల్లడించలేదు. ఉక్రెయిన్‌లో శాంతి నెలకొనకుండా ఈయూ అడ్డుకుంటోందని రష్యా విదేశాంగ మంత్రి సెర్గి లావ్‌రోవ్ వ్యాఖ్యానించారు. బుధవారం ఆయన ఖతార్‌లో పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. సోమవారం యూఎస్ ప్రతిపాదించిన, భద్రతా మండలి ఆమోదించిన తీర్మానాన్ని సమర్థించారు. ఉక్రెయిన్ విషయంలో రష్యా చర్యలను ఖండించకుండా రూపొందించిన ఈ తీర్మానాన్ని రష్యా, చైనాలు మద్దతిచ్చాయి. ఉక్రెయిన్ యుద్ధానికి సంబంధించినంతవరకు రాజకీయ దృశ్యం మారిపోయిన వెంటనే యూరప్ ఈ ధోరణిని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తోందని లావ్‌రోవ్ విమర్శించారు. కీవ్‌కు సైనిక సాయం అందచేసేందుకు కొత్త ప్యాకేజీలను ప్రకటిస్తోందన్నారు. అంటే ఉక్రెయిన్ సైనిక కార్యకలాపాలను కొనసాగించేలా రెచ్చగొడుతోందన్నారు. శతాబ్దాల తరబడి సంక్షోభాలను రెచ్చగొట్టడంలో యూరప్ పాత్ర చాలా వుందని, అది ఇప్పటికీ మారలేదని అన్నారు.

గాడ్సేను ప్రశంసించిన ప్రొఫెసర్‌కు నజరానా?

- క్యాంపస్‌లో రేగిన వివాదం, కాంగ్రెస్ ఆందోళన


తిరువనంతపురం : కాలికట్‌లోని నిట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.శైలజను నిట్ డీన్‌గా నియమించడంపై క్యాంపస్‌లో వివాదం రేగింది. గతేడాది జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా నాథూరామ్ గాడ్సేని ప్రశంసిస్తూ, 'భారతదేశాన్ని కాపాడినందుకు గాడ్సేను చూస్తే గర్వంగా వుంది.' అని ఆమె వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్ 1 నుంచి ఈ నియామకం అమల్లోకి రానుంది. కాగా, ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, ఆందోళన చేపట్టనున్నట్టు కాంగ్రెస్ ప్రకటించింది. తక్షణమే ఆమె నియామకాన్ని రద్దు చేయాలని కొజికోడ్ కాంగ్రెస్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. కాగా తాజా పరిణామాలపై వ్యాఖ్యానించడానికి శైలజ తిరస్కరించారు. ప్రస్తుతం డాక్టర్ శైలజ నిట్‌లో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి ప్రొఫెసర్‌గా వ్యవహరిస్తున్నారు. గతేడాది గాంధీ వర్ధంతి రోజున ఆమె ఫేస్‌బుక్‌లో గాడ్సేపై వ్యాఖ్యలతో పోస్టు పెట్టారు. 'హిందూ మహాసభ కార్యకర్త నాథూరామ్ గాడ్సే భారతదేశంలో చాలా మందికి హీరో' అని ఒక న్యాయవాది పెట్టిన పోస్టుపై ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. శైలజ తర్వాత ఆ వ్యాఖ్యను తొలగించారు. కానీ ఈలోగానే ఆ పోస్టు వైరల్ అయింది. ఆమెపై అనేక ఫిర్యాదులు రావడంతో కొజికోడ్ నగర పోలీసులు ఆమెపై ఐపీసీలోని సెక్షన్ 153 కింద కేసు నమోదు చేశారు. నిట్ నుంచి ఆమెను తొలగించాలని అనేక వామపక్ష, కాంగ్రెస్ సంస్థలు డిమాండ్ చేశాయి. ఆ సమయంలో ఆమె తన చర్యపై వివరణ ఇచ్చారు.

66,240 మంది ఉపాధి కూలీల ఖాతాల్లో డబ్బులు

- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం షురూ
- ప్రస్తుతం ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అమలు
- ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మిగతా జిల్లాల్లో
- మండలానికి ఒక గ్రామంలో పథకం వర్తింపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉపాధి హామీ చట్టం కింద పనిచేస్తున్న కూలీల ఖాతాల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రూ.39.74 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం జమ చేసింది. ఒక్కో కూలి ఖాతాలో ఆరు వేల రూపాయలను రాష్ట్ర సర్కారు వేసింది. తొలి విడతలో ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఎంపిక చేసిన పైలట్ గ్రామాల్లోని 66,240 మంది కూలీలకు లబ్ది చేకూర్చింది. ఎన్నికల కోడ్ నేపథ్యంలో మిగతా జిల్లాల్లో ప్రస్తుతం ఆ డబ్బులను జమ చేయలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఆయా జిల్లాల్లో ఎంపిక చేసిన గ్రామాలకు చెందిన కూలీల ఖాతాల్లో డబ్బులను వేయనున్నది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని జనవరి 26న ప్రారంభించిన విషయం విదితమే. ప్రతి మండలంలోని ఒక పైలెట్ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి కూలీలను ఎంపిక చేసింది. తొలి విడతలో 18180 మంది ఆరు వేల రూపాయల చొప్పున విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత మండలి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన విషయం విదితమే. దీంతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం తాత్కాలికంగా నిలిచిపోయింది. ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి మంత్రి సీతక్క విజ్ఞప్తి చేసింది. ఈ నేపథ్యంలోనే ఎన్నికల కోడ్ లేని ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను రాష్ట్ర సర్కారు విడుదల చేసింది. ఆ రెండు జిల్లాల్లో 66,240 మంది ఉపాధి కూలీల ఖాతాల్లో డీబీటీ పద్ధతిలో రూ.6 వేల చొప్పున 39.74 కోట్లు జమ చేసింది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా ఇప్పటివరకు మొత్తం 83,420 మంది ఉపాధి కూలీలకు రూ.50.65 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించినట్టయ్యింది. ఎన్నికల కోడ్ ముగియగానే లబ్దిదారులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను ప్రభుత్వం చెల్లించనున్నది. రెక్కల కష్టాన్ని నమ్ముకున్న ఉపాధి కూలీలకు దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఆర్థిక చేయుత కల్పిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ప్రవేశపెట్టిన విషయం విదితమే. అయితే, మండలానికి ఒక గ్రామాన్నే ఎంపిక చేయడం, ఆ ఊరిలోనూ పూర్తిస్థాయిలో లబ్దిదారులను గుర్తించలేదనే విమర్శ కూడా ఉంది. మంచి పథకం అయినప్పటికీ.. లబ్ది చేకూరని కూలీల్లో వ్యతిరేకత మొదలయ్యే ప్రమాదం ఉంది. ఆ దిశగా సర్కారు దృష్టి సారించకపోతే నష్టం చేకూరే ప్రమాదముంది.



నాలుగేండ్ల బీఈడీ కోర్సు అమలులో నత్తనడక

కేంద్రం ఉదాసీనతే కారణమంటున్న విద్యావేత్తలు

న్యూఢిల్లీ : జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) కింద నాలుగు సంవత్సరాల ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాన్ని అమలు చేయడంలో కేంద్రం వెనుకబడిపోయింది. 2030 నాటికి నాలుగు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బీఈడీ డిగ్రీ ఉంటేనే అధ్యాపక వృత్తికి అర్హులు అవుతారని ఎన్ఈపీ-2020 నిర్దేశించింది. 2023-24 నుంచి ఇంటర్ లేదా 12వ తరగతి ఉత్తీర్ణులైన వారి కోసం నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సీటీఈ) నాలుగేండ్ల ఇంటిగ్రేటెడ్ ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాన్ని (ఐటీఈపీ) రూపొందించింది. ఈ నాలుగు సంవత్సరాల అండర్ గ్రాడ్యుయేట్ కోర్సు బీఏ బీఈడీ, బీఎస్సీ బీఈడీ, బీకాం బీఈడీ డిగ్రీలను అందిస్తుంది. ఈ కోర్సులో ప్రవేశాలకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ జాతీయ ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తుంది. అయితే ఐటీఈపీని అందించడానికి ప్రయివేటు సంస్థలను ఇప్పటి వరకూ ఎన్‌సీటీఈ అనుమతించలేదు. ఈ సంస్థలు రెండు సంవత్సరాల లేదా సంవత్సరపు బీఈడీ కోర్సుల పట్ల మాత్రమే ఆసక్తి కనబరుస్తున్నాయని ఎన్‌సీటీఈ అధికారి ఒకరు తెలిపారు. 2023-24లో దేశంలో పదిహేను వేల ఉపాధ్యాయ శిక్షణా కళాశాలలు ఉండగా వాటిలో 42 మాత్రమే ఐటీఈపీని అందించాయి. 2024-25 నాటికి ఆ సంఖ్య 64కు పెరిగింది. ఎన్‌సీటీఈ తాజా అడ్వర్‌టైజ్‌మెంట్ ప్రకారం 2025-26లో కూడా ఆ 64 సంస్థలే ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాన్ని అందించబోతున్నాయి. ఐటీఈపీ విషయంలో కేంద్ర ప్రభుత్వ ఉదాశీనత కారణంగా జాతీయ విద్యా విధానం ఉద్దేశం దెబ్బతింటోందని ఇందిరాగాంధీ జాతీయ ఓపెన్ యూనివర్సిటీ ఫ్యాకల్టీ సభ్యుడు సీబీ శర్మ చెప్పారు. కఠినతరమైన నాలుగు సంవత్సరాల శిక్షణ ద్వారా ప్రతి విద్యార్థికీ సుశిక్షితుడైన అధ్యాపకుడిని అందించాలని ఎన్ఈపీ లక్ష్యంగా పెట్టుకున్నదని, ఒకటి లేదా రెండేండ్ల కార్యక్రమాలతో ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయిస్తే అది ఎన్ఈపీ ఉద్దేశాన్నే దెబ్బతీస్తుందని ఆయన తెలిపారు.

రాజకీయ పార్టీగా జేఈఐ పునరాగమనం

త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ



శ్రీనగర్ : కాశ్మీర్‌లో నిషేధిత రాజకీయ మత సంస్థ జమాతే-ఇ-ఇస్లామి (జేఈఐ) రాజకీయ పార్టీగా పునరాగమనం చేయనుంది. జస్టిస్ అండ్ డెవలప్‌మెంట్ ఫ్రంట్ (జేడీఎఫ్) అనే పార్టీని ప్రారంభిస్తున్నట్టు జేఈఐ సభ్యులు తాజాగా ప్రకటించారు. త్వరలో శ్రీనగర్‌లో పార్టీ ఆవిష్కణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. అలాగే, ఏప్రిల్, మేలో జరిగే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి జేడీఎఫ్ సన్నాహాలు చేస్తుందని తెలిపారు. 'తాము కాశ్మీర్ ప్రజల కోసం పని చేస్తామని, వారి సమస్యలను ప్రజాస్వామ్యబద్ధంగా పరిష్కరిస్తాము' అని చెప్పారు. విశ్వసనీయుత కలిగిన అభ్యర్థులను ఎన్నికల్లో పోటీకి నిలబెడతామని, అయితే వారు సైద్ధాంతికంగా జేఈఐతో ఉండాల్సిన అవసరం లేదని అన్నారు. కాగా, జేఈఐకి ఎన్నికల్లో పోటీ చేయడం కొత్త కాదు. 1990కు ముందు ఎన్నికల్లో పాల్గొంది. అయితే గణనీయంగా సీట్లను కూడా గెలుచుకోలేదు. 1990 తరువాత జెఇఐ ఎన్నికలకు దూరంగా ఉండటంతో దాని సభ్యులు పీడీపీ మద్దతుదారులుగా మారారు. గతేడాది జరిగిన జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో జేఈఐ మద్దతుతో 10 మంది అభ్యర్థులు పోటీ చేశారు. అయితే పీడీపీని బలహీన పర్చడానికి బీజేపీ ప్రోత్సాహంతోనే జేఈఐ అభ్యర్థులు పోటీ చేశారనే వార్తలు కూడా ప్రచారంలో ఉన్నాయి. తాజాగా జేడీఎఫ్ ఏర్పాటు పీడీపీని బలహీనపరుస్తుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఏదేమైనా స్థానిక సంస్థల ఎన్నికల ముందు జేడీఎఫ్ ఏర్పాటు జమ్మూకాశ్మీర్ రాజకీయ దృశ్యాన్ని మారుస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు.

దక్షిణాది రాష్ట్రాలు ఒక్క ఎంపీ స్థానాన్ని కోల్పోవు : అమిత్ షా

కోయింబత్తూరు : నియోజకవర్గాల పునర్విభజన కారణంగా దక్షిణాది రాష్ట్రాలు ఒక్క లోక్‌సభ స్థానాన్ని కూడా కోల్పోవని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా స్పష్టం చేశారు. పైగా ప్రో-రెటా ప్రాతిపదికన పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు అదనపు సీట్లు లభిస్తాయని తెలిపారు. కోయంబత్తూరులో బీజేపీ కార్యాలయం ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ అమిత్ షా ఈ విషయాన్ని తెలిపారు. పునర్విభజనతో తమిళనాడుకు లోక్‌సభ స్థానాలు తగ్గుతాయనే ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటనతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని అమిత్ షా ఆరోపించారు.

పాపం పసివాళ్లు..

పాపం పసివాళ్లు.. తల్లిగర్భం నుంచి బయటకు వచ్చి గంటలు, రోజులు గడవక ముందే బేరం వేయబడుతున్నారు.. అంతర్రాష్ట్ర ముఠాలు, హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో సైతం వారిని అంగడి సరుకుగా మార్చేస్తున్నారు. సులువుగా లక్షలు సంపాదించొచ్చని కొందరు అప్పుడే పుట్టిన చిన్నారులను ఎత్తుకెళ్తున్నారు. మరికొందరు కిడ్నాపర్లు రోజులు, నెలల తరబడి రెక్కీ నిర్వహించి పసికందులను మాయం చేస్తున్నారు. వారం రోజుల కిందట ఓ వ్యక్తి ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న పిల్లాడిని ఎత్తుకెళ్లిన సంఘటన మర్చి పోకముదే, తాజాగా కుత్బుల్లాపూర్ పరిధిలో ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న 8నెలల బాలుడిని కిడ్నాప్ చేసిన ఘటన సంచలనం రేపింది. వీరికితోడు అంతర్రాష్ట్ర ముఠాలు కూడా పసి కందులను విక్రయిస్తున్నాయి. ఇక్కడి నిందితుల ఆచూకీ దొరికినా, పసిపిల్లల విక్రయాల కేసులో ఇతర రాష్ట్రాల్లో వున్న కీలక నిందితులు మాత్రం పోలీసులకు చిక్కడం లేదు.

నేలా కిలోమీటర్లు అక్రమంగా రవాణా

- తల్లి ఒడికి చేరకముందే బేరం
- రాష్ట్రాలు దాటి విక్రయాలు
- ఉత్తర భారత్ నుంచి వందలాది మంది పసిపిల్లల అక్రమ రవాణా
- గతేదాది 70 మందికిపైగా పిల్లల విక్రయం
- రూ.2లక్షల నుంచి 5 లక్షలకు అమ్మకాలు
- తాజాగా బయటపడిన మరో ముఠా భాగోతం

నవతెలంగాణ-సిటీబ్యూరో


ఉత్తర భారత్ నుంచి వందాలది మంది పసిపిల్లలు అక్రమ రవాణా అవుతున్నట్టు పోలీసు వర్గాలు చెపుతున్నాయి. బస్సులు, రైళ్లలో తరలి స్తున్న సమయంలో ఎవరికీ అనుమానం రాకుండా ముఠాలోని సభ్యులే చిన్నారులకు తల్లిదండ్రులుగా వ్యవహరిస్తున్నారు. అనుమానం రాకుండా ముందుగానే తప్పుడు పత్రాలను సృష్టిస్తున్నారు. అక్కడి నుంచి తీసుకొచ్చి రెండు తెలుగు రాష్ట్రాల్లో రూ.2.5లక్షల నుంచి రూ.5లక్షల వరకు విక్రయిస్తున్నారు. గత ఏడాది మే నెలలో రాచకొండలోని మేడిపల్లి పోలీసులు ఇలాంటి ముఠాలో 11 మందిని అరెస్టు చేసి, 14 మంది పసిపిల్లలను రెస్క్యూ చేశారు. ఈ ముఠాకు ఢిల్లీ, మహారాష్ట్రతో సంబంధముందని తేలింది. తాజాగా చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో పిల్లల విక్రయ ముఠాను అరెస్టు చేశారు. ఈ ముఠాకు గుజరాత్‌తో సంబంధాలున్నట్టు వెల్లడయింది. అయితే, ఇతర రాష్ట్రాల్లో అల్లుకుపోయిన ఈ ముఠాల నెట్‌వర్క్‌ను ఛేదిం చడంలో అటు ఆ రాష్ట్రాలకు చెందిన పోలీ సులు, ఇటు తెలంగాణ పోలీసులు విఫలమ వుతున్నారనే విమర్శలు వస్తున్నాయి.

చిక్కకుండా ఎత్తుగడలు..

పిల్లలను ఎక్కడి నుంచి తెస్తున్నారనే విషయంపై స్పష్టత లేదు. తెలంగాణలోనే 8 నెలల వ్యవధిలో రెండు మూడు ముఠాలకు సంబంధిం చిన ఆచూకీ బయటపడింది. సోషల్ మీడియా ద్వారా ఈ ముఠా తమ కార్యకలాపాలను సాగిస్తూ, చిక్కకుండా ఎత్తులు వేస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. అయితే, గుజరాత్‌కు చెందిన వందన, ఢిల్లీ, పుణేకు చెందిన కిరణ్, ప్రీతి, కన్నయ్య లాంటి వాళ్లు తమ నెట్‌వర్క్‌ను అన్ని రాష్ట్రాల్లోనూ నిర్వహిస్తున్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు. హైదరాబాద్‌లో ఈ ముఠా పట్టుబడగానే అప్పటి వరకు నిర్వహించిన నెట్‌వర్క్‌లోని సభ్యులందరూ అజ్ఞాతంలోకి వెళ్లిపోతున్నట్టు పోలీసులు చెబుతు న్నారు. తాజాగా అరెస్టైయిన కృష్ణవేణికి ఢిల్లీకి చెందిన ముఠాతో సంబంధాలున్నాయని తెలిసింది. అయితే పోలీసుల కంటే ముందే నిందితులు ఎత్తులు వేస్తుండటంతో, ఈ సారైనా పకడ్బందీ వ్యూహాలతో ఈ ముఠాలలోని కీలక నిందితులను పట్టుకునేందుకు పోలీసులు వ్యూహరచనలు సిద్ధం చేస్తున్నారు.

శిశువిహార్‌లోనే..

పిల్లలను అపహరించుకొని తీసుకొస్తున్నారా? లేక పుట్టిన బిడ్డలను తల్లిదండ్రులే డబ్బుకు ఆశపడి విక్రయిస్తు న్నారా? అనే విషయంలో స్పష్టత లేదు. ఈ నెట్‌వర్క్‌ను పోలీసులు ఛేదించలేకపోవడంతో రెస్క్యూ చేసిన పిల్లలను సొంత తల్లిదండ్రుల వద్దకు చేర్చలేని పరిస్థితి నెలకొంది. దాంతో పిల్లలు శిశువిహార్‌లోనే ఆశ్రయం పొందుతున్నారు.



(ఫైల్)

రెండు రాష్ట్రాల్లో గాలించినా..

మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక స్వచ్ఛంధ సంస్థ సహకారంతో పిల్లల విక్రయ ముఠాను గత ఏడాది మేలో మేడిపల్లి పోలీసులు పట్టుకున్నారు. ఇందులో మేడిపల్లికి చెందిన శోభ, స్వప్న, షేక్ సలీమ్, పద్మ, సరోజ, శారద, షకీల, రాజు, ముంతాజ్ తదితరులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ పిల్లలను ఎక్కడెక్కడ విక్రయించారనే విషయాన్ని గుర్తించి 14 మంది పిల్లలను రక్షించారు. అయితే, పిల్లలు లేని దంపతులకు రూ.5లక్షలకు విక్రయించినట్టు వారు చెబుతున్నారు. ఇదే ముఠా ముంబయిలోనూ పిల్లలను విక్రయించినట్టు దర్యాప్తులో తేలింది. ఈ ముఠాపై థానే పోలీసులు కేసు నమోదు చేశారని తేలింది. అయితే, పోలీసుల విచారణలో ఈ ముఠా 60 మంది వరకు పిల్లలను విక్రయించిందనే సమాచారాన్ని సేకరించారు.

సంపాదకీయం

టన్నెల్ విషాదం

నల్లగొండ జిల్లాకు సాగు, తాగునీరందించే లక్ష్యంతో నిర్మిస్తున్న శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్‌బీసీ) పనుల్లో ప్రమాదం ఓ విషాదం. గత ఐదు రోజులుగా చోటుచేసుకుంటున్న పరిణామాలు సహజంగానే బాధ కలిగిస్తాయి. బాధిత కుటుంబాలకు రోధనను మిగిలుస్తుంది. పరిస్థితిని చూస్తుంటే అందులో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలతో బయటకు వచ్చేనా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

శ్రీశైలం దోమలపెంటతో పాటు నల్లగొండ జిల్లా మన్యవారిపల్లి నుంచి రెండువైపులా సొరంగం తవ్వకాలు చేపట్టారు. దీని ద్వారా నల్లగొండ జిల్లా కరువు పీడిత ప్రాంతాల్లో మూడు లక్షల ఎకరాలకు సాగునీరు, 516 ఫ్లోరైడ్ ప్రభావిత గ్రామాలకు తాగునీటిని అందించాల్సి ఉంది. ఇందుకోసం 30 టీఎంసీల జలాలను శ్రీశైలం రిజర్వాయర్ నుంచి రెండు టన్నెళ్ల గ్రావిటీ ద్వారా తరలించాలనే లక్ష్యంతో 1978లో ఎస్-ఎల్‌బీసీ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. మొత్తంగా 43.93 కిలోమీటర్ల సొరంగం తవ్వాల్సి ఉంది. రెండు దశాబ్దాల్లో 34.372 కిలోమీటర్లు తవ్వారు. ఇంకా 9.56 కిలోమీటర్ల మేర పెండింగ్‌లో ఉంది. నాలుగేండ్లల్లో పూర్తిచేయాల్సిన ఈ ప్రాజెక్టు, 20 ఏండ్లయినా కొనసాగుతుండటమే ఆశ్చర్యం. ఆ కాలంలో ఉన్న ప్రభుత్వాల అలక్ష్యం, తాజా దారుణ పరిస్థితికి కారణం. బీఆర్ఎస్ సర్కారు అసలు పట్టించుకోలేదు. కొత్త ప్రభుత్వం వచ్చాక రూ.2 వేల కోట్లిచ్చి మళ్లీ పనులకు శ్రీకారం చుట్టింది. 43 కిలోమీటర్ల సొరంగమార్గాన్ని సాహసోపేతంగా నిర్మిస్తున్న తరుణంలో ఈ ప్రమాదం జరగడం సొరంగం పనుల నాణ్యతను ప్రశ్నించేదే? ఏండ్లతరబడి పనులు సాగడమూ కార్మికుల ప్రాణాలకు ముప్పు తెచ్చిందని చెప్పకతప్పదు. సొరంగం పైకప్పు నుంచి మట్టిరాలి పడుతున్నదని చెప్పినా, పనులు చేయాల్సిందేనని కార్మికులపై సదరు కంపెనీ ఒత్తిడి తేవడం అన్యాయం. సహించకూడనిది. భద్రతా ప్రమాణాలు లేకే సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రాణనష్టమూ చోటుచేసుకుంటున్నది. వీటికి ప్రభుత్వాలే బాధ్యత వహించాలి.

> ప్రధానంగా షియర్‌జోన్ ఉన్న ఆ ఎనిమిది మీటర్ల పరిధిలో జియాలాజికల్ పరీక్షలు జరిగాయా ? జరిగితే డిజైన్ రూపొందించి గ్రౌంటింగ్, ఇతరత్రా చర్యలు తీసుకున్నారా? దాని ఆధారంగానే పనులు చేపట్టారా? తదితర సున్నితమైన అంశాలపై ఇంజినీరింగ్ తరగతుల్లో చర్చ నడు స్తున్నది. ఇందులో ఏ ఒక్క లోపం తలెత్తినా మొత్తానికే మోసం వస్తుందని ఇంజినీర్ల అభిప్రాయం. ప్రధానంగా సొరంగం పైకప్పు కూలినప్పుడు స్టీల్ రింగు పడిపోవడమంటే లోడ్‌ను లెక్కించే అంచనా తప్పి, అది డిజైన్ లోపానికి దారితీసిందా? తద్వారా నిర్మాణంలో ఏదైనా లోపం తలెత్తిందా? అనేది పరిశీలనలో తేలుతుందని నిపుణుల అంచనా.



టన్నెల్‌లో పేరుకుపోయిన మట్టిదిబ్బలు, బురద, నీటి ఊట సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నవేళ, దాదాపు 14 సర్కారీ ఏజెన్సీలు శ్రమిస్తున్నాయి. ఆర్మీ, ఎన్‌డీఆర్ఎస్, ఎస్‌డీఆర్ఎఫ్, హైడ్రా తదితర సంస్థలు చేస్తున్న ప్రయత్నాలతో ఫలితం రాలేదు. తాజాగా నేవీకి చెందిన మెరైన్ కమాండోలు, బీఆర్‌వో సిబ్బందితో ఆపరేషన్ మార్కోస్‌కు శ్రీకారం చుట్టారు. టన్నెల్ బోర్ మెషిన్(టీబీఎం) టెక్నాలజీ ద్వారా పనులను చేపట్టడం, క్షేత్రస్థాయిలో సాంకేతిక సమస్యలు తదితర సవాళ్ల నేపథ్యంలో సొరంగం తవ్వకం పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతున్నది. నీరు తోడే పనులతోపాటు ఆక్సిజన్‌ను సైతం లోపలికి పంపుతున్నారు. ప్రమాద ఘటనపై అనేకానేక విశ్లేషణలు జరుగుతున్నాయి. ప్రధానంగా షియర్‌జోన్ ఉన్న ఆ ఎనిమిది మీటర్ల పరిధిలో జియాలాజికల్ పరీక్షలు జరిగాయా ? జరిగితే డిజైన్ రూపొందించి గ్రౌంటింగ్, ఇతరత్రా చర్యలు తీసుకున్నారా? దాని ఆధారంగానే పనులు చేపట్టారా? తదితర సున్నితమైన అంశాలపై ఇంజినీరింగ్ తరగతుల్లో చర్చ నడు స్తున్నది. ఇందులో ఏ ఒక్క లోపం తలెత్తినా మొత్తానికే మోసం వస్తుందని ఇంజినీర్ల అభిప్రాయం. ప్రధానంగా సొరంగం పైకప్పు కూలినప్పుడు స్టీల్ రింగు పడిపోవడమంటే లోడ్‌ను లెక్కించే అంచనా తప్పి, అది డిజైన్ లోపానికి దారితీసిందా? తద్వారా నిర్మాణంలో ఏదైనా లోపం తలెత్తిందా? అనేది పరిశీలనలో తేలుతుందని నిపుణుల అంచనా. ఈ ప్రమాదంపై జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్ఏ) స్పందన ఇంకా రాలేదు. సీఎం సమీక్షలు చేస్తున్నారు. ప్రధాని ఫోన్‌తో హడా విడి పెరిగింది. ఇద్దరు రాష్ట్ర మంత్రులూ అక్కడే బైఠాయించి సహాయక కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఏజెన్సీలు, మంత్రులు ఘటనాస్థలంలో కార్మికులను రక్షించేందుకు ఒకవైపు ప్రయత్నాలు చేస్తుంటే, మరోవైపు రాజకీయ విమర్శలూ యథాలాపంగా వెల్లువెత్తుతున్నాయి. పనులు మొదలు పెట్టగానే ప్రమాదాలా? అని కొందరు, సుంకిశాల రిటైనింగ్ వాల్ కుప్పకూలిన ఘటన మరవకముందే ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదమంటూ బీఆర్ఎస్, బీజేపీ తప్పుబడుతున్నాయి. విమర్శలు చేయడమేకాదు, నిర్మాణాత్మక సలహాలు, సూచనలు చేయాల్సిన బాధ్యతా ప్రతిపక్షానిది. ఏదీఏమైనా ప్రస్తుత ఘటనకు సర్కారుదే బాధ్యత.

మరో రెండు రోజుల్లో ఆపరేషన్‌ను ముగిస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితోపాటు అధికారులు చెబుతుండటం గమనార్హం. బాధిత కుటుంబాలను ఆదుకోవడంతోపాటు విలువైన ప్రాణాలను కాపాడేందుకు ఖర్చుకు వెనుకాడకుండా ముందడుగు వేయడమే సర్కారు కర్తవ్యం.

"ఆదివాసుల ఆత్మాబంధువు యాడికెళ్లెనే...అడవిబిడ్డల తోడునీడ ఏమైపోయనే...జనప్రియుడేడమ్మా...జనార్ధుడేడమ్మా... తన గుండెలాగి పోయినా... మన గుండెచప్పుడాయన.." ఈ పాట ప్రొఫెసర్ బియ్యాల జనార్ధన్ రావు జీవనశైలిని, తాను ఆదివాసీల కోసం తపించిన తీరును మన కళ్లకు కడుతుంది. రెండు దశాబ్దాల క్రితం సరిగ్గా ఇదేరోజున యావత్ తెలంగాణ ప్రజలను, ముఖ్యంగా ఆదివాసీ సమాజాన్ని అనాథను చేసి జనార్ధన్ వెళ్లిపోయాడు. ఆయన 23వ వర్ధంతి నేడు.

1955 అక్టోబర్ 12న ఉమ్మడి వరంగల్ జిల్లా మహబూబాబాద్, నెల్లికుదురు మండలంలోని మునిగలవీడు గ్రామంలో కిషన్‌రావు, అంజనమ్మలకు జన్మించాడు. 1983లో కాకతీయ విశ్వవిద్యాలయంలో చదువును పూర్తిచేసి 'గిరిజన భూముల పరాయికరణ' అనే అంశంపై పరిశోధన చేశాడు. 1985లో పీహెచ్‌డీ పట్టాపొంది తొలి గిరిజనేతర వ్యక్తిగా నిలిచాడు. ఆదివాసుల ఆపద్బాంధవుడిగా గోదావరి నది పరివాహక ప్రాంతంలో సంకలో సంచితో కాకతీయ విశ్వవిద్యాలయం నుండి బయలుదేరి అడవంతా కలియతిరుగుతూ ఆదివాసుల హక్కుల కోసం నిరంతరం కొట్లాడాడు. అటవీ సంపదంతా ఆదివాసీలకే దక్కాలని, అవి పరాయికరణ కాకుండా 1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నాడు. తెలంగాణ నీళ్లు, నిధులు, వనరులు, ఉద్యోగాలు తెలంగాణ ప్రజలకే దక్కాలనే నినాదంతో ప్రత్యేక తెలంగాణ కోసం

ఆదివాసుల ఆత్మబంధువు.. బియ్యాల జనార్ధన్



అనాడే పోరాటం చేయాలన్నాడు. తాను కూడా అందులో భాగస్వామయ్యాడు. అధ్యాపకుడిగా ఉంటూనే ఆదివాసీలపై అత్యంత మమకారాన్ని పెంచుకున్నాడు. ఆదివాసీ జీవితానికి సంబంధించిన వివిధ సామాజిక, ఆర్థికాంశాలపై అనేక ఏండ్లుగా గిరిజన ప్రాంతాల్లో, గూడాల్లో తిరుగుతూ వారి సమస్యలను ఒక్కొక్కటిగా అధ్యయనం చేస్తూ నిరంతరం పరిశోధనను కొనసాగించాడు. అంతర్జాతీయ సదస్సుల్లో ఆదివాసీల జీవితాలపై థీసిస్ సమర్పించాడు. కాకతీయలో ప్రొఫెసర్‌గా పనిచేస్తూనే మలిదశ తెలంగాణ ఉద్యమకారుడిగా, ఆదివాసీల భూసమస్యలు, స్వయంపాలన ఉద్యమాలపై పరిశోధన చేసి వారి సంక్షేమానికి కృషిచేశాడు. 62 జాతీయ సదస్సుల్లో అమెరికా, జర్మనీ, స్వీడన్, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో జరిగిన పదకొండు అంతర్జాతీయ సెమినార్స్‌లో పాల్గొని పరిశోధనా పత్రాలను అందజేశాడు. 1993-95లో "ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్" న్యూఢిల్లీ పోస్ట్ డాక్టోరల్ ఫెలోగా ఎంపికయ్యాడు.

మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్‌తో కలిసి అమెరికాలో జరిగిన 'తానా' సభల్లో పాల్గొని ప్రత్యేక తెలంగాణ అవశ్యకతను వివరించారు. సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమొక్కటే మార్గమని బలంగా నమ్మిన జనార్ధన్ సార్... మేధావులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ముందుండాలని, ఆదిశగా ప్రయత్నం చేశాడు. తెలంగాణపై వివక్ష, అణచివేతలపై అనేక రచనలు సాగించాడు. మూడుతరాల ప్రతినిధి కాళోజీ, జయశంకర్‌తో కలిసి తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి ఏర్పాటులో కీలకపాత్ర పోషించాడు. ఆదివాసీల కోసం నిరంతరం శ్రమించిన జనార్ధన్ 2002 ఫిబ్రవరి 27న కన్నుమూశారు. ఆయనకు ప్రత్యేక రాష్ట్రంలో ఇప్పటివరకు సముచితస్థానం దక్కలేదు. ఇకనైనా జనార్ధన్ సేవలను గుర్తించి వరంగల్ జిల్లా కేంద్రంలోనైనా స్మారక చిహ్నం కానీ, కేంద్ర గ్రంథాలయం వంటివి నిర్మించి గౌరవించాలి. భవిష్యత్తు తరాలకు జనార్ధన్ సార్ చరిత్ర తెలిసేలా ప్రభుత్వం చొరవ చూపాలి.

(నేడు ప్రొఫెసర్ బియ్యాల జనార్ధన్‌రావు వర్ధంతి)

- కలువకొలను హరీష్, 9963512267

స్థానిక ఎన్నికల్లో వర్గీకరణ వద్దా?



ఎస్. వినయ కుమార్
9989718311

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఇచ్చే టిక్కెట్ల సంఖ్యపై అధికార కాంగ్రెస్ పార్టీ నిర్ణయం ప్రకటించింది. రెండు నిర్ణయాలను ఫిబ్రవరి 4న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కూడా చట్ట బద్ధం చేస్తామన్నారు. ఆ చట్ట సవరణలను స్థానిక ఎన్నికలకు వర్తింపజేస్తారా లేదా అనేది ప్రభుత్వం నుండి స్పష్టత లేదు. అయినా ఫిబ్రవరి 4వ తేదీని ఇకపై "సామాజిక న్యాయదినం"గా జరుపుతామని సీఎం శాసనసభలోనే చెప్పారు. ప్రజా ప్రాతి నిధ్యంలో కూడా అన్ని సామాజిక వర్గాలకు పాత్ర కల్పించకుండా తాము సామాజిక న్యాయానికి కట్టుబడినట్టు ఎవరు చెప్పు కున్నా అది పాక్షిక న్యాయమే అవుతుంది. ప్రభుత్వ నిర్ణయాలపై కాసింత పరిశీలన జరిపినా ఇప్పుడు ప్రభుత్వం చేసింది సామాజిక న్యాయంలో కొద్దిభాగమేనని అర్థమవుతుంది. విద్యా ఉద్యోగాల్లో బీసీలకు అమలు చేస్తున్న గ్రూపుల వారీ రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అమలు చేయాలని దశాబ్దాలుగా బీసీల్లోని అత్యంత వెనుకబడిన కులాలు న్యాయమైన డిమాండ్ చేస్తున్నాయి. కోర్టుల్లో కేసులు వేశాయి. కాగా ఆ పార్టీ తరపున బీసీలకు ఇచ్చే 42 శాతం టికెట్లలోనైనా అత్యంత వెనుకబడిన బీసీలకు ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పలేదు. ఆ స్థితిలో అత్యంత వెనుకబడిన బీసీలు సామాజిక న్యాయదినంలో ఏ విధంగా భాగం కాగలరు. గత బీఆర్ఎస్ సర్కార్ ఎంబీసీ కమిషన్ వేసి, దానికి ఛైర్మన్‌ను నియమించింది. కానీ ఆ కమి షన్‌కు నిధులిచ్చిన పాపాన మాత్రం పోలేదు.

కులగణన సర్వే నివేదికను మంత్రివర్గం ఆమోదించింది. ఆ గణాంకాల వివరాలను స్థూలంగా మాత్రమే ముఖ్యమంత్రి శాసనసభలో ప్రకటించారు.

ఎస్సీల్లోని వివిధ కులాల సంఖ్యలను ప్రభుత్వం వెల్లడించింది. కానీ బీసీ కేటగిరీలోకి వచ్చే కులాల జనాభాను విడి విడిగా సభ ముందుంచలేదు. ప్రభుత్వం రూపొందించిన సర్వే పత్రం ప్రకారం, సర్వేయర్లు గృహస్తుల నుండి వారి కులం, విద్యా, ఉద్యోగాల వివరాలు, ప్రభుత్వ పథకాల ద్వారా పొందిన సాయం, చర స్థిరాస్తులు తెలుసుకోవాలి. కుల మతా ంతర వివాహాలు చేసుకున్నవారి వివరాలు, తమకు కులం లేదని చెప్పదల్చుకున్న వారి వివరాలూ నమోదు చేయాలి. అయితే 'ఆస్తుల వివరాలు మీకెందుకు' అని కొందరు కన్నెర్ర చేయగానే, 'చెప్పినా పర్వాలేదు, చెప్పకపోయినా పర్వాలేదు' అంటూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆదిలోనే కప్పదాటు వేసింది. భారీగా ప్రభుత్వ యంత్రాంగాన్ని రంగంలోకి దించి ప్రజాధనం వెచ్చించి సేకరించిన వివరాలను సమగ్రంగా ఎప్పుడు ప్రకటిస్తారో, అసలు ప్రకటిస్తారో లేదో చెప్పలేము. ఎందుకంటే గత బీఆర్ఎస్ ఆపని చేయలేదు. కేంద్రంలో మోడీ తీరు అదే. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల గడువు మించిపోయింది. త్వరలోనే ఎన్ని కలు జరిపి తీరాలి. కనుక తన పార్టీ ఎన్నికల ప్రచారానికి రేవంత్‌రెడ్డి శాసనసభలోనే శంకు పాతి శంఖం ఊదారు.

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేసే టికెట్ల కేటాయింపులో 4.5శాతం ఇస్తామని ప్రకటించారు. ఇది పార్టీపరమైన నిర్ణయం. అది అసెంబ్లీలో చేయాల్సింది కాదు. గాంధీభవన్‌లో చేయాల్సింది. ముఖ్యమంత్రి రెండింటినీ కలగాపులగం చేశారు. పార్టీకి సంబంధించిన ప్రకటనను శాసనసభా వేదికపై చేయడంలోని ఉచితానుచితాలను పక్కన పెడితే బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ కొండంత రాగం తీసి చివరికి తుస్సుమన్పించిందని చెప్పాల్సిందే. ఆ పార్టీ అధినాయకుడు రాహుల్‌గాంధీ దేశమంతా తిరిగి కులగణనపై చేసిన ప్రకటన బీసీల్లో చాలా ఆశలు కల్పించింది. కులగణనను కేవలం స్థానిక ఎన్నికల్లో తమ పార్టీ టికెట్లు కేటాయింపునకే గాకుండా ఇతర విధాన నిర్ణయాలకు ప్రాతిపదికగా ఉపయోగిస్తారన్న భావన ముఖ్యమంత్రి ప్రకటనలో కన్పించలేదు. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఇదే పనిచేసింది. ప్రజలను, ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉరుకులు పరుగులు పెట్టించి, దేశమెల్లిన దినసరి కూలీలను సైతం స్వంత ఊళ్లకు రప్పించి సర్వే చేయించింది. ఆ పైన గమ్మునుండి పోయింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వమూ అదే పనిచేయబోతోందా? అన్నది ప్రశ్నగానే మిగిలింది. తాము చేయించిన సర్వే పూర్తి వివరాలను రేవంత్ రెడ్డి ప్రజలకు వెల్లడించడమే కాదు, గత సర్వే గణాంకాలకు ప్రస్తుత సర్వే గణాం కాలకు ఉన్న తేడా ఏమిటి? అందుకు కారణమేమిటి? కూడా చెప్పాలి.

కులగణన సర్వే అంటే కేవలం జనాభా సంఖ్య కాదు. ఆ సర్వే ద్వారా సామాజిక, రాజకీయ, ఆర్థిక, విద్యారంగాల్లో ఆయా కులాలు ఎలా అభివృద్ధి చెందాయో తెలుసుకోవడం ముఖ్యం. ఆ వివరాలను ప్రజల ముందుంచడం కూడా అంతే ముఖ్యం. సర్వే పత్రంలో ఆ వివరాలు నమోదు చేయడానికి ప్రత్యేక కాలమ్స్ కూడా ఉన్నాయి. కేంద్రస్థాయిలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం అలాంటి గణాంకాలు సేకరించి అందులో కోటానుకోట్ల తప్పులున్నాయంటూ పక్కన పెట్టింది. మోడీ దాన్ని రద్దు చేశారు. తద్వారా తమ వాస్తవ నైజమేమిటో బయటపెట్టుకున్నారు. తాము అలాంటివారం కాదని రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి రుజువు చేసుకోవాలి.

ప్రస్తుతం తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీలకు 22 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. ఆ సంఖ్యను పెంచాలంటే దానికి ప్రాతిపదిక చూపాలని కోర్టులు కోరాయి. ఒక సందర్భంలో అన్ని రిజర్వేషన్లు కలిసి యాభై శాతం మించి ఉండరాదని సుప్రీం చెప్పింది కూడా. ఆ తీర్పునకు న్యాయబద్ధ ప్రాతిపదిక ఉందా? లేదా? అన్న ప్రశ్న ఆనాటినుండే ఎదురైంది. బీసీ రిజర్వేషన్ల పెంపుదలపై చర్చ వచ్చినప్పుడల్లా బీసీ జనాభా ఎంతో నిర్దిష్టంగా తేల్చారా? అంటూ న్యాయస్థానాలు ప్రశ్నించాయి. కనుక ఇక ఆలస్యం చేయకుండా నివేదిక ఆధారంగా బీసీ రిజర్వేషన్లను ప్రభుత్వం చట్టబద్ధంగా పెంచాల్సి ఉంది. అదే చేత్తో స్థానిక ఎన్నికల్లో బీసీ వర్గీకరణకు కూడా చట్టం చేయాలి. ఒకవేళ ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఎవరైనా కోర్టుకు వెళ్తే ప్రభుత్వం తన దగ్గరున్న గణాంకాలను చూపెట్టి తన చర్యను సమర్థించుకోవాలి.



> ప్రస్తుతం తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీలకు 22 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. ఆ సంఖ్యను పెంచాలంటే దానికి ప్రాతిపదిక చూపాలని కోర్టులు కోరాయి. ఒక సందర్భంలో అన్ని రిజర్వేషన్లు కలిసి యాబై శాతం మించి ఉండరాదని సుప్రీం చెప్పింది కూడా. ఆ తీర్పునకు న్యాయబద్ధ ప్రాతిపదిక ఉందా? లేదా? అన్న ప్రశ్న ఆనాటినుండే ఎదురైంది. బీసీ రిజర్వేషన్ల పెంపుదలపై చర్చ వచ్చినప్పుడల్లా బీసీ జనాభా ఎంతో నిర్ధిష్టంగా తేల్చారా? అంటూ న్యాయస్థానాలు ప్రశ్నించాయి. కనుక ఇక ఆలస్యం చేయకుండా నివేదిక ఆధారంగా బీసీ రిజర్వేషన్లను ప్రభుత్వం చట్టబద్ధంగా పెంచాల్సి ఉంది. అదే చేత్తో స్థానిక ఎన్నికల్లో బీసీ వర్గీకరణకు కూడా చట్టం చేయాలి. ఒకవేళ ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఎవరైనా కోర్టుకు వెళ్తే ప్రభుత్వం తన దగ్గరున్న గణాంకాలను చూపెట్టి తన చర్యను సమర్థించుకోవాలి.

కేంద్ర ప్రభుత్వం విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 27శాతం రిజర్వేషన్లు కల్పించింది. రాష్ట్రంలో గతంలో స్థానిక సంస్థల్లో కూడా 25 శాతం బీసీ రిజర్వేషన్లు ఉండేవి. టీఆర్ఎస్ ప్రభుత్వం ఆ సంఖ్యను 22కు తగ్గించింది. తెలంగాణలో బీసీల సంఖ్య ఎక్కువ. ఇక్కడ గమనించాల్సిన మరో అంశం బీసీల మధ్య ఆర్థిక, రాజకీయ, సామాజిక అంతరాలు చాలా ఎక్కువ. అందుకే బీసీల్లో ఏబీసీడీ గ్రూపులు చేయాల్సి వచ్చింది. ఆ నేపథ్యంలో స్థానిక ఎన్నికల్లో కూడా ఆ గ్రూపులను వర్తింపచేయడం సహజ న్యాయమే అవుతుంది.

కులవ్యవస్థ మనదేశంలో అనేక అంతరాలు సృష్టించింది. విద్యా ఉద్యోగాలు, ఆస్తులు, అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యంలో ఈ తేడాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తాయి. సేవాకులాలు, పాటలు పాడి కథలు చెప్పి పొట్టపోసుకొనే గ్రామీణ కళాకారుల కులాలు ఇప్పటికీ చాలా వెనుకబడి ఉన్నాయి. ఈ వ్యత్యాసాలు ఉన్నాయి కనుకే బీసీ కులాలను వారి చదువు, ఆర్థిక, సామాజిక పరిస్థితిని బట్టి గ్రూపులుగా విభజించి ఏ గ్రూపునకు ఎంత రిజర్వేషన్ ఉండాలో నిర్దిష్టంగా నిర్ణయించి అమలు చేశారు. ఈ విషయంలో రాష్ట్రాల మధ్య తేడాలుండవచ్చు. ఒక రాష్ట్రంలో ఎస్సీ కేటగిరిలో ఉన్న కులం మరో రాష్ట్రంలో బీసీల్లో ఉండవచ్చు. కాని మొత్తం మీద చూసినప్పుడు విద్యా ఉద్యోగాల్లో, చరస్థిరాస్తుల్లో ఈ కులాలు ఎంతో వెనుక బడి ఉన్నారు. రాజకీయ ప్రాతినిధ్యంలో మరీ వెనుకబడి ఉన్నాయి. అనేక చట్టసభల్లో ఆ కులాలకు చెందినవారు ఒక్కరు కూడా లేకపోవచ్చు. ఇది దేశమంతటా సాధారణంగా కనిపించే సత్యం. అత్యంత వెనుకబడిన కులాలవారికి ప్రజా ప్రాతినిధ్యంలో న్యాయమైన వాటా లభించాలంటే విద్యాఉద్యోగాల్లో అమలు చేస్తున్నట్లుగానే ఏబీసీడీ వర్గీకరణను స్థానిక సంస్థల్లో కూడా అమలు చేయాలి. బీసీ రిజర్వేషన్లు రాష్ట్ర పరిధిలోని అంశం. దీనికోసం రాజ్యాంగ సవరణలు అక్కర్లేదు. రాష్ట్ర ప్రభుత్వమే ఈ విషయంలో ఒక నిర్ణయం తీసుకోవచ్చు. బీసీలకు చట్టబద్ధంగా సీట్లు పెంచడంతో పాటు ఏబీసీడీ ప్రాతిపదికన రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లను వర్తింపచేయవచ్చు. చేయాలి కూడా. ■

అది "ఉచిత"మెలా అవుతుంది?

సి.సాంబిరెడ్డి

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ కోర్టులో విచారణ సందర్భంగా ఎన్నికల ముందు రాజకీయ పార్టీలు ప్రకటిస్తున్న ఉచిత పథకాలపై వ్యాఖ్యానించారు. ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు పోటీపడి ఉచితాలు వాగ్దానం చేస్తున్నాయని, అది మంచి పద్ధతి కాదని, ఉచితాలను పంచి పెట్టడం వలన ప్రజలు పని చేయటం మానేస్తున్నారని, ఉచితాలు పంచటం ద్వారా మనం పరాన్న భుక్కు వర్గాన్ని తయారు చేస్తున్నామా? అని తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో లాడ్లీ బెహన్ వంటి పథకాలను ప్రవేశ పెట్టటంతో ప్రజలు ఉచితాల పైనే ఆధారపడుతున్నారని, పని చేయటా నికి ఇష్టపడటం లేదని, పని చేయకుండా ఉచిత రేషన్ పొందుతున్నా రని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానిం చారు. ఆ కేసుకు సంబంధించి వచ్చిన సీనియర్ లాయర్ - ప్రశాంతి భూషన్ - కలుగజేసుకొని చాలామంది గ్రామాల నుంచి పట్టణాలకు వస్తున్నది, సరైన పని దొరక్కపోవటం వల్లనే, కదా! అని అన్నారనుకోండి.

ఒక్క జస్టిస్ గవాయ్ మాత్రమే కాదు. దేశంలోని సంపన్న వర్గాలన్నీ కలిసి పేదల మీద కత్తి కట్టాయి. ఉచితాల రద్దుకోసం, పని గంటల పెంపునకు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నాయి. కార్పొరేట్ మీడియా వారికి ఊడిగం చేస్తూ వుంది. మనదేశాన్ని ప్రపంచంలో నెంబర్‌వన్‌గా తయారు చేయటానికే ఇదంతా, అని అంటున్నారు. అంతిమ పరిశీలనలో ఇదంతా వారి స్వార్థం కొరకేనని, దేశ ప్రయోజనం ఇందులో ఇసుమంతయినా లేదని తేలుతుంది. జస్టిస్ గవాయ్, తాను వ్యవసాయ కుటుంబాన్నుండి వచ్చినంత మాత్రాన తనకు వ్యవసాయం గురించి అంతా అర్థమౌతుందా? ఏది అర్థం కావాలన్నా, ముందు దాని గురించి అధ్యయనం చేయాలి. వారు అధ్యయనం చేశారా? వారు చేశారో, చెయ్యలేదో నాకు తెలియదు. నేను కూడా వ్యవసాయ కుటుంబాన్నుండే వచ్చాను. ఉద్యోగానికి ముందు వ్యవసాయ పనులన్నీ చేశాను. వాటిలో కష్టనష్టాలన్నీ నాకు తెలుసు. అంతేకాదు, ఆరేండ్ల వ్యవధిలో రెండు దఫాలుగా గ్రామీణ ఆర్థిక, సామాజిక సర్వే నామిత్రులతో కలిసి చేశాను. ఆ సర్వే ఆధారంగా మీ ఉచితాల బండారం బయట పెడతాను.


గ్రామాల్లో ఒక వ్యవసాయ కార్మిక కుటుంబానికి ఏడాదిలో ఎన్ని దినాలు పని దొరుకుతుంది, స్త్రీలకు, పురుషులకు విడివిడిగా వివిధ సీజన్లలో ఇచ్చే కూలిరేట్లు, కుటుంబంలో పని చేసే వారి సంఖ్య లాంటి వివరాలు సర్వేలో సేకరించాలి. ఈ వివరాలు ఉపయోగించి వారి కుటుంబ ఏడాది ఆదాయాన్ని లెక్కించాలి. అట్లాగే ఆ కుటుంబానికి సంవత్సరం మొత్తంలో అయ్యే ఖర్చు లెక్కించాలి. ఆదాయం కంటే ఖర్చు ఎక్కువని తేలితే ఆ కుటుంబం లోటులో ఉందని అనుకోవాలి. అది పస్తుల పాలవుతున్న కుటుంబం అని అర్థం చేసుకోవాలి. లేదా, అప్పుల పాలవుతున్న కుటుంబమని అనుకోవాలి. ఆ లోటుకు కారణం మాత్రం ఈ కుటుంబంకాదు. ఆ లోటుకు కారణం వారిమీద జరిగే శ్రమదోపిడీ. లేదా కూలి వానికి తగినంత పని దొరికి ఉండడకపోవచ్చు. లేదా, రెండూ జరిగి ఉండవచ్చు. ఈకారణాల్లో దేనివలన అయినా ఈలోటు ఏర్పడి ఉండవచ్చు. ఆ లోటుకు కారణమైన వాళ్లే (దోపిడీదారులు) ఆ లోటును భర్తీ చేయాలి. అలాంటప్పుడు అది ఉచితమెలా అవుతుంది? అది దోచుకున్న సొమ్మును పూర్తిగా గాని, పాక్షికంగా గాని తిరిగి ఇవ్వటమే కదా! ప్రభుత్వం పేదలకిచ్చే రాయితీలు, తాయిలాలు, అన్నీ ఈ శ్రమదోపిడీ కారణంగా ప్రభుత్వం దగ్గర పోగుపడే సామాజిక మిగులు నుండే వస్తాయి. కాబట్టి అవన్నీయేవీ "ఉచితా"లు కాదు. అవి, కూలీల కష్టార్జితం మాత్రమే. అవి "ఉచితా"లని మీరు భ్రమపడుతున్నారు.

ఆరేండ్ల వ్యవధిలో మేము జరిపిన రెండు సర్వేల్లో, మొదటిది 2008లో జరిగింది. ఉమ్మడి ఏపీలో ఇరవై గ్రామా లు సర్వే చేశాము. డేటా ఎనలైజ్ చేస్తే వచ్చిన ఫలితాలలో మన విషయానికి సంబంధించినవి ఈ విధంగా ఉన్నాయి.

1 గ్రామాల్లో భూమిలేని కుటుంబాలు దక్షిణ కోస్తా జిల్లాల్లో (ప్రకాశం జిల్లా మినహా) 70 నుండి 80 శాతం వరకు వున్నాయి. మిగిలిన జిల్లాల్లో అవి 40 నుండి 50 శాతం వరకు వున్నాయి. అంటే దక్షిణ కోస్తాలో అత్యధిక కుటుంబాలకు సెంటుభూమి కూడా లేదు. భూమిలేని వాళ్లు కూలిపని చేసుకోవలసిందే కదా! వ్యవసాయ కార్మికులు, పేదరైతుల సమాచారంతో పాటు ఇతర వర్గాల సమాచారం కూడా సేకరించాము.

2 గ్రామాల్లో సన్నకారు రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు కలిసి 59.46శాతం, అంటే సుమారుగా అరవై శాతం కుటుంబాల వారున్నారు. వారి సగటు తలసరి, దినసరి ఆదాయాలు వరుసగా రూ.18.89లు, రూ.16.80లు, రూ.18.28లుగా లెక్కతేలింది. ఆనాటి ప్రొ.అర్జున్ సేన్ గుప్తా కమిటీ అంచనాల ప్రకారం దారిద్ర్య రేఖ హద్దు రూ.20లుగా లెక్కతేలింది. పై మూడు తరగతుల వారి తలసరి, దినసరి ఆదాయాలు రూ.20ల కంటే తక్కువే కాబట్టి వారంతా దరిద్రంలో ఉన్నట్లే లెక్క. గ్రామాల్లో వారి కుటుంబాలు మొత్తం అరవై శాతం ఉన్నాయి. అంటే గ్రామాల్లో సగానికి పైగా కుటుంబాలు కనీసస్థాయి జీవనం కూడా గడప లేకుండా ఉన్నాయని అర్థం. వారు పస్తులుంటున్నారు. వారికి న్యూట్రిషస్ ఆహారం అందటం లేదు. అంటే, కనిష్టస్థాయి జీవనం గడిపే దానికి అవసరమైనంత ఆదాయం కూడా వారికి రావటం లేదు. వారి ఆదాయంలో లోటు వుంది. ఉచితాలందుకుంటున్న జనం వీరే. ఆ "ఉచితా"లు కూడా వీరి ఆదాయాల్లో ఏర్పడే లోటును పూడ్చ లేకుండా వున్నాయి.

ఆ రెండవ సర్వేకూడా 20 జిల్లాల్లో, 80 గ్రామాల్లో 2014లో జరిగింది. అంటే మొదటి సర్వే తర్వాత ఆరేండ్లకు జరిగింది. ఆ డేటాను విశ్లేషిస్తే ఈకాలంలో కూలీలు, పేదరైతుల పరిస్థితి మరింత దిగజారిందని తేలింది. 1) ఈ ఆరేండ్లలో భూకేంద్రీకరణ పెరిగింది. గతంలో 70 నుండి 80 శాతం కుటుంబాలకు భూముల్లేవని చూశాము. అది ఇప్పుడు 75 శాతం నుండి 85 శాతానికి పెరిగింది. 2) ఈ కాలంలో యాంత్రీకరణ గతం కంటే బాగా పెరిగింది అంటే, కూలీలకు పనిదినాలు తగ్గాయని అర్థం. 3) కౌలు రైతులు, సన్నకారు రైతులు కూలికి పోవటం ఎక్కువైంది. మొదటి సర్వే నాటికి సన్నకారు రైతుల మొత్తం ఆదాయంలో కూలి భాగం 37శాతం మాత్రమే. అది ఇప్పుడు 63.8శాతానికి పెరిగింది. కౌలురైతులకు అది 37శాతం నుండి 58.2 శాతానికి పెరిగింది. అంటే రైతులు కూలి పనులకు పోవటం ఎక్కువయిందనేగా దానర్థం. వీళ్ల కూడా కూలి పనులకు ఎగబడితే కూలీల మధ్య పోటీ పెరిగి కూలిరేట్లు తగ్గుతాయి. (రైతులు కూడా కూలి పనులకు పోవటం వాళ్లకదేమీ సరదా కాదు. ఇల్లు గడవకనే వాళ్లు కూడా కూలి పనులకు పోతు న్నారు.) పనిదినాలు తగ్గితే, వారి ఆదాయాల్లోని కూలి భాగం తగ్గాలి కదా! తగ్గింది. మొదటి సర్వేలో వ్యవసాయ కార్మికుల మొత్తం ఆదాయంలో కూలి భాగం 88.6శాతం ఉంటే, అది రెండవ సర్వేలో 53శాతానికి పడిపోయింది. ఈ తగ్గిన భాగాన్ని కొంత వరకైనా పూడ్చుకోటానికి వాళ్లెన్ని తిప్పలు పడ్డారో డేటా చూస్తే గాని మనకు అర్థం కాదు. ఇంతచేసినా వారి కడుపు నిండుతుందా? అనుమానమే. ఇలాంటి వాళ్లను వుద్దేశించి "ఉచితా"లు ఇస్తే పని చేయరు. మనం పరాన్నభుక్కులను తయారుచేస్తున్నాము అని సుద్దులు చెప్పటం ఎంత అమానుషం?



మరొక మాట కూడా జడ్జిగారు అంటారు. ఏమని? లాడ్లీ బెహన్ వంటి పథకాలను ప్రవేశ పెట్టటంతో ప్రజలు "ఉచితా"ల పైనే ఆధారపడుతున్నారని, పని చేయటానికి ఇష్టపడటం లేదని, వ్యవసాయదారులకు కూలీలు దొరటం లేదని అన్నారు. కూలీలు దొరకకపోవటానికి, ఈ "ఉచితా"లకు ఎలాంటి సంబంధం లేదు జడ్జిగారూ! గ్రామాల్లో పూర్వం 5,6 పంటలు పండించేవారు. వేరు, వేరు కాలాల్లో వేరు, వేరు పంటలు పనులు కల్పిస్తూ ఉండేవి. దానివలన కూలీలకు ఏడాది పొడవునా (ఒక్క మండు వేసవి తప్ప) పనులు దొరికేవి. ఆయా గ్రామాల్లో తయారయ్యే పని దినాలన్నీ ఆ గ్రామాల్లో ఉన్న కూలీలకే దక్కేవి. కాబట్టి కూలీలకు పనిదినాలు ఎక్కువగా దొరికేవి. ఇప్పటికంటే వారి పరిస్థితి కొంతవరకు మెరుగ్గా వుండేది. కాని ఇప్పుడు పంటల పద్ధతి మారిపోయింది. ఎక్కువగా మోనోక్రాపింగ్ పద్ధతి వచ్చింది. ఊరంతా ఒకే పంట, లేదా రెండు పంటలు. ఒక్క ఊరే కాదు. రాష్ట్రమంతా ఇంతే. కాబట్టి పనులు సీజనల్‌గా తయారయ్యాయి. ప్రధానంగా నాట్లు, కోతలు అన్న ట్లుగా పరిస్థితి మారిపోయింది. కాబట్టి రెండు దఫాల్లో మొత్తం పనులు పూర్తి కావాలి. కాని గ్రామాల్లో అంతమంది కూలీలు ఉండరు. కాబట్టే వ్యవసాయదార్లకు ఆ సీజన్స్‌లో కూలీలు దొరకరు. మిగిలిన కాలమంతా కూలీలకు పనులుండవు. కూలీ లు దొరక్కపోవటానికి పంటల పద్ధతిలో వచ్చిన మార్పు ఒక ప్రధాన కారణం. కాబట్టే ప్రాంతాల మధ్య పెద్ద ఎత్తున వలసలు పెరిగాయి.

జడ్జి గారూ! "ఉచితా"లు ఇవ్వటం మీకు అన్యాయంగా కనిపిస్తున్నది. కాని ఆ సోకాల్డ్ ఉచితాలు వాస్తవంగా ఉచితాలు కావు. ఇంత కాలం కూలీలను దోచుకున్న సొమ్ములో చాలా కొద్ది భాగం మాత్రమే ఈ "ఉచితా"ల రూపంలో వీరికి ఇస్తున్నారు. వారికి ఈ దేశం ఇంకా చాలా రుణపడే ఉంది. అవి కూడా వారి చేతికి ఎప్పుడు అందుతాయో వేచి చూడవలసిందే. కుబేరుల సంపదలు పెరగటానికి, కష్ట జీవుల దరిద్రం పెరగటానికి మధ్య విడదీయరాని బంధం ఉంది. మొదటిది పెరిగితే రెండవది కూడా పెరగాల్సిందే. అందుకే మనదేశంలో బిలియనీర్లూ ఎక్కువే. పేదలూ ఎక్కువే. సంపదల పరంగా మనదేశంలో వున్నంత వ్యత్యాసాలు ప్రపంచంలో మరెక్కడా లేవు.

అవును, జడ్జి గారూ! మోడీ ప్రభుత్వం అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ దిగ్గజాలకు ఇచ్చే రాయితీలే అసలైన ఉచితాలు. అవి మీ దృష్టికి రావా? కార్పొరేట్ దిగ్గజాలు బ్యాంకులకు ఇరవై లక్షల కోట్ల రూపాయలు అప్పులున్నారు. వాళ్లు ఇంత భారం మోస్తున్నారా, అని మోడీకి జాలి వేసి వాటిని ఒక్క కలం పోటుతో రద్దు చేశారు. ఎంత రద్దు చేశారు? పేదవాళ్లకు ఇచ్చినట్టుగా 100,200 కాదండి. ఏకంగా 20 లక్షల కోట్ల రుపాయలు. ఇదంతా ప్రజాధనమే. వాళ్ల దగ్గర గోళ్లూడగొట్టి వసూలు చేసిన జీఎస్టీలు, ఇతర భారాలు. మోడీ గారికి ముందు కార్పొరేట్ టాక్స్ ముప్పై శాతం ఉండేది. కార్పొరేట్లను అంత ఎక్కువగా టాక్స్ చేయటం ఆయనకు ఇష్టం ఉండదు. కాబట్టే దాన్ని ఆయన వచ్చిన తర్వాత 22 శాతానికి తగ్గించారు. దాని వలన ప్రభుత్వం, తద్వారా ప్రజలు నష్టపోయింది, పదిలక్షల కోట్ల రూపాయలు. ముస్ముందు ఇంకా ఇలాంటివి ఎన్ని చూడాలో! ఇదంతా మీరూ చూస్తున్నారు కదా! వీటి మీద మీరెందుకు మాట్లాడరు?

> అవును, జడ్జి గారూ! మోడీ ప్రభుత్వం అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ దిగ్గజాలకు ఇచ్చే రాయితీలే అసలైన ఉచితాలు. అవి మీ దృష్టికి రావా? కార్పొరేట్ దిగ్గజాలు బ్యాంకులకు ఇరవై లక్షల కోట్ల రూపాయలు అప్పులున్నారు. వాళ్లు ఇంత భారం మోస్తున్నారా, అని మోడీకి జాలి వేసి వాటిని ఒక్క కలం పోటుతో రద్దు చేశారు. ఎంత రద్దు చేశారు? పేదవాళ్లకు ఇచ్చినట్టుగా 100,200 కాదండి. ఏకంగా 20 లక్షల కోట్ల రుపాయలు. ఇదంతా ప్రజాధనమే. వాళ్ల దగ్గర గోళ్లూడగొట్టి వసూలు చేసిన జీఎస్టీలు, ఇతర భారాలు. మోడీ గారికి ముందు కార్పొరేట్ టాక్స్ ముప్పై శాతం ఉండేది. కార్పొరేట్లను అంత ఎక్కువగా టాక్స్ చేయటం ఆయనకు ఇష్టం ఉండదు. కాబట్టే దాన్ని ఆయన వచ్చిన తర్వాత 22 శాతానికి తగ్గించారు. దాని వలన ప్రభుత్వం, తద్వారా ప్రజలు నష్టపోయింది, పదిలక్షల కోట్ల రూపాయలు. ముస్ముందు ఇంకా ఇలాంటివి ఎన్ని చూడాలో! ఇదంతా మీరూ చూస్తున్నారు కదా! వీటి మీద మీరెందుకు మాట్లాడరు?

మనదేశంలో సంపదలకు అర్థమే లేకుండా పోయింది. ఒక్క అదానీకి ఉన్న ఆస్తులు - మన దేశంలో ఉన్న దాదాపు అన్ని నౌకాశ్రయాలు, అన్ని విమానాశ్రయాలు, లెక్కలేనన్ని విద్యుత్ కేంద్రాలు, ఖనిజ సంపదలతో నిండిన అడవులు, ప్రభుత్వం కారుచౌకగా కట్టబెట్టే పబ్లిక్ రంగ సంస్థలు - ఇట్లా చెప్పుకుంటూ పోతే అది కొండవీటి చాంతాడంత అవుతుంది. ఆకలి సూచీలో మనం 105వ స్థానంలో ఉన్నాము. అధికారం చేతిలో ఉంటే సంపద ప్రవాహాన్ని మన ఇష్టమొచ్చిన దారిలోకి మళ్లించవచ్చు. ఇప్పుడు పై వర్గాలే పాలకవర్గాలుగా ఉన్నాయి.కాబట్టి సంపదల ప్రవాహం వారివైపు వుంది. అందుకే వాళ్ల ఆస్తులు లక్షల కోట్లలో వుంటున్నాయి. అదే, కింది వర్గాలు అధికారానికి వస్తే వాళ్లు పై వర్గాల మాదిరిగా జనాన్ని దోపిడీ చేయరు. ఆయా వర్గాలు చేసే శ్రమలను బట్టి వారి వారి ఆదాయాలు ఉంటాయి. ఆకలి, పేదరికం దరిదాపుల్లోకి కూడా చేరలేవు. అలాంటి సమాజాన్ని కోరుకుందాం. ■

బిజినెస్

బంగారానికి అధిక ధరల దెబ్బ



- సగానికి తగ్గిన దిగుమతులు..!
- బలహీన డిమాండ్ ప్రభావం

న్యూఢిల్లీ : పేద, సామాన్యులకు బంగారం ధరలు అందుబాటులో లేకుండా పోవడంతో పసిడికి డిమాండ్ పడిపోతోంది. దీంతో దిగుమతులు సగానికి తగ్గనున్నాయని రిపోర్టులు వస్తోన్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో బంగారం దిగుమతులు 15 టన్నులకు పరిమితం కానుందని రాయిటర్స్ ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. ఏడాది క్రితం నాటి దిగుమతులతో పోల్చితే 85 శాతం క్షీణించి.. 20 ఏండ్ల నాటి కనిష్ట స్థాయికి పడిపోవచ్చని అంచనా వేసింది. ఈ ఏడాది జనవరిలోని 30-35 టన్నుల దిగుమతులతో పోల్చితే దాదాపుగా సగానికి క్షీణించొచ్చని విశ్లేషించింది. అంతర్జాతీయ బులియన్ మార్కెట్‌లో సోమవారం ఔన్స్ ధర రికార్డ్ స్థాయిలో 2,956 డాలర్లకు ఎగిసింది. అధిక ధరల కారణంగా డిమాండ్ భారీగా తగ్గింది. అమెరికా వాణిజ్య సుంకాల దాడికి తోడు ప్రపంచ ఆర్థిక అనిశ్చితి, భౌగోళిక ఆందోళనలు బంగారం ధరలకు ఆజ్యం పోస్తున్నాయి. వీటికి తోడు డాలర్‌తో రూపాయి మారకం విలువ భారీగా క్షీణించి పసిడి ధరలను ఎగిసిపడేలా చేస్తోన్నాయి. 2025 జనవరిలో బంగారం దిగుమతులు 30-35 టన్నులకు పడిపోయి.. ఆరు నెలల కనిష్ట స్థాయి వద్ద నమోదయ్యాయని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. ప్రస్తుత నెలలో డిమాండ్ మరింత సన్నగిల్లిందని రిద్దిసిద్ధి బులియన్స్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీరాజ్ కొఠారి పేర్కొన్నారు. దేశీయంగా డిమాండ్ తక్కువగా ఉండటం, రికార్డు స్థాయిలో పెరిగిన ధరల కారణంగా ఈ నెలలో బంగారం దిగుమతు లు 50 శాతం తగ్గొచ్చన్నారు. దేశంలో వివాహాల సీజన్ కొనసాగుతున్నప్పటికీ డిమాండ్ తక్కువగానే ఉందన్నారు. ధరలు పెరగక ముందు కొన్ని బ్యాంక్‌లు దిగుమతి చేసుకున్న బంగారాన్ని తిరిగి అమెరికాకు పంపిస్తున్నాయన్నారు. దీంతో అధిక రాబడులను పొందుతున్నాయన్నారు. భారత్‌లోని ఆభరణాల తయారీదారుల కోసం టోకుగా ఒక్క ఔన్స్‌పై 23 డాలర్ల తగ్గింపును అందిస్తో న్నాయన్నారు.గతేడాది దీర్ఘకాలంగా అస్థిరంగా ఉన్న ధరలు.. నవంబర్‌లో అకస్మాత్తుగా తగ్గినప్పటికీ.. తిరిగి ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత బంగారం ధరలకు రెక్కలు వచ్చాయి. ట్రంప్‌తో ప్రపంచ దేశాల్లో అనిశ్చితి నెలకొనడంతో సురక్షిత పెట్టుబడి కోసం బంగారంపై సెంట్రల్ బ్యాంక్‌లు, బులియన్ వర్తకులు పెట్టుబడులు పెంచా రు. దీంతో రెండు, మూడు నెలల్లోనే బంగారం ధరలు 14 శాతం మేర పెరిగా యి. దేశీయంగా బుధవారం 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.270 తగ్గి రూ.87,970 వద్ద నమోదయ్యింది. 22 క్యారెట్ల ధర రూ.250 తగ్గి రూ.80,650 వద్ద ముగిసింది. వచ్చే నెలలో 10 గ్రాముల ధర రూ.87,300 నుంచి 89,000 వరకు చేరొచ్చని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీనియర్ అనలిస్ట్-కమోడిటీ రీసెర్చ్ మానవ్ మోడీ తెలిపారు.

సమీప కాలంలో మార్కెట్లలో అస్థిరత..!

- పీఎల్ క్యాపిటల్ అంచనా

ముంబయి : భారత స్టాక్ మార్కెట్లు సమీప కాలంలో అస్థిరంగా ఉంటాయని ప్రముఖ ఫైనాన్సీయల్ సర్వీసెస్ సంస్థ పీఎల్ క్యాపిటల్ ప్రభుదాస్ లీలాధర్ అంచనా వేసింది. గతేడాది డిసెంబర్‌తో ముగిసిన నాలుగో త్రైమాసికంలో సూచీలు స్థిరీకరణ స్థాయికి చేరాయని పేర్కొంది. భవిష్యత్తులో అధిక మూలధనం వ్యయం, పన్ను కోతలు, వినియోగదారుల డిమాండ్ పునరుద్దరణ నేపథ్యంలో విదేశీ సంస్థాగత మదుపర్ల పెట్టుబడులు సానుకూలంగా మారే అవకాశం ఉందని విశ్లేషించింది. వచ్చే 12 నెలల్లో నిఫ్టీ 25,689కి చేరొచ్చని భావించింది. మంగళవారం నాటికి ఈ సూచీ 22,547కు పడిపోయిన విషయం తెలిసిందే. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడం ద్వారా రూ.1 లక్ష కోట్లు వినిమయంలోకి రావొచ్చని తెలిపింది. పెంచిన ప్రభుత్వ వ్యయాలు మార్కెట్లకు మద్దతును అందించే అవకాశం ఉందని పేర్కొంది.

ఇన్ఫోసిస్ ఉద్యోగులకు 20 శాతం వేతనం పెంపు

బెంగళూరు : దేశంలోనే రెండో అతిపెద్ద ఐటి కంపెనీ ఇన్ఫోసిస్ తన ఉద్యోగులకు తీపికబురు అందించింది. అర్హులైన ఉద్యోగులకు వేతనాలు పెంచుతున్నట్లు తెలిపింది. ఉద్యోగులకు సగటున 5 నుంచి 8 శాతం వరకు జీతాన్ని పెంచినట్టు తెలుస్తోంది. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు 20 శాతం వేతనాలు పెంచినట్లు జాతీయ మీడియా సంస్థలు కథనాలు ప్రచురించాయి. ఉద్యోగులను మూడు విభాగాలుగా వర్గీకరించింది.. సంస్థ లక్ష్యాలను అందుకున్న వారికి 5-7 శాతం జీతాన్ని పెంచింది. అంతకంటే మెరుగ్గా పని చేసిన వాళ్లకు 7-10 శాతం, అత్యుత్తమ ప్రదర్శన చూపిన వారికి 10-20 శాతం వరకు వేతనం పెంచింది. మరోవైపు అతి తక్కువ పనితీరు కనబర్చిన ఉద్యోగులకు జీతాన్ని పెంచలేదని తెలుస్తోంది. నూతన వేతన పెంపు జనవరి ఒక్కటో తేది నుంచే అమల్లోకి వచ్చింది. చివరి సారిగా 2023 నవంబర్‌లో వేతన పెంపుదల చేసింది.

ఎంజీ నుంచి కామెట్ బ్లాక్‌స్టార్మ్ ఎడిషన్ ఆవిష్కరణ



న్యూఢిల్లీ : జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా తన కామెట్ విద్యుత్ కారును బ్లాక్‌స్టార్మ్ ఎడిషన్‌లో ఆవిష్కరించింది. ఈ నలుపు రంగు బుజ్జి కారు ఎక్స్ షోరూం ధరను రూ.7.8 లక్షలుగా నిర్ణయించింది. అయితే బ్యాటరీకి అదనంగా చెల్లించాల్సి ఉంటుందని వెల్లడించింది. కాగా బ్యాటరీ ధర ఎంతనేది స్పష్టం చేయలేదు. కామెట్ ఎగ్జిక్యూటివ్ వేరియంట్ ధర రూ.4.99 లక్షలతో (బ్యాటరీ రెంట్ అదనం) పోలిస్తే దీని ధర దాదాపు 2.8 లక్షలు ఎక్కువ. కొత్త ఎంజి కామెట్ బ్లాక్‌స్టార్మ్ ఎడిషన్‌ను రూ.11,000తో బుకింగ్ చేసుకోవచ్చని ఆ కంపెనీ తెలిపింది. 55 రకాల కనెక్టెడ్ ఫీచర్లు కలిగిన ఈ కారు సింగిల్ చార్జీతో 230 కిలోమీటర్లు ప్రయాణించవచ్చని పేర్కొంది.

ప్యూర్ ఈవీలపై రూ.40వేల క్యాష్ బ్యాక్

హైదరాబాద్ : ప్రముఖ ఇవి ద్విచక్ర వాహన కంపెనీల్లో ఒక్కటైన ప్యూర్ ఈవీ సరికొత్త ఆఫర్‌ను ప్రకటించింది. తమ ఉత్పత్తుల అమ్మకాలను మరింత పెంచుకునేందుకు 'ప్యూర్ పర్ఫెక్ట్ 10' రెఫరల్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించినట్టు వెల్లడించింది. మార్చి 31 నాటికి లేదా సంబంధిత అవుట్‌లెట్లలో స్టాక్స్ ఉన్నంత వరకూ ప్యూర్ ఈవీ వాహనాన్ని కొనుగోలు చేసే కొత్త వినియోగదారులకు కూడా ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుంది. ఈ స్కీమ్ కింద కస్టమర్లు ఇవి వాహనాన్ని కొనుగోలు చేసి తమ స్నేహితులు, కుటుంబ సభ్యులకు రెఫర్ చేయడం ద్వారా రూ.40,000 వరకు క్యాష్ బ్యాక్ రివార్డులను పొందవచ్చని తెలిపింది.

అనుమతులివ్వండి



(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు చేసి.. గతేడాది నవంబర్ 4న కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు అందజేసినట్టు ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర క్యాబినేట్ ఆమోదం తెలపాలని అభ్యర్థించారు.

ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయండి

ఐటీ రంగం, ఫార్మా పరిశ్రమలు, లాజిస్టిక్ పార్క్‌లతో హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రస్తుతమున్న ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) రాబోయే ఐదేండ్లలో మరింత రద్దీగా మారబోతోందని వివరించారు. ట్రిపుల్ ఆర్ ఆవశ్యకత, అవసరాన్ని స్పష్టంగా తెలిపారు. ఈ నేపథ్యంలో రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూసేకరణ పూర్తయినందున ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్ఆర్ఆర్‌ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూసేకరణకయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. అలాగే ఆర్ఆర్ఆర్‌కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో కనెక్టివిటీ సులభమవుతుందని తెలిపారు. అందువల్ల రీజినల్ రింగ్ రైలుకు అనుమతివ్వాలని పీఎంను సీఎం కోరారు. సముద్ర మార్గం లేని తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమనీ, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్‌లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని రైలు మార్గం మంజూరు చేయాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు.

మూసీ-గోదావరి లింక్‌కు రూ. 2వేల కోట్లు ఇవ్వండి

తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉన్నదనీ, రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని ప్రధానికి వివరించారు. ప్రస్తుతం ఆ మూసీ.. పారిశ్రామిక వ్యర్థాలు, ఆక్రమణలతో మురికి కూపంగా మారిందని గుర్తు చేశారు. అందువల్ల మూసీని ప్రక్షాళన చేసే దిశలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనుసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. కేంద్ర జలశక్తి శాఖ నుంచి ఈ నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గాంధీ సరోవర్ ప్రాజెక్ట్‌కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని అడిగారు.

కొత్తగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయండి

తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రానికి కేవలం 61 ఐపీఎస్ క్యాడర్ పోస్టులు మాత్రమే వచ్చాయని ప్రధానికి సీఎం వివరించారు. ఆ తర్వాత 2016 లో జరిగిన క్యాడర్ రివ్యూలో మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని తెలిపారు. అయితే ఇప్పుడున్న అవసరాలకు ఈ అధికారుల సంఖ్య సరిపోవడం లేదన్నారు. రాష్ట్రపతి ఉత్తర్వులతో కొత్తగా అమల్లోకి వచ్చిన 10 పోలీస్ యూనిట్లను 29 పోలీస్ యూనిట్లుగా పునర్వ్యవస్థీకరించామని తెలిపారు. అలాగే సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని మోడీని రేవంత్ కోరారు. 2021లో జరగాల్సిన క్యాడర్ రివ్యూ జరగలేదని గుర్తు చేశారు. అయితే ఏపీలో 2024 లో కేడర్ సమీక్ష చేశారని చెప్పారు.

సెమీ కండక్టర్ మిషన్‌కు అనుమతివ్వండి

తెలంగాణను అడ్వాన్స్డ్ సెమీ కండక్టర్ అండర్ ఎలక్ట్రానిక్స్ మ్యానుఫాక్షరింగ్ హబ్‌గా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లో పేరొందిన సంస్థలు ఇప్పటికే రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేశాయన్నారు. అలాగే ఫాక్స్ కాన్, కేనెస్ లాంటి ప్రముఖ సంస్థలు యూనిట్లు నెలకొల్పినట్టు వివరించారు. ఈ పరిశ్రమలకు అవసరమైన అన్ని అనుకూలతలు రాష్ట్రంలో ఉన్నాయనీ, భూకంపాల నుంచి సేఫ్‌గా ఉండే నైసర్గిక స్వరూపంతో పాటు పరిశ్రమల ఏర్పాటు, అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు, నిపుణులు అందుబాటులో ఉండడంతో సెమీ కండక్టర్ పరిశ్రమల పెట్టుబడులకు తెలంగాణ గమ్యస్థానంగా మారిందని వివరించారు. సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనుమతించాలని ప్రధానిని కోరారు.

సీఎం రేవంత్‌కు పీఎం నివేదిక

ఈ భేటీలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న అంశాలపై సీఎం రేవంత్ రెడ్డికి ప్రధాని మోడీ నివేదిక అందజేశారు. 2017 నుంచి 2022 వరకు తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉంటూ వస్తోన్న అంశాలపై దృష్టి పెట్టాలనీ, వాటిని పరిష్కరించాలని సూచించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం 2016-17 నుంచి తెలంగాణలో అమలు కావడం లేదనీ, దాని అమలుపై దృష్టి పెట్టాలన్నారు. ఆవాస్ 2018 మొబైల్ అప్లికేషన్ ద్వారా 2025 మార్చి 31 నాటికల్లా సర్వే పూర్తి చేయాలనీ, అర్హులను గుర్తించాలని చెప్పారు. అలాగే వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో మూడు మొబైల్ కనెక్టివిటీ ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయనీ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రోడ్ల నిర్మాణం, అటవీ పర్యావరణ అనుమతులు ఇవ్వాలని ప్రధాని తెలిపారు. తెలంగాణలోని మూడు నీటిపారుదల ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయనీ, వాటికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు, సవరించిన అంచనాలు పంపించాలని సూచించారు. దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, రాజీవ్ బీమా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు స్టేజ్-2 కింద రూ.18,189.53 కోట్ల విలువైన పనులకు అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. బీబీనగర్ ఎయిమ్స్‌కు రూ.1365.95 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నుంచి విద్యుత్ కనెక్షన్ వాటర్ సప్లై కోసం పెండింగ్‌లో ఉన్నాయనీ, వాటిని పరిష్కరించాలన్నారు.

శంషాబాద్‌లో వంద పడకల ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణం కోసం ప్రభుత్వ భూమికి పెండింగ్‌లో ఉన్న రూ.150 కోట్లు చెల్లించాల్సి ఉందని తెలిపారు. రెండు రైల్వే ప్రాజెక్టులు మనోహరాబాద్-కొత్తపల్లి నూతన రైల్వే లైన్, కాజీపేట-విజయవాడ మూడో లైన్ విద్యుదీకరణకు సంబంధించి రూ.3,113.48 కోట్లతో 2020 నుంచి భూసేకరణ అటవీ అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయనీ, త్వరగా క్లియర్ చేయాలన్నారు. ప్రధాని సూచించిన పెండింగ్ ప్రాజెక్టులకు సంబంధించి అధికారులతో సమీక్ష జరిపి వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

ఆహారోత్పత్తుల పేరుతో లైసెన్స్

టాబ్లెట్ల తయారీ, అమ్మకాలు : డ్రగ్ కంట్రోల్ అధికారుల దాడుల్లో వెల్లడి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అక్రమాలు చేసేందుకు అడ్డదారులు తొక్కుతున్నారు. ఆహారోత్పత్తుల పేరుతో అనుమతి పొంది టాబ్లెట్ల రూపంలో మందులను ఫుడ్ సప్లిమెంట్లుగా అమ్ముకుంటూ దందా చేస్తున్నారు. డ్రగ్ కంట్రోల్ అధికారులు రాష్ట్రంలో వరుసగా చేస్తున్న దాడుల్లో విస్తుపోయే నిజాలు బయటపడుతున్నాయి. చట్టాలు కఠినంగా ఉన్నాయనీ, శిక్షలు తప్పవని పదే పదే అధికారులు హెచ్చరిస్తున్నా.. కొంతమంది అక్రమార్కులు మాత్రం పద్ధతి మార్చుకోవడం లేదు. విశ్వసనీయ సమాచారం మేరకు డ్రగ్ కంట్రోల్ అధికారులు తాజాగా చేసిన దాడుల్లో ఈ తరహా మందులను తయారు చేసి, అమ్ముతున్నట్టు అధికారులు గుర్తించారు.

హైదరాబాద్‌లోని ముషీరాబాద్ డ్రగ్ కంట్రోల్ అధికారుల దాడిలో ఫోరన్- ఎక్స్‌టీ టాబ్లెట్లను సీజ్ చేశారు. వీటిలో ఫెర్రస్ అసోర్బేట్, ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్స్, జింక్ సల్ఫేట్ టాబ్లెట్స్ ఉన్నాయి. వీటిని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా చెంగిచెర్ల గ్రామం, రంగరంగయ్య నగర్, మక్రా ల్యాబోరేటరీస్‌లో తయారు చేస్తుండగా.. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్, అశోక్ నగర్, ఇండస్ట్రియల్ కాలనీలోని జైవె ఫార్మాసిటికల్స్ మార్కెటింగ్ చేస్తున్నది. వీటిని ఆహార ఉత్పత్తిగా తప్పుడు ప్రచారం చేస్తూ అమ్ముతున్నారు. డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ యాక్ట్, 1940 ప్రకారం వీటిని మందులుగా వర్గీకరించినట్టు అధికారులు తెలిపారు. వీటిని తయారు చేయాలంటే తప్పనిసరిగా డ్రగ్ లైసెన్స్ కలిగి ఉండాలనిన్నారు. సదరు ల్యాబోరేటరీస్ లైసెన్స్ తీసుకోకుండా తయారు చేస్తుండటంతో అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మధుమేహానికి, మూత్రపిండాల్లో రాళ్లకు..

డయాబెటీస్ తగ్గించేందుకు, మూత్రపిండాల్లో రాళ్లు కరిగించేందుకు మందులంటూ తప్పుడు ప్రకటనలతో అమ్ముతున్న ఆయుర్వేదిక్ మందులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విజయవాడలోని భవానీపురం, ఎం.పీ.దాస్ స్ట్రీట్‌కు చెందిన అమూల్య హెర్బల్స్ తయారు చేసిన ఆయుర్వేదిక్ మెడిసిన్ పాదపత్రి పౌడర్‌ను డయాబెటిక్ చికిత్సకంటూ లేబుల్‌పై ప్రకటనతో అమ్ముతున్నట్టు అధికారులు మిర్యాలగూడలో చేసిన దాడిలో గుర్తించారు. అదే విధంగా ఉత్తరాఖండ్‌కు చెందిన పడేల్ హెల్త్‌కేర్ తయారు చేసిన స్టోన్-గో అల్కలైజర్ సిరప్ ఆయుర్వేదిక్ మందును మూత్రపిండాల్లో రాళ్ల చికిత్సకంటూ తప్పుడు ప్రకటనతో అమ్ముతున్నట్టు సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ గ్రామంలో పట్టుకున్నారు. డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ (ఆబ్జెక్షనబుల్ అడ్వర్టైజ్ మెంట్) యాక్ట్, 1954 ప్రకారం ఇలా చికిత్సకంటూ పేర్కొనడం నిషేధమని అధికారులు తెలిపారు. వీటిపై దర్యాప్తు కొనసాగుతున్నది. తప్పుడు ప్రకటనలు చేయడం మానుకోవాలని డ్రగ్ కంట్రోల్ అథారిటీ డైరెక్టర్ జనరల్ వీ.బీ.కమలాసన్ రెడ్డి కోరారు. అలాంటి తప్పుడు ప్రకటనలు ప్రజలు గమనిస్తే 1800-599-6969 నెంబర్‌కు కాల్ చేసి తెలపాలని కోరారు. నకిలీ మందుల రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దే లక్ష్యంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అన్ని పని దినాల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కాల్ చేయవచ్చని తెలిపారు.



లైఫ్ సైన్సెస్ పాలసీపై క్యాబినెట్‌లో త్వరలో నిర్ణయం

మంత్రి శ్రీధర్ బాబు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

లైఫ్ సైన్సెస్ పాలసీపై క్యాబినెట్ లో త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్టు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు తెలిపారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో లైఫ్ సైన్సెస్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నట్టు చెప్పారు. ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్టు వెల్లడించారు. బుధవారం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో జరుగుతున్న" బయో ఆసియా 2025 సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో లోపాల కారణంగా విద్యార్థులకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం ఉండటం లేదని చెప్పారు. ఈ లోటును తీర్చేందుకు పరిశ్రమల భాగస్వామ్యంతో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

ఫార్మా రంగంలో తెలంగాణలో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు పలువురు ఆసక్తి చూపిస్తున్నారు. కాలుష్యం లేకుండా టైర్ 2, టైర్ 3 నగరాలు, పట్టణాల్లో ఏర్పాటు చేస్మనీ, వికారాబాద్, జహీరాబాద్‌లో ఇప్పటికే స్థలాలను గుర్తించినట్టు మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. లగచర్లలో ఫార్మా పరిశ్రమల కాకుండా పర్యావరణహిత పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని గుర్తుచేశారు. ప్రజలు తెలిపే నిరసన, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని తమ ప్రభుత్వం అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో యూఎస్ దిగ్గజ కంపెని అమెజాన్, మరికొన్ని దిగ్గజ సంస్థలు రూ.5వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

నియోజకవర్గాల పునర్విభజనతో

దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

దేశ సంక్షేమం కోసం జనాభా నియంత్రణ పాటిస్తే శిక్షిస్తారా? : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం కేటీఆర్ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలను పునర్విభజించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తెలంగాణతో సహా ఇతర దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, కేరళలకు శాపంగా పరిణమిస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సామాజిక మాధ్యమాల్లో వ్యక్తం చేసిన ఆందోళనలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నట్టు స్పష్టం చేశారు. దేశ సంక్షేమం కోసం జనాభా నియంత్రణను ఒక యజ్ఞంలా భావించి, దాన్ని విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం శిక్షించాలని చూస్తోందా అని కేటీఆర్ ప్రశ్నించారు. "జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు చేసిన కృషిని పట్టించుకోకుండా, కేవలం జనాభా ఆధారంగా నియోజకవర్గాలను పునర్విభజించడం ప్రజాస్వామ్యానికి, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం" అని ఆయన మండిపడ్డారు. దక్షిణాది రాష్ట్రాలు దేశ నిర్మాణంలో అందించిన సహకారాన్ని ఎవరూ కాదనలేరని ఆయన అన్నారు. "1951లో దక్షిణాది రాష్ట్రాల జనాభా వాటా 26.2 శాతం ఉండగా, 2022 నాటికి అది 19.8 శాతానికి పడిపోయింది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి ఉత్తర రాష్ట్రాల జనాభా వాటా 39.1 శాతం నుంచి 43.2 శాతానికి పెరిగింది. ఈ పరిస్థితుల్లో జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లను నిర్ణయిస్తే, ఉత్తరప్రదేశ్, బీహార్‌కు కలిపి 222 సీట్లు వస్తాయి, అయితే ఐదు దక్షిణాది రాష్ట్రాలకు (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, కేరళ) కలిపి కేవలం 165 సీట్లు మాత్రమే లభిస్తాయి" అని కేటీఆర్ వివరించారు.

"దక్షిణాది రాష్ట్రాలు ఆర్థిక వృద్ధి, మానవ అభివృద్ధి సూచికలు, జనాభా నియంత్రణ వంటి అన్ని రంగాల్లో ఉత్తరాది రాష్ట్రాల కంటే గణనీయంగా మెరుగైన పనితీరు కనబరిచాయి. అలాంటి రాష్ట్రాలను శిక్షించి, వెనుకబడిన రాష్ట్రాలను ప్రోత్సహించడం దేశ ప్రయోజనాలకు వ్యతిరేకం" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాభా కంటే ఆర్థిక సహకారాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలని కేటీఆర్ ప్రతిపాదించా రు. "తెలంగాణ జనాభా దేశ జనాభాలో కేవలం 2.8 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, దేశ జీడీపీలో 5.2 శాతం కంటే ఎక్కువ సహకారం అందిస్తోంది. ఇదే విధంగా దక్షిణాది రాష్ట్రాలు దేశ ఆర్థిక వ్యవస్థకు అపారమైన సహకారం అందిస్తున్నాయి. కాబట్టి నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలి" అని ఆయన సూచించారు.

నకిలీ సర్టిఫికెట్ల సూత్రధారి అరెస్ట్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన కేసులో పలువురిని ఇప్పటికే గద్వాల పోలీసులు అరెస్టు చేయగా, అందులో సూత్రధారి.. మిర్యాలగూడ కు చెందిన మాజీ ప్రిన్సిపాల్ బాలకృష్ణను కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో డీఎస్పీ మొగిలయ్య వివరాలు వెల్లడించారు. ఇప్పటివరకు ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు. ఇంకా నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారం విచారణ చేస్తున్నట్టు చెప్పారు. బాలకృష్ణ నుంచి ఇంటర్మీడియట్ టీసీఏ సర్టిఫికెట్లను స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. సమావేశంలో గద్వాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టంగుటూరి శ్రీను, గద్వాల పట్టణ ఎస్ఐ కళ్యాణ్ రావు ఉన్నారు.

నటుడు పోసాని కృష్ణ మురళి అరెస్ట్

అదుపులో తీసుకున్న ఏపీ పోలీసులు

ఏపీ సీఎం, డిప్యూటీ సీఎంలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ..



హైదరాబాద్ : సినీ నటుడు పోసాని కృష్ణ మురళిని పోలీసులు అరెస్టు చేశారు. రాయదుర్గం మైహోం భుజా అపార్ట్‌మెంట్స్‌లో ఉంటున్న పోసానిని బుధవారం ఏపీలోని రాయచోటి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రాయదుర్గం పోలీసులకు సమాచారం ఇచ్చిన తర్వాత పోసానిని రాయచోటి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఏపీలోని వివిధ పోలీస్ స్టేషన్లలో అతనిపై పలు కేసులు ఉన్నాయి. అయితే, ఏ కేసులో అరెస్టు చేశారన్న దానిపై స్పష్టత రావాల్సి ఉంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఏపీఎఫ్‌టీవీడీసీ చైర్మెన్‌గా పనిచేసిన పోసాని వివాదస్పదవ్యాఖ్యలు చేశారు. ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తోపాటు మంత్రి నారా లోకేశ్‌ను అసభ్యకరంగా దూషించారు. కూటమి నేతల ఫిర్యాదు మేరకు పోసానిపై సీఐడీ కేసు నమోదు చేసింది. ఏపీలో పలు పోలీస్‌స్టేషన్‌లలోనూ ఆయనపై కేసులు నమోదయ్యాయి. టీటీడీ చైర్మెన్ బీఆర్ నాయుడిని ఏకవచనంతో సంబోధించడమే గాక, తిరుమల కొండపై దోపిడీ చేయడానికి వచ్చారంటూ పోసాని అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో పోసానిపై బాపట్ల, అనంతపురం, పల్నాడు జిల్లా నరసరావుపేట, చిత్తూరు జిల్లా యాదమరి, తిరుపతి జిల్లా పుత్తూరులో పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో పోసాని విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి రాజకీయలకు దూరంగా ఉంటున్నట్టు ప్రకటించారు.

అల్పాహారం కోసం ఎదురుచూపులు

- ఖాళీ కడుపుతో పాఠశాలలకు విద్యార్థులు
- వెంటాడుతున్న పౌష్టికాహారం, రక్తహీనత సమస్యలు
- బ్రేక్‌ఫాస్ట్ పెట్టాలని విద్యార్థుల వేడుకోలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునేది దాదాపు పేద విద్యార్థులే.. దూర ప్రాంతాల నుంచి పాఠశాలకు చేరుకునేవారూ ఉంటారు. ఉదయం ఏమీ తినకపోవడంతో విద్యార్థులు పాఠశాలల్లో కండ్లు తిరిగి పడిపోయిన ఘటనలు ఉన్నాయి. సరైన భోజనం లేక ఆరోగ్యం కుంటుపడటంతోపాటు చదువుపై అంత శ్రద్ధ పెట్టడం లేదన్న చర్చా ఉంది. విద్యార్థులు సమయానికి తగిన ఆహారం తీసుకున్నప్పుడే విద్యలో రాణిస్తారని విద్యావేత్తలు చెబుతున్నారు. వాస్తవానికి ఉదయం పూట పిల్లలకు అల్పాహారం అందిస్తే.. వారికి బూస్ట్‌గా మారనుంది. ఈ నెల 18న హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన రాష్ట్ర విద్యా కమిషన్ బహిరంగ విచారణలోనూ పలువురు విద్యార్థులు ఇదే విషయాన్ని కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. వారి మాటల్లో.. 'సర్కారు బడిలో చదువుకునే వాళ్లంతా పేద విద్యార్థులమే. మా తల్లిదండ్రులు రోజూ పనికి వెళ్లితే వచ్చే డబ్బులతోనే ఇంట్లో పూట గడిచేది. కుటుంబాన్ని పోషించుకోవడానికి పనికి వెళ్లే క్రమంలో పిల్లలను చూసుకోవడానికి సమయం ఉండదు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని స్కూల్ విద్యార్థులకు ఉదయం బ్రేక్ ఫాస్ట్ పెట్టాలి' అని పలువురు విద్యార్థులు వారిని కోరారు.

రాష్ట్రంలో 26వేలకుపైగా ప్రభుత్వ పాఠశాలలున్నాయి. వీటిల్లో ఒకటి నుంచి పదో తరగతి వరకు 16.86లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. హైదరాబాద్ జిల్లాలో 691 ప్రభుత్వ పాఠశాలల్లో లక్ష మందికిపైగా విద్యార్థులున్నారు. 2023లో ఎన్నికల ముందు అప్పటి ప్రభుత్వం సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించింది. పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన ఈ పథకాన్ని తొలుత ఒక్కో నియోజకవర్గంలోని ఒక్కో ప్రభుత్వ పాఠశాలలో మంత్రులు, ఎమ్మెల్యేల చేతుల మీదుగా ప్రారంభించారు. హైదరాబాద్ జిల్లాలో దాదాపు 15స్కూళ్లలో ప్రారంభించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా 3వేల స్కూళ్లలో.. నగరంలో 40 పాఠశాలల్లో ఈ పథకాన్ని కొనసాగించారు. అయితే, ప్రారంభంలో ఎమ్మెల్యేలు, అక్కడక్కడా కొంతమంది దాతలలు సహాయం చేశారు. ఆ తర్వాత ప్రభుత్వం నిధులు కేటాయించలేదన్న విమర్శలు వినిపించాయి. కొత్త ప్రభుత్వం వచ్చినా ప్రారంభం కాలేదు. ఈ పథకం అమల్లో భాగంగా మొదట్లో విద్యార్థులకు ప్రతిరోజూ ఉదయం ఇడ్లీ, ఉప్మా, కిచిడీ, పొంగలి, వెజిటేబుల్ పులావ్, టమాట బాత్, పూరి ఆలు కుర్మలో ఏదో ఒకటి పెట్టేవారు. తరగతులు ప్రారంభానికి అరగంట ముందు విద్యార్థులకు అందించేవారు. ప్రస్తుతం నగరంలో మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్న మన్నా ట్రస్ట్ ద్వారానే ఈ పథకం కొనసాగింది. నిజానికి ఈ పథకం అమలుతో విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉండేది. సాయంత్రం స్నాక్స్‌కు నిధులు కేటాయించినట్టుగానే అల్పాహారానికి సీఎం రేవంత్‌రెడ్డి నిదులు కేటాయించాలని, పేద విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు చెబుతున్నారు.

గతంలో ఎన్నికల ముందు..

గత ప్రభుత్వం సరిగ్గా సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ ముందు సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేసింది. నిధులు లేకపోవడంతో విద్యాశాఖ అధికారులు అల్పాహారం అందించిన సంస్థకు ఇవ్వలేదన్న ఆరోపణలు ఉన్నాయి. 2023 డిసెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అప్పటివరకు కొనసాగిన బ్రేక్‌ఫాస్ట్ పథకం ఆగిపోయింది. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు బడులపై ప్రత్యేక దృష్టిసారించింది. సర్కారు బడుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటోంది. ముఖ్యంగా అమ్మ ఆదర్శ పాఠశాల పేరిట కోట్ల రూపాయలతో అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. ఇతర అనేక కార్యక్రమాలను చేస్తోంది. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తోంది. కానీ పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని కూడా కొనసాగించాలని కోరుతున్నారు. సర్కారు బడుల్లో చదివే విద్యార్థులు సమయానికి భోజనం చేయకపోవడం, పౌష్టికాహార లోపం, రక్త హీనత సమస్యలు వెంటాడుతున్నాయని పలు సర్వే సంస్థలు వెల్లడిస్తున్నాయి.

ఏడుపాయలలో మంత్రి దామోదర ప్రత్యేక పూజలు

- పట్టువస్త్రాలను సమర్పించిన మంత్రి
- ఏడుపాయల జాతర ఉత్సవాలు ప్రారంభం



నవతెలంగాణ-పాపన్నపేట

రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ ఏడుపాయల వన దుర్గమాత ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఏడుపాయల జాతర మహోత్సవాలు అత్యంత ఘనంగా కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధిగా వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా హాజరై అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో ఏడుపాయల జాతర ఉత్సవాలను మంత్రి దామోదర రాజనర్సింహా ప్రారంభించారు. బుధవారం ఉదయం దుర్గాదేవి ఆలయంలో మంగళ వాయిద్యం, అమ్మవారికి అభిషేకం, సుప్రభాత సేవ విశేష పూజలు నిర్వహించి ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. ఆలయ గర్భాలయంలో అర్చకులు ఆర్. శంకర్ శర్మ, పార్థీవ శర్మ, రాజశేఖర్, మురళీధర్, రాము శర్మ.. అభిషేకం తదితర పూజలు నిర్వహించి, పట్టు వస్త్రాలతో పాటు వివిధ రకాల పూలతో అమ్మవారిని అత్యంత సుందరంగా అలంకరించారు. దుర్గా మాత అమ్మవారికి బంగారు కిరీటం, మెడలో వజ్ర వైడుర్యాలతో తయారుచేసిన ముత్యాలహారం ఇతరత్రా నగలు అమ్మవారికి ధరించారు. గర్భాలయంలో అమ్మవారు బంగారు హారాలతో దగదగలాడుతూ కోటి కాంతుల మధ్య అమ్మవారు భక్త జనావళికి దర్శనమిచ్చారు.

రూ.70 కోట్లతో ఉడాయించిన తాపీ మేస్త్రీ..!

- చిట్టీలు, అధిక వడ్డీ పేరుతో దందా




నవతెలంగాణ - బంజారాహిల్స్

చిట్టీ ఫైనాన్స్, అధిక వడ్డీ పేరుతో జనం నుంచి డబ్బులు కట్టించుకుని రూ.70 కోట్లతో ఓ వ్యక్తి కనిపించకుండా పోయాడు. ఈ ఘటన ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. తెలిసిన వివరాలిలా ఉన్నాయి.. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా గుత్తికి చెందిన పుల్లయ్య 20 ఏండ్లుగా మేస్త్రీగా పనిచేశాడు. హైదరాబాద్‌లోని ఎస్ఆర్ నగర్‌లో నివాసం ఉన్నాడు. పరిసర ప్రాంతాల్లో భవన నిర్మాణ మేస్త్రీగా పరిచయాలు పెరిగాయి. ఆ పరిచయాలతోనే 15 ఏండ్లుగా చిట్టీ ఫైనాన్స్ వ్యాపారాన్ని బీకే గూడ, ఎస్ఆర్ నగర్‌లో నిర్వహించాడు. అధిక వడ్డీ పేరు చెప్పి దాదాపు 300 మందితో చిట్టీలు, ఫైనాన్స్ నడిపినట్టు తెలిసింది. అలా దాదాపు రూ.70 కోట్లతో ఉడాయించినట్టు సమాచారం. బాధితుల నుంచి డబ్బుల కోసం ఒత్తిడి పెరగడంతో పుల్లయ్య ఈనెల చివరి వారంలో చెల్లిస్తానని చెప్పాడు. కానీ, 23వ తేదీనే ఓ క్యాబ్‌లో కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లిపోయినట్టు సమాచారం. చాలామంది పెళ్లిళ్ల వ్యాపారం, విద్యా, వైద్య అవసరాలకు కోసం పుల్లయ్య ఇచ్చే డబ్బుల కోసం ఎదురు చూస్తున్నారు. కాగా పుల్లయ్య ఉడాయించిన విషయం తెలుసుకొని బాధితులు గగ్గోలు పెడుతూ బీకేగూడలోని ఆయన నివాసానికి చేరుకున్నారు. ఎస్ఆర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యారని తెలిసింది. కాగా ఇంతవరకు తమకు ఈ విషయమై ఎటువంటి ఫిర్యాదూ అందలేదని ఎస్ఆర్ నగర్ పోలీసులు చెబుతున్నారు.

వేగంగా గ్రీన్ ఫీల్డ్





రూ.4030 కోట్లతో టెండర్లకు ఆహ్వానం

- రెండు విడతలుగా రోడ్డు నిర్మాణ పనులకు డీపీఆర్‌లు
- 41.50 కి.మీ పొడవున 100 మీటర్ల వెడల్పు రోడ్డు
- రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని హెచ్ఎమ్‌డీఏకు ప్రభుత్వం ఆదేశాలు

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ విస్తీర్ణంలో భాగంగా ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్డుకు సుమారు 50 కి.మీ దూరంలో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డును అనుసంధానం చేసేందుకు రేడియల్ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లాలో ఫోర్త్ సిటీ (ఫ్యూచర్ సిటీ) మీదుగా 100 మీటర్ల విస్తీర్ణంతో గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం డీపీఆర్ సిద్ధం చేసింది. నిర్మాణ పనులకు టెండర్లను సైతం పిలుస్తోంది. ఫోర్త్ సిటీని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి ఈ బాధ్యతలను హైదరాబాద్ గ్రోత్ కారిడర్ డెవలప్‌మెంట్ (హెచ్‌జీసీఎల్)కు అప్పగించింది.

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయప్రతినిధి

రంగారెడ్డి జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ నిర్మాణ పనులు ఇబ్రహీంపట్నం మండలం నుంచి ఆమనగల్ మండలం వరకు 41.50 కి.మీ మేర రోడ్డు నిర్మాణ పనులు జరగనున్నాయి. 100 మీటర్ల విస్తీర్ణంలో ప్రస్తుతం ఆరు లైన్లు, భవిష్యత్‌లో ఎనిమిది లైన్ల రోడ్డు నిర్మాణంతో పాటు, మెట్రో రైలు, 20 మీటర్ల విస్తీర్ణాన్ని పెట్టనుంది. నిర్మాణ పనులకు ప్రభుత్వం రూ.4030 కోట్ల నిధులు కేటాయించింది. ఇందుకు ఈ నెల 28 నుంచి టెండర్లు ఆహ్వానించబోతుంది. మార్చి 21న టెండర్లను ఓపెన్ చేసి ఫైనల్ చేయనుంది. జిల్లాలో 6 మండలాలు 14 గ్రామాల మీదుగా గ్రీన్ ఫీల్డ్ రోడ్డు వెళ్లనుంది. ఇందుకు సుమారు వెయ్యి ఎకరాలు భూ సేకరణ చేపట్టేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయగా.. తొలి విడతలో 20 కి.మీ-449 ఎకరాలు, రెండో విడతలో 21.5 కి.మీ-554.35 ఎకరాల్లో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. మొదటి విడతలో భాగంగా ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, కందుకూరు మండలాల పరిధిలో తొమ్మిది గ్రామాల మీదుగా 20 కి.మీ దూరం చేపట్టనున్న రోడ్డుకు 449.27 ఎకరాల సేకరణకు నోటిఫికేషన్ సహా మార్కింగ్ ప్రక్రియను పూర్తి చేశారు. రెండో విడతలో యాచారం, కడ్తాల్, ఆమనగల్ మండలాల పరిధిలోని ఐదు గ్రామాల పరిధిలో 21.5 కి.మీ చేపట్టనుంది. ఇందుకు 4,725 మంది రైతుల నుంచి 1004.22 ఎకరాలు సేకరించనున్నారు.

ఫ్యూచర్ సిటీ దృష్ట్యా గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనులు వేగం

ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డుకు అనుసంధానం చేసేందుకు రేడియల్ రోడ్ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ ప్రస్తుతం రీజినల్ రింగ్ రోడ్డు పనులు ప్రారంభం కాలేదు. దక్షిణ ప్రాంతం రీజినల్ రింగ్ రోడ్డు చౌటుప్పల్ నుంచి శంకర్‌పల్లి వరకు సుమారు 182 కి.మీ ఉండనుంది. రూట్ మ్యాప్ మార్కింగ్ పూర్తి అయినప్పటికీ భూ సేకరణ చేపట్టాల్సి ఉంది. కానీ గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనుల్లో రాష్ట్ర ప్రభుత్వం వేగం పెంచింది. రీజినల్ రింగ్ రోడ్డు అనుసంధానం చేయడానికి కంటే ముందు 'ఫ్యూచర్ సిటీ, ఫోర్త్ సిటీ, సిల్క్ యూనివర్సిటీ'లను దృష్టిలో పెట్టుకుని గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనుల్లో వేగం పెంచినట్టు అధికారులు తెలుపుతున్నారు. ఇందుకు భూ సేకరణ పనులు పూర్తికానప్పటికీ రోడ్డు నిర్మాణ పనులకు టెండర్లను సైతం పిలిచేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ప్రాజెక్టును వేగవంతంగా పూర్తి చేయగల నిర్మాణ సంస్థలకు మాత్రమే టెండర్ ఇవ్వాలని ప్రభుత్వం హెచ్ఎమ్‌డీఏకు ఆదేశాలు ఇచ్చినట్టు అధికార వర్గాలు తెలుపుతున్నాయి.

మానవ వనరుల అభివృద్ధే కీలకం

- నేపాల్-భారత్ బంధం మరింత బలోపేతం కావాలి : విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి మును మహావర్
- ఎన్ఐఆర్‌డీపీఆర్‌లో నేపాల్ ప్రతినిధులకు శిక్షణ ప్రారంభం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఏ దేశం ముందుకెళ్లాలన్నా మానవ వనరుల అభివృద్ధి కీలకమని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి, ఐఎఫ్ఎస్ అధికారి మును మహావర్ నొక్కి చెప్పారు. నేపాల్-భారత్ బంధం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఎన్ఐఆర్‌డీపీఆర్‌లో పట్టణ పాలనపై నేపాల్ ప్రతినిధుల కోసం అంతర్జాతీయ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇది వచ్చే నెల ఏడో తేదీవరకు అనగా పదిరోజుల పాటు జరుగనున్నది. భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సౌజన్యంతో నేపాల్ నుంచి ఎంపిక చేసిన పట్టణ స్థానిక సంస్థల ప్రతినిధుల్లో ముగ్గురు మేయర్లు, ఇద్దరు పట్టణ/గ్రామీణ పురపాలక సంస్థల అధ్యక్షులు, ఏడుగురు సీనియర్ ప్రభుత్వ అధికారులకు శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ ప్రారంభం సందర్భంగా మును మహావర్ మాట్లాడుతూ.. భారతదేశం-నేపాల్ మధ్య ఉన్న ప్రత్యేక భాగస్వామ్యం మరింత బలపడేలా, పరస్పర సహకారం పెరగాలని ఆకాంక్షించారు. నేపాల్ ప్రతినిధులకు వ్యవసాయం, తోటల సంరక్షణ తదితర రంగాల్లో శిక్షణ అవసరమని నొక్కిచెప్పారు. ఈ శిక్షణ రెండు దేశాలకు ప్రయోజనకరంగా ఉంటుందనీ, పరస్పర అనుభవాలను పంచుకునే అవకాశం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సీపీఆర్‌డీపీ, ఎస్ఎస్‌డీ, ఎన్ఐఆర్‌డీపీఆర్ హెడ్ డాక్టర్ అంజన్ కుమార్ భాంజా మాట్లాడుతూ.. శిక్షణ కార్యక్రమ రూపకల్పన లక్ష్యాలను వివరించారు. ఎన్ఐఆర్‌డీపీఆర్ డైరెక్టర్ జనరల్, డాక్టర్ జి. నరేంద్ర కుమార్, ప్రోత్సాహంతో అంతర్జాతీయ శిక్షణ కార్యక్రమాల నిర్వహిస్తున్నామన్నారు. వ్యవసాయం, తోటల సంరక్షణ, పారిశుధ్య నిర్వహణ, పర్యాటక అభివృద్ధి, స్థానికంగానే నిధుల సమీకరణ, తదితర అంశాలపై తాము నేర్చుకోవాలనే ఉద్దేశంతో ఇక్కడకు వచ్చామని నేపాల్ ప్రతినిధులు తెలిపారు. భాంజా మాట్లాడుతూ.. హైదరాబాద్‌తో పాటు మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లోని పలు నగరాలు, గ్రామాల్లో క్షేత్రస్థాయి పర్యటనలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్ఐఆర్‌డీపీఆర్ రిజిస్ట్రార్, డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ మనోజ్‌కుమార్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

లంగర్‌హౌస్ హుడా చెరువులో దారుణం

- గుర్రపుడెక్క తొలగించడానికి వెళ్లిన కార్మికులిద్దరు మృతి
- మృతులు తండ్రీకొడుకులు




నవతెలంగాణ-మెహదీపట్నం

హైదరాబాద్ లంగర్‌హౌస్ హుడా చెరువులో బుధవారం గుర్రపుడెక్క తొలగించడానికి వెళ్లిన తండ్రీకొడుకులు ప్రమాదవశాత్తు ప్రాణం కోల్పోయారు. పోలీసులు తెలిపిన ప్రకారం.. జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగానికి చెందిన అధికారులు లంగర్‌హౌస్ హుడా చెరువులో గుర్రపు డెక్క తొలగించడానికి ఇద్దరు కాంట్రాక్టు కూలీలను పిలిచారు. వారు చెరువులో గుర్రపుడెక్క తొలగిస్తుండగా ప్రమాదవశాత్తు మునిగిపోయి మృతిచెందారు. వారిని చంద్రయన్‌గుట్టకు చెందిన తండ్రీకొడుకులు కరీం(39), సోహెల్(15)గా గుర్తించారు. మృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఘటన స్థలాన్ని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మయుద్దీన్, జీహెచ్ఎంసీ అధికారులు పరిశీలించారు.

లైఫ్ సైన్సెస్, ఫార్మసూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో విశేష పురోగతి

- ప్రపంచ ఫార్మసీగా, అంతర్జాతీయ స్థాయి ఆస్పత్రులున్న హబ్‌గా హైదరాబాద్‌కు ఖ్యాతి : బయో ఆసియా-2025 సదస్సులో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

లైఫ్ సైన్సెస్, ఫార్మాసూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో మన దేశం విశేష పురోగతి సాధించిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ ముత్యాల నగరంగానే కాకుండా ప్రపంచ ఫార్మసీగా, అంతర్జాతీయ స్థాయి ఆస్పత్రుల హబ్‌గా ఖ్యాతికెక్కిందని కొనియాడారు. 22వ ఎడిషన్ బయో ఆసియా-2025 లాంటి ప్రపంచ సదస్సు హైదరాబాద్‌వేదికగా జరగడం గొప్ప పరిణామం అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో గల మాదాపూర్ హెచ్ఐసీసీలో బయో ఆసియా-2025 సదస్సు ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడారు. డ్రగ్స్, ఫార్మాసూటికల్స్ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానానికి ఎదిగిందని చెప్పారు. ప్రపంచ అవసరాల్లో 60 శాతానికి పైగా వ్యాక్సిన్లు, 20 శాతం జెనరిక్ మందులను భారత్ నుంచే సరఫరా చేస్తున్నామని గర్వంగా చెప్పారు. పదేండ్లలో మన దేశం నుంచి ఫార్మా ఉత్పత్తుల ఎగుమతుల విలువ దాదాపు రెట్టింపు అయిందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనపై కేంద్ర ప్రభుత్వం పెద్దమొత్తంలో పెట్టుబబడులు పెడుతున్న కారణంగానే ఈ మార్పులు సాధ్యం అయ్యాయని చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ఐదో స్థానంలో ఉందనీ, భవిష్యత్తులో మూడో స్థానానికి ఎగబాకుతుందనే విశ్వాసం తమకుందని అన్నారు. 2014లో ఒక్క మొబైల్‌ఫోన్ కూడా ఎగుమతి చేయలేని పరిస్థితినుంచి.. ఇప్పుడు రూ.1.28 లక్షల కోట్ల విలువైన మొబైల్‌ఫోన్లను ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నామని వివరించారు. 2030 నాటికి 7 ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 18 వేల ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి ఎదుగుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదంతా కేంద్ర ప్రభుత్వం అనేక రంగాల్లో తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణల కారణంగానే సాధ్యమవుతున్నదన్నారు. జీఎస్టీ అమలులో అన్ని రంగాల పరిశ్రమలు లబ్ధి పొందాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ చర్యల ఫలితంగా భారత్‌లో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని పలు అంతర్జాతీయ సంస్థలు తమ నివేదికల్లో పేర్కొన్నాయని ప్రస్తావించారు. హైదరాబాద్ నగరం 'బల్క్ డ్రగ్ క్యాపిటల్', 'వ్యాక్సిన్ క్యాపిటల్'గా పురోగతి సాధించిందనీ, అలాగే ఐటీ ఎగుమతుల్లో లీడర్‌గా నిలిచిందని కొనియాడారు. 2024లో భాగ్యనగరంలోని సాఫ్ట్‌వేర్ కంపెనీల ద్వారా రూ.1.2 లక్షల కోట్ల ఐటీ సేవలు ఎగుమతులు జరిగాయని వివరించారు. దేశంలోని ఫార్మా ఆదాయంలో 35 శాతం, బల్క్ డ్రగ్స్‌లో 40 శాతం ఆదాయం హైదరాబాద్ నుంచే లభిస్తున్నదని చెప్పారు. 800 ఫార్మా, బయోటెక్, మెడిటెక్ కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయనీ, హైదరాబాద్‌లో ఐఐటీ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసూటికల్స్ ఎడ్యుకేషన్, రీసెర్చ్ (నైపర్), సీసీఎంబీ, ఐఎస్‌బీ, నల్సార్, డీఆర్‌డీవో వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుంచి నైపుణ్యమున్న యువకులు ఆయా రంగాల్లో సత్తాచాటేందుకు సిద్ధంగా ఉన్నారని వివరించారు. 2047 నాటికి 500 బిలియన్ డాలర్ల లైఫ్ సైన్సెస్ ఎకానమీ దిశగా అడుగులు వేసే అవకాశాలు హైదరాబాద్‌లో మెండుగా ఉన్నాయని తెలిపారు. గ్లోబల్ హెల్త్‌కేర్ రంగాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ పెట్టుబడిదారులు, ఇన్నోవేటర్లు, శాస్త్రవేత్తలు భారత్‌తో కలిసి పనిచేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో వినూత్నమైన ఆవిష్కర్తలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహుమతులు అందజేశారు.

పట్టం కట్టేదెవరికి?

(మొదటిపేజీ తరువాయి)

90 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఓటర్ల చూపు ఎవరి వైపు ఉందో గురువారం తేలనుంది. ఓటర్లుగా ఉన్నవారు ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వచ్చేనెల మూడో తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఆరోజు అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. ఎక్కువ మంది అభ్యర్థులు పోటీలో ఉండడంతో గెలుపు ఎవరిని వరిస్తుందనే దానిపై ఉత్కంఠ నెలకొంది. ఎవరికి అనుకూలంగా ఉండే ఉపాధ్యాయులు వారి అభ్యర్థి గెలుస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇంకోవైపు ప్రచారం ముగియక ముందునుంచే కొందరు అభ్యర్థులు ప్రలోభాలతో గట్టెక్కాలని ఆశలు పెట్టుకున్నారు. డబ్బు, తాయిలాలతో ఉపాధ్యాయులకు గాలం వేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఓటరుకు రూ.500 నుంచి రూ.ఐదు వేల వరకు డబ్బులు పంచుతున్నారు. ఏకంగా గూగుల్ పే, ఫోన్ పే ద్వారా ఓటర్లకు పంపిస్తున్నారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులకు కాలసెంటర్ల ద్వారా ఫోన్ చేయించి ఓట్లడుగుతున్నారు. ప్రలోభాలు, తాయిలాలు, డబ్బు ద్వారా గెలవాలనే అభ్యర్థులకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కొన్ని ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు పిలుపునిచ్చాయి. అయితే ఓటర్లు ఎవరికి పట్టం కడతారో వచ్చేనెల మూడో తేదీ వరకు వేచిచూడాల్సిందే. డబ్బుకు అమ్ముడు పోయి ఆ గట్టునుండి ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని తాకటుట పెడతారో... ప్రలోభాలకు లోనుకాకుండా ఈ గట్టునుండి ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడతారో తేలనుంది.

బీజేపీ అభ్యర్థులపై వ్యతిరేకత

ఉమ్మడి రంగారెడ్డి-మహబూబ్‌నగర్-హైదరాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసి ఏవీఎన్ రెడ్డి ఎమ్మెల్సీగా గెలుపొందారు. కానీ శాసనమండలిలో ప్రభుత్వ విద్యారంగం బలోపేతం, ఉపాధ్యాయుల సమస్యలపై సరిగ్గా ప్రస్తావించడం లేదన్న విమర్శ ఉన్నది. ముఖ్యంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)కు బీజేపీ వ్యతిరేకం. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చినా పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్) పునరుద్ధరణ గురించి మాట్లాడ్డం లేదు. ఇంకోవైపు సీపీఎస్ స్థానంలో ఏకీకృత పెన్షన్ స్కీం (యూపీఎస్)ను అమలు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ నిర్ణయంపై ఉపాధ్యాయ, అధ్యాపకుల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నది. దీంతో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులపై తీవ్ర వ్యతిరేకత ఉన్నది. ఇంకోవైపు మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కొమరయ్య పోటీ చేస్తున్నారు. హైదరాబాద్‌లో పోటీ చేసిన కార్పొరేట్ విద్యాసంస్థల అధినేత ఏవీఎన్ రెడ్డిని గెలిపించి తప్పుచేశామనే భావనలో ఉపాధ్యాయులు, అధ్యాపకులున్నారు. మల్క కొమరయ్యకు ఓటు వేసే ప్రసక్తే లేదని ప్రభుత్వ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు చెప్తున్నారు. ఎందుకంటే ప్రభుత్వ విద్యారంగం పరిరక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమం వారికి పట్టదు. కాబట్టి తమ ఓట్లు కార్పొరేట్ వ్యక్తులకు ఎందుకు వేయాలని ఎక్కువ మంది ఉపాధ్యాయులు, అధ్యాపకులు అభిప్రాయపడుతున్నారు. వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేశారు. కానీ బీజేపీ వ్యతిరేకత ఆయనపై ప్రభావం చూపే అవకాశమున్నది. ఈ ఎన్నికల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు ప్రతికూల ప్రభావం చూపుతున్నది.

నల్లగొండలో నర్సిరెడ్డి ముందంజ

వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి పోటీ చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. ఈ ఆరేండ్లలో ఆయన ఉపాధ్యాయుల పక్షాన నిలబడ్డారు. శాసనమండలిలో ఉపాధ్యాయుల గొంతుకగా పనిచేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడేందుకు కృషి చేశారు. ఉపాధ్యాయులు, విద్యారంగంలోని అనేక సమస్యల పరిష్కారానికి చొరవ చూపారు. అందులో భాగంగానే ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు జరిగాయి. అధికారంలో ఏ పార్టీ ఉన్నా కండువా కప్పుకోకుండా నికరంగా నిలబడ్డారు. అవకాశవాద రాజకీయాలకు పాల్పడలేదు.

ఉపాధ్యాయుల హక్కులు, సంక్షేమం కోసమే అండగా నిలబడ్డారు. ఈ ఆరేండ్లలో ఆయనకు వచ్చిన నియోజకవర్గ అభివృద్ధి నిధులు (సీడీపీ) వంద శాతం ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల అభివృద్ధికే ఖర్చు చేశారు. ఇవన్నీ ఉపాధ్యాయులు, అధ్యాపకులు చేశారు. ఆయన పనితనాన్ని గమనించారు. అందుకే ఆయన ఈ ఎన్నికల్లో అందరి అభ్యర్థుల కన్నా ముందంజలో ఉన్నారు. అయితే ఈ నియోజకవర్గంలో నర్సిరెడ్డి, పీఆర్టీయూటీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డి, జాక్టో ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్, పీఆర్టీయూ తెలంగాణ ఎమ్మెల్సీ అభ్యర్థి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి మధ్య ప్రధాన పోటీ ఉన్నదని ఉపాధ్యాయులు అంచనా వేస్తున్నారు. విజయావకాశాలు మాత్రం నర్సిరెడ్డికే ఉంటాయని భావిస్తున్నారు. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అశోక్ కుమార్ బరిలో ఉన్నారు. ఆయనకు ఉపాధ్యాయులు, అధ్యాపకుల నుంచి ఆదరణ పెరిగింది. ఈ నియోజకవర్గంలో ప్రధానంగా అశోక్‌కుమార్, పీఆర్టీయూటీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి, టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఎమ్మెల్సీ అభ్యర్థి తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి, బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య మధ్య పోటీ ఉన్నది. ఇదే నియోజకవర్గం పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్‌రెడ్డి, బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి, ఎస్టీటీయూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సంకినేని మధుసూదన్‌రావు, స్వతంత్ర అభ్యర్థులుగా ప్రసన్న హరికృష్ణ, బండారి రాజ్‌కుమార్ మధ్య ప్రధాన పోటీ ఉన్నట్టు తెలిసింది. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి విజయావకాశాలు ఎక్కువగా ఉన్నట్టు పట్టభద్రులు ఆయన వైపు మొగ్గు చూపుతున్నట్టు సమాచారం. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం ఎవరిని వరిస్తుందో వేచిచూడాల్సిందే.

సర్వం సిద్ధం

ఓటు హక్కు వినియోగానికి గుర్తింపు కార్డు తప్పనిసరి



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు అన్నీ సిద్ధం చేసినట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్ర సమీపంలోని ఆర్జాలబావి పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని బుధవారం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఎన్నికల సామగ్రి పంపిణీని పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడారు. అనంతరం మీడియా ప్రతినిధులతో కలెక్టర్ మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేశామన్నారు. గురువారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ఉంటుందన్నారు. నల్లగొండ జిల్లాతో పాటు తక్కిన 11 జిల్లాల ఎన్నికల అధికారులతో ఎప్పటికప్పుడూ సమన్వయం చేసుకుంటూ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల్లో 752 మంది సిబ్బంది సేవలను వినియోగించుకుంటున్నామని, ప్రతి పోలింగ్ కేంద్రానికీ మైక్రో అబ్జర్వర్, సెక్టోరల్ ఆఫీసర్‌ను నియమించామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులతో కూడిన బృందాలను పోలింగ్ కేంద్రాల్లో నియమించామన్నారు.

సిబ్బంది అందరికీ రెండు విడతలుగా శిక్షణ ఇవ్వడం జరిగిందని, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలూ కల్పించామని తెలిపారు. ఓఆర్ఎస్ పాకెట్లు, ప్రథమ చికిత్స, మందులు అందుబాటులో ఉంచామన్నారు. అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ప్రాధాన్యత ఓటుపై అవగాహన కల్పించామని తెలిపారు. ఓటర్లు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతించిన 12 గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకదాన్ని చూపించి ఓటు వేయొచ్చని చెప్పారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 19 మంది పోటీలో ఉన్నారని తెలిపారు. నల్లగొండ జిల్లాలో 37 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు.

618 మంది పోలీసులతో భద్రతా చర్యలు

నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 37 పోలింగ్ కేంద్రాలు ఉండగా, అందులో 5 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామని, ఈ కేంద్రాలపై మరింత దృష్టి సారిస్తున్నట్టు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. 13 రూటులను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రూట్ మొబైల్ ఆర్మ్ పార్టీలను నియమించామన్నారు. ఇతర జిల్లాల పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటున్నామని, ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద సెంట్రల్ పోలీస్ ఫోర్స్‌తోపాటు ఏఆర్ పోలీసులను ఏర్పాటు చేశామని, మొత్తం 618 మంది పోలీసుల సేవలను ఎమ్మెల్సీ ఎన్నికల్లో వినియోగించుకోనున్నట్టు వెల్లడించారు. ఈ సమావేశంలో నల్లగొండ అదనపు కలెక్టర్, ఎమ్మెల్సీ ఎన్నికల ఏఆర్ఓ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్‌చార్జి డీఆర్ఓ, నల్లగొండ ఆర్డీఓ వై.అశోక్‌రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పండుగవేళ విషాదం

- రెండేండ్ల కుమార్తెతో తల్లి ఆత్మహత్యాయత్నం
- చిన్నారి మృతి.. కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న తల్లి



నవతెలంగాణ-జనగామ

కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తిచెందిన ఓ మహిళ తన రెండేండ్ల కుమార్తెతో బావిలో దూకి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన జనగామ జిల్లా జనగామ మండలంలోని గానుగుపహాడ్‌లో బుధవారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గానుగుపహాడ్‌కు చెందిన ఆకుల సంపత్, ఆకుల గౌరీప్రియ (28)తో మూడేండ్ల క్రితం వివాహం జరిగింది. వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. కాగా, గౌరీప్రియకు, ఆమె భర్తకు మధ్య వారం రోజులుగా కుటుంబ సమస్యలపై గొడవలు జరుగుతున్నాయి. దాంతో జీవితంపై విరక్తి చెందిన గౌరీప్రియ తన రెండేళ్ల కుమార్తె ప్రగతి (2)తో గ్రామంలోని బావిలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గమనించిన స్థానికులు వెంటనే వారిని బయటకు తీసేందుకు యత్నించగా అప్పటికే ఆ చిన్నారి నీటిని మింగి ఊపిరి ఆడక మృతిచెందింది. కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న గౌరీలక్ష్మిని స్థానికులు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతుంది. మహాశివరాత్రి పర్వదినం వేళ ఈ సంఘటన చోటు చేసుకోవడంతో గ్రామంలో విషాదం అలుముకుంది.

నియామక పత్రాన్ని అందుకున్న కార్పొరేటర్ సుజాత నాయక్



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు బుధవారం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్‌లో మేయర్ గద్వాల విజయలక్ష్మి చేతుల మీదుగా సుజాత నాయక్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తన ఎదుగులలో తోడ్పాటునందించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తోటి స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్స్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

'ఐఎస్‌సదన్'ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్



నవతెలంగాణ-చంపాపేట్

యాకుత్‌పురా నియోజకవర్గంలోని ఐఎస్‌సదన్ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్ అన్నారు. ఐఎస్‌సదన్ డివిజన్లోని గవర్నమెంట్ ప్రెస్ కాలనీ అభివృద్ధి పనులపై యాకుత్‌పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ బుధవారం భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి, కమిటీ సభ్యులతో కలిసి చర్చించారు. తర్వాత డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు దేవేందర్, విజయ్ కుమార్, జితేందర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, సురేందర్ రెడ్డి, రమాదేవి, అమృత, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్కులు అందజేత



నవతెలంగాణ- బడంగ్‌పేట్

జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ వారి సహకారంతో విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్కులను అందెల శ్రీరాములు యాదవ్ చేతుల మీదుగా అందజేశారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీర కర్ణ రెడ్డిల ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు మహేశ్వరం నియోజకవర్గం నాదర్‌గుల్ గ్రామంలోని బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ జస్టిస్ కొండ మాధవ రెడ్డి ఫౌండేషన్ సహకారంతో పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కార్పొరేషన్‌లోని ప్రభుత్వ పాఠశాలలో, సరస్వతి శిశు మందిర్‌లో గత సంవత్సరం పదవ తరగతిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ చెక్కులను అందజేసినట్టు తెలిపారు. విద్యార్థులు మునుముందు ఉన్నత చదువులు చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించుకునేలా లక్ష్యం పెట్టుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ పేరుతో కొండ విశ్వేశ్వర్ రెడ్డి పార్లమెంట్ పరిధిలో అన్ని నియోజకవర్గాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకు పల్లి వెంకట్ రెడ్డి, బడంగ్‌పేట్ మాజీ సర్పంచ్, రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు నడికుడ యాదగిరి, మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్ర సేన, దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, సహకార బ్యాంకు మాజీ చైర్మెన్ పెత్తుల పుల్లారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు ఏనుగు రాంరెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, రేసు నరసింహారెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, తోట అరేందర్ రెడ్డి, శశివర్ధన్ రెడ్డి లక్ష్మీనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ బహిరంగ సభను జయప్రదం చేయండి

రైతు సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం మాధవరెడ్డి



నవతెలంగాణ-తుర్కయంజాల్

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆవిర్భవించి.. 100 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్టు ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 28న తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి బ్రాహ్మణపల్లిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు రైతు సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం మాధవరెడ్డి తెలిపారు. ఈ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు, సహా రాష్ట్ర నాయకులు పల్లా వెంకటరెడ్డి, పశ్య పద్మ, ఆందోజు రవీంద్రచారి, సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి తదితరులు హాజరవుతున్నట్లు వివరించారు. ఈ బహిరంగ సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాధవరెడ్డి కోరారు.

పూర్తికాని రిజర్వాయర్లను ప్రారంభించిన సీఎం



ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

నిర్మాణ పనులు పూర్తి చేయకుండానే రిజర్వాయర్లను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రజలు తాగునీరు రావడం లేదని సబితా ఇంద్రారెడ్డితో మొరపెట్టుకోవడంతో అసలు విషయం బయటకు వచ్చింది. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ నాలుగు రోజులకు ఒకసారి తాగునీరు వస్తుందని పలు కాలనీల ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్ననే కదా సీఎం రేవంత్ రెడ్డి రిజర్వాయర్లను ప్రారంభం చేశారని గుర్తుచేశారు. ఈ విషయంపై అధికారులను నిలదీయగా అసలు విషయం బయటకు వచ్చిందని వెల్లడించారు. మాజీ సీఎం కేసీఆర్ కృషితో మహేశ్వరం నియోజకవర్గంలోని బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్‌పల్లి మున్సిపాలిటీ తుక్కుగూడ మున్సిపాలిటీలకు మిషన్ భగీరథ పథకంలో రూ.313 కోట్ల నిధులను కేవలం తాగునీటీ కోసం మాత్రమే కేటాయించడం జరిగిందని గుర్తుచేశారు. మాజీ సీఎం కేసీఆర్ కృషితో ఈ రిజర్వాయర్లను నిర్మాణం చేయడం జరిగిందని, ఎన్నికల షెడ్యూల్ రావడంతో ఈ ప్రభుత్వం అన్ని నిర్మాణ పనులను ఆపివేసిందని మండిపడ్డారు. రాబోయే వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చడానికి ముందు చూపుతోనే ఎత్తైన కొండపైన ఈ రిజర్వాయర్‌ను, జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న తూర్ కాలనీలో రిజర్వాయర్ నిర్మాణం చేయడం జరిగిందని, ఇది పూర్తి కాకుండాగానే సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా నిర్మాణ పనులు పూర్తిచేసి.. ప్రజల దాహార్తి తీర్చాలని కోరారు. కనీసం రెండు రోజులకైనా ఒక్కసారి తాగునీటిని అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ బి.వెంకట్రామ్, మాజీ చైర్మెన్ అబ్దుల్లా బిన్ సాది, వైస్ చైర్మెన్ యూసఫ్ పటేల్, మాజీ ప్రజాప్రతినిధులు, కో ఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణారెడ్డి, పల్లపు శంకర్ షేక్ అఫ్జల్, యాహియా, దస్తగిర్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ అహమద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గులతో విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన



నవతెలంగాణ-కొత్తపేట

సైన్స్ దినోత్సవం సందర్భంగా కొత్తపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇందులో అవయవాలకు సంబంధించిన చిత్రాలను విద్యార్థులు ముగ్గుల రూపంలో చిత్రీకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ పోటీలలో గెలుపొందిన ఈ నెల 28వ తేదీన 2 2025 రోజున బహుమతులు ప్రధానోత్సవం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైన్స్‌కు సంబంధించిన ఉపాధ్యాయులు ఉమారాణి, శ్రీలత, రాణి, జ్యోతి, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నవతెలంగాణ- హయత్‌నగర్

వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పలు ప్రాంతాల్లో విద్యుత్ మరమ్మతుల కారణంగా నేడు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని సరూర్నగర్ విద్యుత్ డీఈ రామకృష్ణ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 11 కెవి న్యూ నాగోల్ ఫీడర్..న్యూ నాగోల్, నాగోల్ ఎక్స్ రోడ్, నాగోల్ మెయిన్ రోడ్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు, 11 కెవి పోస్ట్ ఆఫీస్ ఫీడర్.. వీటి కాలనీ, సరూర్నగర్ ఏరియా, లింగోజీగూడ, ఓల్డ్ సరూర్నగర్, బాలాజీ కాలనీ, కామేశ్వర కాలనీ, శ్రీనివాస్ కాలనీ పరిసర ప్రాంతాల్లో, 11కేవి హనుమాన్ నగర్ ఫీడర్.. హనుమాన్ నగర్, విద్యుత్ నగర్, వికాస్ నగర్ పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2గంటల నుండి 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని విద్యుత్ అధికారులు తెలిపారు.

విద్యార్థులలో పఠనాభ్యాసం పెంపొందించడమే లక్ష్యం

ఆర్చ్ ఫౌండేషన్ డైరెక్టర్ నిషాంత్



నవతెలంగాణ-చంపాపేట్

ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులలో పఠనాభ్యాసం పెంపొందిచడమే ఆర్చ్ ఫౌండేషన్ లక్ష్యమని ఆ ఫౌండేషన్ డైరెక్టర్ నిషాంత్ అన్నారు. బుధవారం చంపాపేటలోని కిన్నెర గ్రాండ్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆర్చ్ ఫౌండేషన్, ఐఎఫ్ఎఫ్ ప్రతినిధుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. గత రెండు సంవత్సరాలుగా ఆర్చ్ షౌండేషన్, ఐఎఫ్ఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులలో నిరంతర పాఠ్యాంశాల పఠనం, అభ్యసనం పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టడంతో పాటు మోటివేషన్, స్టడీ మెటీరియల్ అందచేయడం జరిగుతుందని స్పష్టం చేశారు. విద్యార్థులకు పాఠ్యాంశాలపై మంచి పట్టు ఉంటే వారికి కమ్యూనిటీ స్కిల్స్ పెరిగి భవిషత్తులో ఆత్మస్థైర్యంతో ఉన్నత శిఖరాలకు చేరుతారని అన్నారు. ఆ దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. అనంతరం నలభై మంది విద్యార్థులకు, ప్రతినిధులకు ఆయన చేతుల మీదుగా మెమెుంటోలు, ప్రశంసాపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్చ్ ఫౌండేషన్ సీఈఓ సోంకీషా, కోఆర్డినేటర్ నివేదిత, ఐఎఫ్ఎఫ్ ప్రతినిధులు మురుగన్, శ్రీనివాస్, కార్తీక్ పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జైహింద్ పార్కును ప్రారంభించాలని ధర్నా



నవతెలంగాణ-హయత్ నగర్

గత ప్రభుత్వ హయాంలో ఎల్బీనగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కృషితో హయత్ నగర్ డివిజన్‌లో సుమారు నాలుగువేల గజాల్లో హెచ్ఎండీఏ నిధులు రెండు కోట్ల రూపాయలతో కమర్షియల్ ట్యాక్స్ కాలనీలో ప్రజల అవసరాలకు అనుగుణంగా జైహింద్ పార్కును నిర్మించారన్న సంగతి అందరికీ తెలిసిందే. అయినా ఈ పార్కు ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు. హయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తిరుమల రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కాలనీవాసులతో కలిసి పార్కును ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ పార్కు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత ఇంచార్జి మంత్రి సమయం ఇవ్వకపోవడం, సిటీఓ కాలనీ, గ్రీన్‌వుడ్ కాలనీ, బ్లడ్ బ్యాంక్ కాలనీ, వాసవి కాలనీల ప్రజలకి అత్యంత ప్రాథమిక సమస్యగా డ్రైనేజీ సదుపాయం లేక నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యకం చేశారు. ఈ ధర్నాలో వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గిరిధర్, జగదీష్ రెడ్డి, దామోదర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, క్రిష్ణ రెడ్డి, ప్రమోద్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, గ్రీన్ ఉడ్ కాలనీ నుంచి గణేష్ రెడ్డి, కృష్ణ రెడ్డి, రవీందర్ రెడ్డి, శివ నాగేశ్వర్ రావు, డివిజన్ అధ్యక్షులు చెన్నగౌని శ్రీధర్ గౌడ్, సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్, గుడాల మల్లేష్ , మహిళా సీనియర్ నాయకురాలు సింగిరెడ్డి మల్లేశ్వరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహా శివరాత్రి ఉత్సవాలు



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి, ఆమె తనయుడు యువ నాయకులు పట్లోళ్ల కౌశిక్ రెడ్డిలు మహేశ్వరం నియోజవర్గం పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్‌గూడలో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన 'ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహెూత్సవం' లో పాల్గొన్నారు. తర్వాత ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చంపాపేట్



శివరాత్రి సందర్భంగా చంపాపేట్ డివిజన్ పరిధిలోని దుర్గా నగర్ కాలనీలో ఉన్న పురాతన శివాలయాన్ని ప్రజలు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మెన్ మద్ది కర్ణాకర్ రెడ్డి, చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్, ఎమ్ము భాష బీరప్ప భాస్కరరావు, గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అనాజీపూర్ గ్రామ పరిధిలోని శివాలయంలో శివలింగాభిషేకం, శివ పార్వతుల కళ్యాణం, మహా గణపతి హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి లాస్య రెడ్డి దంపతులు, కుటుంబం సభ్యులు పాల్గొని మహాదేవుని ఆశీస్సులు పొందారు. అనంతరం



చిలుక మధుసూదన్ రెడ్డి మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.

నవతెలంగాణ - చంపాపేట్



మహా శివరాత్రి సందర్భంగా ఐఎస్ సదన్ మెయిన్ రోడ్ వద్ద ఉన్న శివాలయంలో కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి, భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డిలు ప్రత్యేక పూజలు చేశారు.

నవతెలంగాణ-బడంగ్ పేట్




మహా శివరాత్రి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ శివాలయం, బడంగ్ పేట్ కాశిబుగ్గ దేవాలయాలను కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత, మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డిలు సందర్శించారు. అనంతరం అల్మాస్‌గూడ పరిధి వినాయక హిల్స్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి వారి విగ్రహప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు.

నవతెలంగాణ-హయత్ నగర్



మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వీరన్నగుట్టలో ఉన్న శ్రీ భద్రకాళి రామలింగేశ్వర స్వామి శివాలయ క్షేత్రాన్ని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సందర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్ కొప్పుల విటల్ రెడ్డి, యువ నేత జక్కిడి రఘువీరా రెడ్డి ఉన్నారు.

డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి మహా



శివరాత్రి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని వివిధ ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు.



మహా శివ రాత్రి సందర్భంగా సహారా ఎస్టేట్స్‌లో ఉన్న శివాలయాన్ని దర్శించుకున్న మాజీ పీసీసీ కార్యదర్శి ముద్దగౌని రాం మోహన్ గౌడ్.

నవతెలంగాణ -నాగోల్



మహా శివరాత్రి సందర్భగా నాగోల్‌లోని ఉప్పల నివాసంలో శివుడికి టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.

నవతెలంగాణ-చంపాపేట్



కర్మన్‌ఘాట్ ఓల్డ్ విలేజ్‌లో భవాని సమేత నాగలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసిన వంగా మధుసూదన్ రెడ్డి..

నవతెలంగాణ -ఎల్బీనగర్



మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట, తుక్కుగూడ, మహేశ్వరం మండలాల్లోని ప్రముఖ శివాలయాల్లో బుధవారం కాంగ్రెస్ నేత, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, మహేశ్వరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ప్రత్యేక పూజలు



చేశారు. ఈ కార్యక్రమంలో పాండు రంగారెడ్డి, కృష్ణా నాయక్, బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, జంగారెడ్డి, రాజునాయక్, పాండు రంగారెడ్డి, ఎస్సీ సెల్ నరసింహ, ప్రభాకర్ రెడ్డి, ఇజ్రయెల్, మురళీధర్ రెడ్డి, శివ, అందుగుల సత్యనారాయణ, జగన్, రఘువేందర్ రెడ్డి, వెంకటేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కృషి, పట్టుదలతో చదువుకోవాలి

- మల్లాపూర్ లార్డ్స్ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు
- విద్యా సంస్థల చైర్మెన్ సిద్దాల బీరప్ప



నవతెలంగాణ- బడంగ్‌పేట్

ఈ పోటీ ప్రపంచంలో కృషి, పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని లార్డ్స్ విద్యా సంస్థల చైర్మెన్ సిద్దాల బీరప్ప విద్యార్థులకు సూచించారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మల్లాపూర్ గ్రామంలోని లార్డ్స్ గ్రూప్ ఉన్నత పాఠశాలలో RYTHM 2025 వార్షికోత్సవాన్ని లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం చైర్మెన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మెన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రముఖ ఆర్‌సిఐ/ డిఆర్‌డిఓ శాస్త్రవేత్త బి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏకాగ్రత కోల్పోకుండా అన్ని కష్టాలను ఎదుర్కొంటూ తమ అపజయాలను మెట్లుగా మార్చుకుంటూ విజయ శిఖరాలకు చేరుకోవాలని కొన్ని ఉత్తమమైన ఉదాహరణలతో పిల్లలకు సూచించారు. తర్వాత మాజీ కౌన్సిలర్ దండు గణేష్ మాట్లాడుతూ లార్డ్స్ విద్యాసంస్థ 20 సంవత్సరాలలో ఎంతోమంది విద్యార్థులను ఉత్తమమైన భావి భారత పౌరులుగా తీర్చిదిద్దారని కొనియాడారు.

స్కూల్ చైర్మెన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ తల్లిదండ్రులకు లార్డ్స్ యాజమాన్యంపై ఉన్న అమితమైన నమ్మకం, వారి ప్రోత్సాహంతో అధ్యాపక బృంద అహర్నిశల కృషి, విద్యార్థుల కృషి, పట్టుదల మా ఈ విజయానికి కారణాలన్నారు. లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వైస్ చైర్మెన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ లార్డ్ స్కూల్లో విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించి ముందు వరుసలో ఉంటామని తెలిపారు. లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్స్ శ్రీలత మాట్లాడుతూ విద్య అనేది నిరంతరమై ప్రక్రియ అని అన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి. ఈ కార్యక్రమంలో యువ నాయకులు బొర్ర మాధవ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం మీడియా కన్వీనర్ సాంబశివ, లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డిన్ సతీష్ కుమార్, మల్లాపూర్ బ్రాంచ్ ప్రిన్సిపల్ కొండలరావు, లార్డ్స్ బ్రాంచెస్ ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
నమ్మదగిన తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
గురువారం | ఫిబ్రవరి 27, 2025 | www.navatelangana.com

ఘనంగా మాజీ మేయర్ అమర్‌సింగ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ కార్పొరేషన్ మాజీ మేయర్ అమర్ సింగ్ పుట్టిన రోజు వేడుకలు బుధవారం ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ పుట్టిన రోజు వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ లతో పాటు మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకుల అధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ - జవహర్ నగర్

సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా 33/11 కేవీ బాలాజీ నగర్ సబ్ స్టేషన్ నుండి వెలువడే 11కేవీ సాయి బాబా ఫీడర్, 11 కేవీ లక్ష్మి నర్సింహా ఫీడర్ ఇంటర్ లింక్ లైన్ కారణంగా గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని బాలాజీ నగర్ ఏఈ సాంబశివ రావు ఒక ప్రకటనలో తెలిపారు. 11 కేవీ సాయి బాబా ఫీడర్‌లో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు బాలాజీ నగర్ మెయిన్ రోడ్డు, మోహన్ రావు కాలనీ, ఆనంద్ నగర్ కాలనీ, మార్కెట్ రోడ్డు, శాంతి నగర్, ముత్తు స్వామి కాలనీ, వెంకటేశ్వర కాలనీ, చంద్రగిరి కాలనీ, ఫైరింగ్ రేంజ్ సిటిజన్ కాలనీ, 11కేవీ లక్ష్మి నర్సింహా ఫీడర్‌లో మధ్యాహ్నం 12 గంటల నుండి 1 గంటల వరకు చెన్నాపూర్, బీరప్ప గడ్డ, ఆదర్శ నగర్, సింగిల్ బెడ్ రూమ్ హౌసెస్, రేణుకా నగర్, వికలంగుల కాలనీ, లక్ష్మి నర్సింహా గుట్ట, ముత్తు స్వామి కాలనీ, సిటిజెన్స్ కాలనీ, సుష్మితా నగర్, సాయి బాబా టెంపుల్ రోడ్, మూడు గూళ్ళు, చిలుకల బిల్డింగ్, అయ్యప్ప స్వామి టెంపుల్ రోడ్డులలో విద్యుత్ నిలిపివేస్తామని వినియోగదారులు సహకరించాలని కోరారు.

కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



● ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

కాలనీల్లోని సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. బుధవారం కాప్రా డివిజన్ పరిధిలోని శ్రీ సాయి ఎంక్లేవ్‌లో ఆయన పర్యటించారు. అక్కడ నెలకొన్న సమస్యలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బైరీ నవీన్ గౌడ్, బద్రుద్దున్, మల్లారెడ్డి, గణేష్, కాశీ నాథ్, కాలనీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, కిరణ్, రమేశ్, సుధీర్, రవికాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మేము సైతం వ్యాస సంకలనం పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ సౌత్ కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్లో మేము సైతం వ్యాస సంకలనం పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. స్ఫూర్తి గ్రూపులోని 25 మంది తమ 33 వ్యాసాలను రాశారు. దానిలో దివంగత నేత కేకే ప్రసాద్ బాబు అనుబంధం చోటు చేసుకున్నది. ఈ సమావేశానికి హాజరై అతిథులను యువ నాయకుడు గిరీష్ వేదిక మీదకి ఆహ్వానించారు. ముందుగా స్ఫూర్తి గ్రూపు దివంగత నాయకులు కేకే ప్రసాద్ బాబు చిత్రపటానికి తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యాదగిరిరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూపు వివిధ విభాగాలుగా పనిచేస్తుందన్నారు. డాక్టర్ ఏఎస్‌రావు పై చిత్ర నిర్మాణం ఏఎస్ రావు విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్మించిందన్నారు. రచయిత పద్మావతి పుస్తక పరిచయం అద్భుతంగా చేశారు. 24 మంది రచయితలు రాసిన రచనలను దానిలోని లోతైన విషయాలను వివరించారు. సౌత్ కమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాఘవ రెడ్డి మాట్లాడుతూ స్ఫూర్తి గ్రూపు చేసే కార్యకలాపాలు చాలా బాగున్నాయన్నారు. ప్రజలకు మేలు చేసే



విధంగా వాళ్ల పనిచేస్తున్నారని తెలిపారు.తాను కూడా న్యాయం కోసం నిలబడే వ్యక్తిగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్ కాశీం మేము సైత వ్యాస సంకలనం పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షర పరిణామ క్రమం, అక్షరం రూపొందించిన విధానం అద్భుతంగా వివరించారు. వివిధ దశల్లో అది పరిణామం చెందిన తీరును వివరిస్తూ వేమన నుండి నేటి శ్రీ శ్రీ వరకు గురజాడ, కందుకూరి వీరేశలింగం లాంటి రచన కాలాన్ని దాంట్లో వచ్చిన మార్పులను వివరించారు. మేము సైతం వ్యాస సంకలనం టైటిల్ చాలా బాగుందన్నారు. అందులోని అంశాలు నేటి పరిస్థితులకు చాలా అత్యవసరమని చెప్పారు. ప్రజల పక్షాన నేటి సామాజిక పరిస్థితులకు పోరాట తత్వాన్ని బోధించే పద్ధతుల్లో వివరించిన తీరు బాగుందన్నారు. కేకే ప్రసాద్ బాబు సేవలను, వారి పోరాటాలను కొనియాడారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు, స్ఫూర్తి గ్రూపు పని పద్ధతులు చాలా బాగున్నాయన్నారు. దాంతోనే నేను ముందుమాట రాశానని చెప్పారు. టీపీఎస్‌కే రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రాములు మాట్లాడుతూ స్ఫూర్తి గ్రూపు చేసే ప్రతి పనిలో నన్ను భాగస్వామ్యం చేసినందుకు వారికి అభినందనలు తెలిపారు. కేకే ప్రసాద్ బాబు పరిచయం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని ఈ వ్యాస సంకలనంలో వారి అనుబంధాన్ని చేర్చడం చాలా బాగుందన్నారు. పీకే ప్రసాద్ బాబు సోదరులు నాంచారయ్య మాట్లాడుతూ కేకే ప్రసాద్ బాబు కృషిని పొగుడుతుంటే మాకు ఎంతో ఉత్సాహం ఇచ్చిందన్నారు. ఆయన జీవితాన్ని వాస్య సంకలనంలో పెట్టడం గొప్పగా ఉందన్నారు. అనంతరం వ్యాస రచనలు చేసిన 25 మంది రచయితలకు కాశీం, ఆనందాచారి , భూపతి వెంకటేశ్వర్లు , రాములు చేనేత కండువాలతో ఆత్మీయ సత్కారం చేశారు. స్వాతంత్ర పోరాటంలో, మహిళా ఉద్యమాల్లో పాల్గొన్న తదితరులను ఆత్మీయంగా సత్కరించారు. కేకే ప్రసాద్ బాబు సతీమణి కోటేశ్వరిని, సోదరుడు నాంచారయ్యను సత్కరించారు. అనంతరం పూలే, అంబేద్కర్ స్ఫూర్తి నాయకులు నరసింహారావు వందన సమర్పణతో సభా ముగిసింది. ఈ కార్యక్రమంలో గిరీష్, గగన్, నరసింహారావు, శ్రీమన్నారాయణ, హరి ప్రసాద్, రోజా రాణి, శారద, కృష్ణమాచార్యులు, విబి ఆచార్యులు, శివన్నారాయణ, సురేష్, నర్సింగరావు, టీబీ చారి, జయరాజ్, వెంకటేశ్వరరావు, కర్రే మల్లేశం, గోవిందరావు, పద్మావతి, రహీం, ఎం భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ లక్ష్మీ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు బైరీ నవీన్ గౌడ్ , మైనార్టీ సెల్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి బద్రుద్దీన్, మల్లారెడ్డి కాలనీ ప్రెసిడెంట్ బాబు యాదవ్, ప్రధాన కార్యదర్శి బండి శ్రీనివాస్, కిరణ్, వెంకటేశ్వర్లు, శివరామ కృష్ణ, కరుణాకర్, ఉమ రాణి, గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

కీసరగుట్ట జాతరలో

వికలాంగులు, వృద్ధులకు తప్పని కష్టాలు..!

● జాతరలో పోలీస్‌ల హల్‌చల్

నవతెలంగాణ-కీసర

కీసరగుట్టలో మహాశివరాత్రి పర్వదినం రోజున నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సామాన్య భక్తులు, వికలాంగులు, వృద్ధులు ఇబ్బందు లు ఎదుర్కొన్నారు. గంటల తరబడి దర్శనం కోసం వేచి ఉండడంతో పడరాని పాట్లు పడ్డారు. ఆలయా నికి వెళ్లడానికి వికలాంగులు, వృద్ధులకు ఎలాంటి రవాణా సౌకర్యం కల్పించకపోవడంతో అవస్థలు పడుతూ నడుచుకుంటూ దర్శనానికి వెళ్లారు. బ్ర హ్మోత్సవాలకు ముందు వికలాంగులు, వృద్ధులకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తామని చెప్పిన అధికారులు మాటలు నీటిమూటలయ్యాయి. సౌకర్యాలు క్షేత్రస్థా యిలో కల్పించలేదని భక్తులు మండిపడ్డారు .

జాతరలో పోలీసులదే హల్ చల్

కీసరగుట్ట మహా శివరాత్రి పర్వదినం రోజున



ఉదయం నుండి సామాన్య భక్తులు దర్శనం కోసం గంటల తరబడి క్యూ లైన్‌లల్లో వేచి ఉండి ఇబ్బందులు పడ్డారు. పోలీస్‌లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలిందిపోయి పోలీసు వాహనా లలో వచ్చిన వారిని దర్శనం కోసం తరలించేందుకే పోలీసులు తమ విధులు నిర్వహించారని భక్తులు మండిపడ్డారు. దర్శనానికి వెళ్లే మార్గంలో పోలీసులు తమకు అనుకూలమైన వారిని పోలీస్ వాహనాల్లో లోపలికి పంపిస్తూ మీడియాను సైతం ఆపి గుడి లోపలికి వెళ్ళేది లేదని, మీడియాకు ఇచ్చిన పాసులు ఇక్కడ చెల్లవని మీడియాపై దురుసుగా ప్రవర్తిం చారు. పోలీసు వాహనాలలో తరచూ కుటుంబ సభ్యులను పంపించడంతో అక్కడ ఉన్న వారంతా పోలీసులపై మండిపడ్డారు. విషయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లా రు. దీంతో ఆయన పోలీస్ అధికారులపై మండి పడ్డారు సామాన్య భక్తులకు స్వామివారి దర్శనం కల్పించేందుకు పోలీసులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలని మండిపడ్డారు.



నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

● మల్లాపూర్ ఏఈ

కె.నాగరాజు

నవతెలంగాణ -చర్లపల్లి

33/11కేవీ మల్లాపూర్ ఎస్ఎస్-IIనోమా విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, వినియోగ దారు లు సహకరించాలని మల్లాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ కె.నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్తు సరఫరా ఉండని ప్రాంతాలు జనప్రియ టవర్స్, సాయిటవర్స్, మోడీ టవర్స్, ఏపీ కాలనీ, లింగయ్య కాలనీలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందన్నారు.

సోలీసు కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో పండ్లు, పాలు పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా సోలీస్ కంటి ఆస్పత్రి, వారి అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో కీసరగుట్టకు వచ్చిన లక్ష మంది పైచిలుకు భక్తులకు పాలు, పండ్లు, మంచినీరు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సోలిస్ కంటి ఆస్పత్రి చైర్మెన్ రామాంజనేయులు, మాజీ కార్పొరేటర్ కొత్త రామ రావు, సోలిస్ డైరెక్టర్స్ తులసి రామ్, మహేష్, హెల్త్ అడ్డా హాస్పిటల్ చైర్మెన్ డా.కోటేశ్వర్ రావు, సోలిస్, హెల్త్ అడ్డా ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్త పి.రాంచందర్ గౌడ్‌కు నివాళి



నవతెలంగాణ - చర్లపల్లి

రామచందర్ గౌడ్ పారిశ్రామిక వేత్తగా ఎన్నో కార్మిక కుటుంబాలకు ఉపాధి కల్పించి, వివిధ హెూదాలలో విధులు నిర్వహించారని చర్లపల్లి ఇండస్ట్రియల్ అసోసియేషన్ అధ్యక్షులు కె.గోవింద్ రెడ్డి అన్నారు. ఇటీవల మృతి చెందిన చర్లపల్లి పారిశ్రామికవాడలోని త్రివేణి పాలీ ప్రింట్స్ యజమాని, సీనియర్ పారిశ్రామికవేత్త పి.రాంచందర్ గౌడ్‌కు చర్లపల్లి ఇండస్ట్రియలిస్ట్స్ అసోసియేషన్ (సీఐఏ) సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. సమావేశం ప్రారంభానికి ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, రెండు నిముషాలు మౌనం పాటించారు. పారిశ్రామిక వేత్తగా ఎన్నో కార్మిక కుటుంబాలకు ఉపాధి కల్పించిన రాంచందర్ గౌడ్ లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ గా, చర్లపల్లి పారిశ్రామికవాడ పాలక మండలి సభ్యుడిగా, సీఐఏ ఉపాధ్యక్షుడిగా విశేష సేవలందించారని గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశంలో సీఐఏ అధ్యక్షుడు కె.గోవింద రెడ్డితో పాటు ప్రతినిధులు వెంకటరత్నం, చంద్రశేఖర్ రెడ్డి, మోహన్, ఎంవీఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా గుడ్లపోచంపల్లి టీమ్

నవతెలంగాణ- మేడ్చల్

కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గువ్వ రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజీవ్ గాంధీ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా గుడ్లపోచంపల్లి టీమ్ నిలిచింది. బుధవారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సింగరేణి హరివర్ధన్ రెడ్డి తనయుడు సింగిరెడ్డి ప్రణయ్ వర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులను అందజేశారు. టోర్నమెంట్ విజేతగా నిలిచిన గుండ్లపోచంపల్లి టీమ్‌కు ప్రైజ్ మనీ రూ.50వేలు, రన్నర్ ఆఫ్‌గా నిలిచిన టీమ్ రూ.20 వేల చెక్కులను అందజేశారు. అనంతరం ప్రణయ్ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక ఉల్లాసంతో పాటు మానసిక ఆనందాన్ని కలిగిస్తాయని తెలిపారు. యువతలో దాగి ఉన్న సృజనాత్మకత శక్తిని వెలుకి తీయడానికి ఇలాంటి క్రీడలు దోహదం చేస్తాయన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వహించిన గువ్వ రవి ముదిరాజ్‌కు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ దామన్నగారి ప్రభాకర్,మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివశంకర్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు శేఖర్, నాయకులు మల్లేష్, సంతోష్ గౌడ్, వినోద్ గౌడ్, మోహన్ రెడ్డి,నవీన్ ముదిరాజ్, దొడ్ల మోహన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా మహాశివరాత్రి వేడుకలు



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మండల పరిధి ఎల్లంపేట గ్రామంలోని శివాలయంలో బుధవారం మహాశివరాత్రి వేడుకలు, ఆలయ 5వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మెన్ గౌరయ్యగారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలయాన్ని సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రేణుకాదేవి జగన్ గౌడ్, మేకల వెన్నెల రామకృష్ణుడు, తలారి నర్సింహ, మాజీ ఎంపీటీసీ కుమార్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ గణేష్, మహేష్, శ్రీనివాస్ ముదిరాజ్, మారుతీ మైపాల్ రెడ్డి, గొల్ల మల్లేష్, గణేష్, ఎల్లం, లోకేష్, శ్రీశైలం, నాగరాజు గౌడ్, బీజేపీ నాయకులు నందా రెడ్డి, శైలజ హరినాథ్, ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంత్, జాకట ప్రేమ్ దాస్, బాబు, భూపాల్, గౌలికర్ మహేష్, వాణి శ్రీనివాస్ రెడ్డి, వంశీధర్ రెడ్డి పాల్గొన్నారు.



కాప్రాలో..

మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గంలో ని ఏఎస్‌రావు నగర్ డివిజన్‌లోని సహస్ర రామలింగేశ్వర స్వామి దేవాలయం, మీర్పేట్ హెచ్‌బీ కాలనీలోని కైలాసగిరి మల్లికార్జున స్వామి దేవాలయంలో మందుముల పరమేశ్వర్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, ఏఎస్‌రావు నగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్, శ్రీనివాస్ అంజిరెడ్డి, సీతారాం రెడ్డి, విటల్ నాయక్ ,పెద్ది నాగరాజ్ ,పాకాల రాజు ,అల్లురయ్య, అనిల్ కుమార్, మల్లారెడ్డి, బాబురావుప్రశాంత్. ఇమ్రాన్, అరుణ్ కుమార్, విష్ణుకృష్ణ రెడ్డి, ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్‌లో..

మహాశివరాత్రి పురస్కరించుకొని గౌతమ్ నగర్ డివిజన్ మల్లికార్జున నగర్ లోని మల్లన్న దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంటీసీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ నందికంటి శ్రీధర్, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్‌లు పత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్ కుమార్, మల్లన్న గుడి కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు చేసిన మల్కాజిగిరి కోర్టు న్యాయమూర్తి



మహాశివరాత్రిని పురస్కరించుకొని మల్కాజిగిరి సర్కిల్ ఓల్డ్ నేరేడ్‌మెట్ లోని శ్రీ అన్నపూర్ణ సాహిత కాశి విశ్వనాథ దేవస్థానంలో మేడ్చల్ మల్కాజిగిరి కోర్టు న్యాయమూర్తి వియ్యపు వరుణ్ తేజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆలయ కమిటీ నిర్వాహకులు ఆయనను సన్మానించారు. అనంతరం స్వామివారి గర్భగుడిలోకి ఆహ్వానించి దేవుడి దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

చర్లపల్లిలో..



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చర్లపల్లి డివిజన్ పరిధిలోని శివ సాయి నగర్ కాలనీలో శివసాయి దేవాలయంలో ఓం నమశ్శివాయ శంభో శంకర హర హర మహాదేవ అంటూ శివనామ స్మరణతో మారుమోగింది. బుధవారం సాయంత్రం ఉపవాస దీక్షలు ముగించిన భక్తులు శివాలయాలలో జరిగిన పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ చర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్షుడు ఎంపల్లి పద్మారెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

శామీర్‌పేటలో..



మహాశివరాత్రి పర్వది నం సందర్భంగా తూంకు ంట మున్సిపాలిటీ, శామీర్ పేట, మూడుచింతలపల్లి మండలాల వ్యాప్తంగా ఉన్న శివాలయాల్లో శివ లింగాని కి అభిషేకం, శివపార్వ తుల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తు లు అత్యంత భక్తి శ్రద్దలతో ఉపవాసం దీక్ష ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా తూంకుంట మున్సిపాలిటీ కేంద్రంలోని శివాలయంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యాంతం భక్తులను ఆకట్టుకున్నాయి.

ప్రత్యేక పూజలో యుగంధర్ రెడ్డి



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్‌లో మహాశివరాత్రి సందర్భంగాలో భ్రమ్మరాంబ సమేత మల్లికార్జున స్వామీ వారి దేవస్థానంలో, ఫతేనగర్ పాత శివాలయంలో కూకట్‌పల్లి నియోజకవర్గ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ లక్ష్మయ్య ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషర్మన్ కమిటీ వైస్ చైర్మెన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, శ్రీనివాస్ గౌడ్, కూకట్ పల్లి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజానంద్ శేఖర్ బాబు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా అన్యువల్ డే వేడుకలు



నవతెలంగాణ-బాలానగర్

బోరబండ అల్లాపూర్ కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ అన్యువల్ డే ముఖ్య అతిథిగా విచ్చేసిన జయప్రకాష్ నారాయణ విద్యార్థినీ విద్యార్థులు చిన్ననాటి నుంచి క్రమశిక్షణతో పాటు చక్కటి విద్యా బుద్ధులు నేర్చుకోవాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. మంగళవారం కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ అన్యువల్ డే సందర్భంగా అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో ఆట పాట డాన్స్ ప్రోగ్రాం ప్రతి ఒక విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ కార్పొరేటర్ సబ్య గౌస్ ఉద్దీన్, స్కూల్ చైర్మెన్ రాజు సంగని, జోనల్ మేనేజర్ జావిద్, ప్రిన్సిపల్ వేణుగోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌లో మహాశివరాత్రి వేడుకలు...







నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కోరిన కోరికలు తీర్చుతూ... భక్తులకు కొంగుబంగారాన్ని అందిస్తున్న మహాశివుడి మహాశివరాత్రి పర్వదినాన హరహర మహాదేవ అంటూ నీలకంఠ స్వామిని భక్తిప్రపత్తులతో కొలిచేందుకు భక్తులు తరలివచ్చారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ బుధవారం తెల్లవారుజామున స్నానాలు చేసి పరమేశ్వరుని దర్శించుకునేందుకు శివాలయాలకు క్యూ కట్టారు. కుత్బుల్లాపూర్ లోని ఆలయాలను విద్యుత్ దీపాల అలంకరణలతో అందంగా ముస్తాబ్ చేశారు. జాగారం ఉండే భక్తుల కోసం పలు ఆలయాలలో ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు. సంస్కృతిక కార్యక్రమాలు, హరికథలు, భజనలు, సంకీర్తనలను నిర్వహించారు.

సూరారం శివ హిల్స్..

శ్రీ ఉమా మహేశ్వరస్వామి శైవ క్షేత్రానికి పోటెత్తిన భక్తులు మహాశివరాత్రి సందర్భంగా సూరారం శివ హిల్స్ లోని శ్రీ ఉమా మహేశ్వరస్వామి శైవక్షేత్రం శివనామ స్మరణతో మారుమోగింది. బుధవారం తెల్లవారుజాము నుంచే భక్తులు క్యు లైన్లో నిలుచున్నారు. ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయం భక్తులతో కిటకిట లాడాయి. క్యూ లో వృద్ధులకు, చంటి పిల్లల తల్లులకు ప్రత్యేక పాసులను, మంచినీటిని స్వయంగా ఆలయ ధర్మకర్త, వ్యవస్థాపకులు ముద్దాపురం మదన్ గౌడ్ అందించారు. ఆలయాలలో మహా శివునికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా శివుని దర్శించుకొని భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, వాన పార్కింగ్, భక్తులు సేదతీరేందుకు, జాగారం చేసేందుకు అవసరమైన చలువ పందిళ్లను ఆలయ వ్యవస్థాపకులు ముద్దాపురం మదన్ గౌడ్ అన్ని ఏర్పాటు చేశారు. నేడు అన్నదాన కార్యక్రమం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

సుభాష్ నగర్..

శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం సుభాష్ నగర్ 130 డివిజన్‌లో ప్రముఖ పుణ్యక్షేత్రమైన " శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం " మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేలాదిమంది భక్తులతో కిటకిటలాడింది. బుధవారం తెల్లవారుజామున స్నానాలు ఆచరించి, 3 గంటల నుంచే పెద్ద ఎత్తున భక్తులు బారులు తీరారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. శివాలయం శివ నామస్మరణతో మార్మోగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ వ్యవస్థాపకులు, చైర్మెన్ బిజ్జిలి సాంబయ్య అన్ని ఏర్పాట్లు తీసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

శివాలయంలో ప్రత్యేక పూజాలు





నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఆధ్యాత్మికతతోనే ప్రతి ఒక్కరు ప్రశాంత జీవనం పొందుతారని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో మాగ్దుంనగర్ శివ సీతారామాంజనేయ ఆలయంలో లెనిన్ నగర్‌లోని శివాలయంలో స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్, సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ జి.సురేష్ రెడ్డి బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్, గాజుల రామారం డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు డి.విజయ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు పెద్దబాల్ అంజన్ గౌడ్‌తో కలిసి మహాశివుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు భక్తులు పాల్గొన్నారు.

గాజులరామారం డివిజన్‌లో...

డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లోని శివాలయాల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్‌కు జన్మదిన శుభాకాంక్షలు..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని అపురూప కాలనీ మాజీ కౌన్సిలర్ రంగారావు జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వేడుకలలో హాజరయ్యారు. రంగారావు జన్మదిన సందర్భంగా ప్రత్యేకంగా పలువురు తీసుకొచ్చిన కేకులను కట్ చేయించి ఆయనకు తినిపించారు. శాలువాలు కప్పి, బొకేలు, జ్ఞాపికలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ కౌన్సిలర్ రంగారావు తన పుట్టిన రోజు సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని కలిశారు. అనంతరం హన్మంత్ రెడ్డి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజి రెడ్డి, ప్రసాద్, మహేష్, భాస్కర్ రెడ్డి, రాజేష్, అజమ్ పాల్గొన్నారు.

రోగులు , వృద్ధులు , దివ్యాంగులకు పండ్లు పంపిణీ..

మాజీ కౌన్సిలర్ రంగారావు జన్మదిన సందర్భంగా...నియోజకవర్గంలోని ఆయన అభిమానులు, రోగులు, వృద్ధులు, దివ్యాంగులకు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. వారితోపాటు ఇతరులకు పండ్లు , బ్రెడ్లను పంపిణీ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

ఘనంగా మహాశివరాత్రి వేడుకలు





నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని బుధవారం కుత్బుల్లాపూర్, గాజులరామారం జంటసర్కిళ్ల పరిధిలోని పలు శివాలయాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి.పలు ప్రాంతాల్లో ఉదయం నుండే భక్తుల తాకిడితో కిటకిటలాడాయి. సాయంత్రం ఉపవాస దీక్ష ముగించుకున్న అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.


రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలో..


మహాశివరాత్రి సందర్భంగా డివిజన్ పరిధి గురుమూర్తి నగర్‌లోని భ్రమరాంబ మల్లికార్జున దేవాలయం, గిరినగర్‌లోని శివాలయం దేవాలయాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయాల ఆవరణలో కళ్యాణోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన అర్చకులు ఆంజనేయ శాస్త్రి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ కే.జయరాం, ఆలయ కమిటీ నిర్వాహకులు ఓంకార్ రెడ్డి, శ్రీనివాస్, రాణి, మహేష్, చిట్టి, మర్యంటి నర్సింగ్ రావు, పి.విజయ ప్రకాష్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


జగద్గిరిగుట్ట డివిజన్‌లో..

మహాశివరాత్రి పర్వదిన పురస్కరించుకొని అంజయ్య నగర్‌లో గల భ్రమరాంబిక మల్లికార్జున సహిత శివాలయంలో స్వామివారి కల్యాణోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ కమిటీ చైర్మెన్ నల్లగోపుల బాబుగౌడ్,ప్రధాన కార్యదర్శి పబ్బోజు ప్రవీణ్ చారిల ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి సౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాటు చేశారు. గురువారం మధ్యాహ్నం అన్నదాన, సాయంత్రం ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు డి.జయశ్రీ, కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజాలు







నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భరత్ నగర్‌లో మహా శివరాత్రి సందర్భంగా హరిహర క్షేత్రంలో గల మహా శివునికి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం పాలక మండలి చైర్మెన్, ఏ బ్లాక్ అధ్యక్షుడు పటోళ్ల నాగిరెడ్డి, మహాదేవుని దివ్య క్షేత్రంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆలయ గర్భ గుడిలో సాంప్రదాయ పద్ధతిలో పాల్గొని అభిషేకాలు, హోమాలు చేశారు. ప్రధా నంగా మహా శివరాత్రి పర్వదినం అతి పవిత్ర దినమని, శివుడికి అత్యంత ఇష్టమైన రోజు శివరాత్రి నాడు వాడ వాడల రోజు వారీ ఉపవాస దీక్షలతో జాగారంతో వేడు క చేసుకుంటారు. ఆ పరమ శివుడిని ఆరాధిస్తూ పర్వశించే పవిత్ర రోజు మహా శివ రాత్రి ఉపవాసాలు, జాగరణలతో ఎంతో భక్తి శ్రద్ధలతో ఆ మహా శివున్ని కొలిచే పర్వదినం మహా శివరాత్రి అని కొనియాడారు. ప్రజలందరిపై ఆ మహాదేవుని కృపా కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని మనసారా ప్రార్థిస్తూ మహాశివుని ఆశీస్సు లతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటూ సమస్త భక్త జనకోటికి మహా శివరాత్రి పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు.

కుత్బుల్లాపూర్ :మహాశివరాత్రి సందర్భంగా.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సూరారంలో గల శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయం, మాణిక్య నగర్‌లోని శ్రీ కామాక్షి ఏకాంభ్రనాథ్ ఆలయాలలో ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ విచ్చేసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. శివపార్వతుల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలిగించాలని వేడుకున్నటు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త ముద్దాపురం మదన్ గౌడ్, మాణిక్యనార్ సంక్షేమ సంఘం అధ్యక్షులు మహేష్, సభ్యులు సురేష్, ఖలీల్, రాజేష్, నాగరాజ్, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్: కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని మహా శివరాత్రి శుభసందర్భంగా బుధవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్‌లో బ్రహ్మారాంబ సమేత మల్లికార్జున స్వామీ వారి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహిచారు. అనంతరం ఫిరోజ్ గూడలోని శివ గణేష్ దేవాలయం కార్పొరేటర్ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం, చిన్న శ్రీశైలంలో దుదిమెట్ల సోమేశ్ యాదవ్ గురు స్వామి ఆధ్వర్యంలో.. ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమం, కల్యాణంలో జీహెచ్ఎంసీ 129 డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. స్వామివారిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గం ప్రజలు సభిక్షంగా ఉండాలని, ప్రపంచంలో తెలుగు ప్రజలు ఎక్కడున్నా క్షేమంగా ఉండాలని ఆ శివపార్వతులను వేడుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ రెడ్డి, నాగరాజు, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, షాపూర్ నగర్‌లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలసి బుధవారం శ్రీ హనుమాన్ దేవస్థానంలో గల శివలింగనికి పాలభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదమంత్రాల మధ్య కుటుంబ సభ్యులతో కలిసి శివనామస్మరణ చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.





శివాజీ రాజాకు జన్మదిన శుభాకాంక్షలు

- మానికేశ్వర్ నగర్ నాయకులు



నవతెలంగాణ-ఓయూ

'మా' అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, ఎఫ్ఎన్‌సీసీ మాజీ ఉపాధ్యక్షులు, తెలుగు సినీ నటులు శివాజీ రాజాను తన జన్మదిన సందర్భంగా బుధవారం గండికోట విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు మానికేశ్వర్ నగర్‌కు చెందిన నాయకులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గజమాలతో ఆయనను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓర్సు శేఖర్, నాగరాజు, శివ, శంకర్, వినోద్, బబ్లూ, శ్రీను, గుణ, శ్రీకాంత్, గిరి, ప్రకాష్, శోభన్, కళ్యాణ్ పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కంటోన్మెంట్

శివరాత్రి పర్వదినం సందర్భంగా కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేష్ కీసర దేవస్థానంలోని రామలింగేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. భక్తులు దర్శించుకుంటారని ప్రభుత్వం సకల ఏర్పాట్లు చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలని ప్రజలంద రూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఓయూలో డా. భూక్య కృష్ణ నాయక్‌కు సత్కారం



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ రాష్ట్ర చేనేత వస్త్ర పరిశ్రమ సంస్థకు హై కోర్ట్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్‌గా నియమితులైన డా.భూక్యా కృష్ణ నాయక్‌ని బుధవారం ఓయూలోని ఆర్ట్స్ కళాశాల వద్ద సత్కరించారు. కృష్ణా నాయక్ సుమారు 16 ఏండ్ల నుండి న్యాయవాద వృత్తిలో ఉంటూ పేదల పక్షాన అనేక వాదనలు హైకోర్టులో వినిపించారు. న్యాయ శాస్త్రంలో పీహెచ్డీ చేసి సుమారు ఏడాది పాటు సంగారెడ్డిలో ఉన్న ప్రభుత్వ న్యాయ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా పని చేశారు. ఈ సందర్భంగా కృష్ణ నాయక్ మాట్లాడుతూ.. తన మీద నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి అడ్వకేట్ జనరల్ కి, అడిషనల్ అడ్వకేట్ జనరల్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్, టీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ నాయక్, డా. రమేశ్ రాథోడ్, ఏజీపీ.కిషన్ నాయక్, డా.కృష్ణరాథోడ్, అడ్వకేట్.లక్ష్మణ్ నాయక్, డా.నాగేశ్వర రావు, చంద్రశేఖర్, గోపాల్ శుభాకాంక్షలు తెలియజేశారు.

పబ్బతి శ్రీకృష్ణకు ఓయూ డాక్టరేట్



నవతెలంగాణ-ఓయూ

తను చేసిన పీహెచ్డీ మా అమ్మ నాన్నకు, ఈ దేశ రైతులకు, బాబాసాహెబ్‌కు అంకితం చేస్తున్నట్టు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ తెలిపారు. దేశంలోనే ప్రతిష్టమైన ఉస్మానియా విశ్వావిద్యాలయంలో డిపార్ట్‌మెంట్ అఫ్ జెనెటిక్స్ నుంచి ఐసొలేషన్ అఫ్ ఆక్టివ్ బయోఫాక్టర్ ఫ్రొం అమరాంతస్ విరిడిస్ అండ్ ఇట్స్‌ఎమిలియరటివ్ పొటెన్షల్ ఎగైనెస్ట్ ఐసో ప్రో తేరేనల్ ఇందుబ్ మయో కార్డియల్ ఇన్ఫ్రాక్షన్ అనే అంశంపై పరిశోధన చేశాడు. పరిశోధన గ్రంధాన్ని పరిశీలించిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ జనటిక్స్ పీహెచ్డీ అవార్డు ప్రధానం చేశారు. ఓ మారు మూల ప్రాంతం ఒక్కప్పటి పాలమూరు నేడు కందనులు నాగర్ కర్నూల్ జిల్లా, పెద్దకొత్త పల్లి మండలం యపట్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం నుండి మొదలైన తన విదభ్యాసం ప్రాథమిక, మధ్యమిక, జూనియర్ కళాశాల వరకు ఉమ్మడి పాలమూరు లోనే పూర్తయ్యిందని, డిగ్రీ హైదరాబాద్ సిటీ కాలేజీ, బీఈడీ, ఎంఈ. డీఎంఎస్సీ, ఎమ్మె ఇంగ్లీష్, 6 సార్లు టెట్ క్వాలిఫై అయినట్టు తెలిపారు. తన పీహెచ్డీ ఈ దేశంలోని రైతులకు డా. బీఆర్ అంబేద్కర్‌కు అంకితం చేసినట్టు చెప్పారు. డిపార్ట్‌మెంట్ హెడ్ ప్రొ.ఎచ్ సురేఖ, బి ఓ ఎస్ డా.జి సుమన్ లత, గైడ్ ప్రొ. అనుపల్లి రోజా రాణి, ఎక్సమినేర్స్ డా.ఏ.శ్రీనివాస్ డా.ప్రశాంత్ అతనికి శుభాకాంక్షలు తెలియజేశారు.

బ్రహ్మోత్సవాలకు భారీ బందోబస్తు

- ఓ వ్యక్తికి గాయాలు, స్వయంగా ప్రాథమిక చికిత్స చేసిన సీపీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రారంభమైన కీసరగుట్ట బ్రహ్మోత్సవాలకు రాచకొండ పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటుచేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా 2500మందితో భద్రతను కట్టుదిట్టం చేశారు. బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు పర్యవేక్షించారు. అయితే ఓ వ్యక్తికి అనుకోకుండా 'కాలు'కు గాయం అయ్యి అస్వస్థతకు గురయ్యాడు. అతన్ని గమనించిన సీపీ ఆ వ్యక్తి వద్దకు వెళ్లిన స్వయంగా దగ్గరుండి ప్రాథమిక చికిత్స అందించి తన గొప్ప మనసును చాటుకున్నారు. తక్షణమే మెరుగైన వైద్యం కోసం అంబులెన్సులో ఆస్పత్రికి పంపించారు. గాయపడిన వ్యక్తికి స్వయంగా సీపీనే ప్రాథమిక చికిత్సచేయడంతో అక్కడున్న భక్తులు, స్థానికులు ఆశ్చర్యానికి గురయ్యారు. సీపీ స్పందించిన తీరును పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

ప్రశాంత వాతావరణంలో బ్రహ్మోత్సవాలను పూర్తిచేయాలి : సీపీ

బ్రహ్మోత్సవాలను ఘనంగా ప్రశాంతమైన వాతావరణంలో పూర్తిచేయాలని నిర్వాహకులను, స్థానికులను సీపీ కోరారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాలను ప్రశాంతవాతావరణంలో పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఉత్సవాల ప్రారంభానికి 15 రోజుల ముందునుంచే తాము భద్రత ఏర్పాట్లు మొదలుపెట్టామని, అన్ని స్థాయిల సిబ్బందికి తగినవిధంగా సూచనలు అందించామని, పలుమార్లు సమావేశాలు నిర్వహించామని తెలిపారు. రాచకొండ నుండి మాత్రమే కాక హైదరాబాద్, సైబరాబాద్ కమిషనరేట్ ల నుండి కూడా సివిల్, ట్రాఫిక్ విభాగాలతోపాటు అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది కలిపి మొత్తం 2500 మంది బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారని తెలిపారు. విశాలమైన పార్కింగ్ ఏర్పాటు చేశామని, ఆకస్మాత్తుగా తోపులాటలు, ట్రాఫిక్ జాములు ఏర్పడకుండా బారికేడ్లను ఏర్పాటు చేశామన్నారు. కమాండ్ కంట్రోల్ ద్వారా ఆలయ ప్రాంగణంలో అన్ని వైపులా ఏర్పాటు చేసిన సిసిటీవీ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నామని పేర్కొన్నారు. వీఐపీలతోపాటు సామాన్య భక్తులకు కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా సవ్యంగా దైవదర్శనం జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. భక్తులు సైతం పోలీసుల సూచనలను పాటించి, వారికి సహకరించాలని కోరారు.

గంజాయి అమ్ముతున్న ముగ్గురు అరెస్ట్



- 41 కేజీల గంజాయి, 40 వేల నగదు, బైక్ స్వాధీనం

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

పంజాగుట్ట డివిజన్, మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులను మధుర నగర్ పోలీసులు మంగళవారం రాత్రి అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 41 కేజీల గంజాయి, 40 వేల నగదు, బైకు, ప్యాకింగ్ సామానులను స్వాధీనం చేసుకున్నారు. మధురానగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ఏ వన్ నిందితుడు బాల హంతాల్ ఇతర రాష్ట్రాలకు గంజాయి ఎగుమతి చేసే నిందితుడిగా గుర్తించారు. ఏ 2 నిందితుడు బుర్ర శ్రీనివాస్, ఏ 3 గోనుగుంట అభిషేక్ కూకట్‌పల్లిలో ఉంటూ హోల్‌సేల్‌గా గంజాయి కొనుక్కుని తెలిసినవారికి అమ్ముకుంటున్నారు. ఈ క్రమంలో వెంగళరావునగర్ డివిజన్‌లోని నలంద కాలేజ్ ప్రక్కనగల కాళీ ప్రదేశంలో గంజాయి అమ్ముతున్నారని సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి ముగ్గురిని అరెస్ట్ చేసినట్టు తెలిపారు. విచారించిన అనంతరం ముగ్గురిని రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు చెప్పారు.

త్రికుటాలయంలో డిప్యూటీ మేయర్ ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-ఓయూ

మహా శివరాత్రి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూరు మండలంలోని కూరెళ్ల గ్రామంలోని చారిత్రక త్రికుటాలయంలో గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాకతీయుల కాలం నాటి ఈ చారిత్రాత్మక దేవాలయం, అప్పట్లో పునరుద్ధరణకు గురైనట్టు శాసనాల ద్వారా తెలుస్తోందన్నారు. కాకతీయ ప్రతాప రుద్రుని పాలన కాలంలో క్రీ.శ. 1294 జూన్ 24వ తేదీ గురువారం జేష్ట మాసం చంద్రగ్రహణం, కాకతీయ సేనాధిపతి చెరుకు వేలూరి బొల్లయ్య కుమారుడు రుద్రయుడు, వృత్తి సంఘమేశ్వర దేవుని సన్నిధిలో కూరెళ్ల దేవాలయాన్ని లక్ష్మీ దరప్పన అనే పురోహితుడికి సర్వభోగ సహితంగా దానం చేసినట్లు శాసనాల ద్వారా స్పష్టం అవుతోందని తెలిపారు. మహాశివరాత్రి పర్వదినం నాడు ఈ చారిత్రాత్మక మందిరంలో ప్రత్యేక పూజలు చేయడం మహా పుణ్యం అన్నారు.

రిజర్వేషన్ల కేటాయింపులు శాస్త్రీయంగా జరగాలి

- మార్చి 1న ఓయూలో మాదిగ అమరవీరుల సంస్మరణ సభ
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న ఎస్సీ వర్గీకరణ చట్టంలో అన్ని కులాలకు రిజర్వేషన్ల కేటాయింపులు శాస్త్రీయంగా జరిగేలా చూడాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ డిమాండ్ చేశారు. ఓయూ గెస్ట్ హౌస్‌లో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) అత్యవసర సమావేశానికి ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ మీద నియమితులైన జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏక సభ్య కమిషన్ సమర్పించిన నివేదిక లోపభూయిష్టంగా ఉందని అన్నారు. వివిధ కులాలను గ్రూప్‌లలో చేర్చే అంశంలో వివిధ గ్రూప్‌లకు రిజర్వేషన్లు కేటాయించే విషయంలో నిర్దిష్టమైన ప్రామాణిక సూత్రాలను పాటించలేదని తెలిపరు. అందువల్లనే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన ఈ ఎస్సీ వర్గీకరణ మీద ఎస్సీలలో ఉన్న ఏ కులం కూడా సంతృప్తిగా లేదని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించాలని కోరారు. గ్రూప్-1లో ఉన్న మన్నె, పంబాల కులాలను గ్రూప్-3లో చేర్చాలని డిమాండ్ చేశారు. గ్రూప్-2లో ఉన్న మాదిగలకు న్యాయబద్ధంగా రిజర్వేషన్లు కేటాయించడంలో కమిషన్ వివక్షతను చూపెట్టిందని అన్నారు. అత్యధిక జనాభా కలిగి ఉన్న మాదిగలకు 9 శాతం రిజర్వేషన్లు కేటాయించడం అన్యాయమని అన్నారు. జనాభా ప్రాతిపదికన చూస్తే 12 శాతం రావాలని లేదా కమిషన్ నియమ నిబంధనలు పాటించినా 11 శాతం రిజర్వేషన్ వస్తాయని పేర్కొన్నారు. కానీ మాల కులానికి లాభం చేకూర్చడం కోసమే కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయతను, హేతుబద్ధతను పాటించలేదని అన్నారు. ఇప్పటికైనా ఈ లోపాలను, పొరపాట్లను సవరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలకు న్యాయం జరిగేలా ఎస్సీ వర్గీకరణను చేపట్టాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్ ఉద్యమ ప్రయాణంలో ముందుకు సాగుదామని సూచించారు. అందులో భాగంగా ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణాలు అర్పించిన మాదిగ అమర వీరుల సంస్మరణ సభను మార్చి 1న ఓయూలో ఆర్ట్స్ కలశాలలో నిర్వహిస్తున్నామని, ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరు కానున్నారని తెలిపారు. మాదిగ విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, కొమ్ము శేఖర్ మాదిగ, డా. పల్లెర్ల సుధాకర్ మాదిగ, తోకల చిరంజీవి మాదిగ, రామరపు శ్రీనివాస్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి దుప్పెళ్లి అనీల్ మాదిగ, ఎంఎస్ఎఫ్ సీనియర్ నాయకులు యేడవెల్లి అజయ్ మాదిగ, జన్నపాల మహేష్ మాదిగ, ఈదుల రాజీవ్ ప్రదీప్ మాదిగ, మంద అనీల్ మాదిగ, సైఫాబాద్ పీజీ కాలేజి నాయకుడు బన్నీ మాదిగ పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-జూబ్లీహిల్స్/అమీర్‌పేట్

అమీర్‌పేట్ డివిజన్ గురుమూర్తి నగర్‌లోని వినాయక దేవాలయం ఆవరణలో గల శివాలయంలో, కుర్మ బస్తీలోని హనుమాన్ దేవాలయం ఆవరణలో ఉన్న శివాలయంలలో మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివలింగానికి అభిషేకం, పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఎమ్మెల్యే వెంట టెంపుల్ ఈఓలు నరేందర్ రెడ్డి, జయంతి, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, నాయకులు అశోక్ యాదవ్, నామన సంతోష్ మణి కుమార్, ప్రవీణ్ రెడ్డి, గోపిలాల్ చౌహాన్, కూతురు నర్సింహ, బలరాం, రాం నివాస్ బన్సాల్ తదితరులు ఉన్నారు.

ప్రత్యేక పూజలు చేసిన ఏసీబీ



నవతెలంగాణ-కంటోన్మెంట్

నార్త్ జోన్ బేగంపేట్ ఏసీపీ గోపాలకృష్ణమూర్తి, బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి, డీఐ సర్దార్ నాయక్ బోయిన్‌పల్లి రాజరాజేశ్వరి నగర్‌లోని వీరభద్ర శివాలయం సహిత రాజరాజేశ్వరి హనుమాన్ దేవాలయాల్లో సిబ్బందితో కలిసి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేశారు. అనంతరం ఆలయ పరిసర ప్రాంతాల్లో పర్యటించి బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు తీగ రూప, దయాకర్ ముదిరాజు వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు.

సరైన పోషకాలు అందక అనారోగ్య సమస్యలు

- ఉదయ్ సింగ్ బయాస్



నవతెలంగాణ-బంజారాహిల్స్

సరైన పోషక పదార్థాలు అందక భారతదేశంలో చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు ఎందరో అనారోగ్యాల బారిన పడుతున్నారని పౌల్ట్రీ ఇండియా అధ్యక్షులు ఉదయ్ సింగ్ బయాస్ అన్నారు. బుధవారం అమీర్‌పేట్ పౌల్ట్రీ ఇండియా కార్యలయంలో ఇండియన్ పౌల్ట్రీ ఎకిప్మెంట్ మానుఫాక్చరర్స్ అసోసియెషన్ (ఐఎఫ్ఈఎంఏ) ఆధ్వర్యంలో ప్రపంచ ప్రోటీన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చికెన్ గుడ్లతో ప్రోటీన్-రిచ్ డైట్ యొక్క ప్రాధాన్యత గురించి తెలియజేసారు. గుడ్లని చేత పట్టుకుని హైదరాబాద్ నగరంలోని పౌల్ట్రీ ఇండియా సభ్యులందరూ వదంతులను నమ్మవద్దు ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దు అంటూ నినాదాలు ఇస్తూ.. మనవ జీవితంలో ప్రోటీన్ పోషించే కీలక పాత్రను వివరించారు. ప్రోటీన్ అనేది మన శరీర నిర్మాణానికి, పెరుగుదలకు అవసరమైన నిర్వహణకు సంబంధించిందన్నారు. దానికి ప్రాముఖ్యత ఎంతో ఉన్నప్పటికీ భారతదేశంలో ప్రోటీన్ లోపం అత్యధికంగా ఉన్నమాట వాస్తవమనీ పేర్కొన్నారు. 73 శాతం మంది భారతీయులు ప్రోటీన్ లోపంతో బాధపడుతున్నట్టు జనాభాలో 17 శాతం మంది తక్కువ బరువు, వాటివల్ల కలిగే సమస్యలతో పోరాడుతున్నారనీ బలహీనమైన పెరుగుదల అభివృద్ధి వలన రోగనిరోధక వ్యవస్థలలో అంతర్యం కల్గి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం పెరగడం. దాని వలన కలిగే అనర్థాలను అరికట్టడానికి పరిష్కారం ఏమిటన్నారు. మన ఆహారంలో ప్రోటీన్‌కు ప్రాధాన్యత ఇవ్వడంలోనే ఆ సమాధానం దాగుందనీ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ ప్రతి రోజూ ఒక కిలో శరీర బరువుకు 0.8-1గ్రా ప్రోటీన్ తీసుకోవాల్సిందిగా సిఫార్సు చేస్తోందనీ అన్నారు. శారీరకశ్రమ, చురుకైన వ్యక్తుల కోసం, రోజుకు అదనంగా 20-30 గ్రా ప్రోటీన్‌ను సిఫార్సు చేస్తోన్న విషయం తెలిసిందే, కానీ సమతుల్యమైన ప్రోటీన్ వనరులు అందుబాటులో ఉన్నా కూడా వాడకం తక్కువైందని ప్రధానమైనవి గుడ్లు, చికెన్‌లలో అవసరమైన అన్ని అమైనో ఆమ్లాలను కలిగి ఉన్న ప్రోటీన్ యొక్క అద్భుతమైన మూలంగా అభివర్ణించారు. ఈ ప్రపంచ ప్రోటీన్ దినోత్సవం సందర్భంగా మన ఆహారంలో ప్రోటీన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతిజ్ఞ చేద్దాం.. విశ్వసనీయ సమాచారంతో సరైన, సరసమైన ఆహార ఎంపికలను చేద్దాం.. భారతదేశం యొక్క పూర్తి సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడానికి కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు.



మహాశివరాత్రి సందర్భంగా బేగంపేటలోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక ఏసీపీ గోపాలకృష్ణమూర్తి, బేగంపేట ఇన్‌స్పెక్టర్ రామయ్య, కాంగ్రెస్ నాయకుడు విశాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నవతెలంగాణ-బేగంపేట్

శివాలయంలో ప్రత్యేక శివరాత్రి పూజలు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

మహా శివరాత్రి సందర్భంగా రహమత్ డివిజన్ ఎస్ఎస్‌బీ నగర్‌లో ఉన్న గోరేఖనాథ్ శివుని దేవాలయంను, కార్పొరేటర్ సీఎన్.రెడ్డి, ఎస్సార్ నగర్ డివిజన్ ఏసీపీ వెంకట్‌రమణ, బోరబండ ఇన్‌స్పెక్టర్ వీరశేఖర్ బుధవారం సందర్శించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ సభ్యులు వారిని సన్మానం చేశారు. ఏసీబీ వెంకట్‌రమణ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా శివరాత్రి వేడుకలు జరుపుకోవాలని భక్తులను కోరారు.

'బసవతారకం'లో మానవతా దృక్పథంతో వైద్య సేవలు

- నందమూరి బాలకృష్ణ





నవతెలంగాణ-బంజారాహిల్స్

మానవతా దృక్పథంతో వైద్య సేవలందించే ఆశయంతో ఏర్పాటు చేసిన నిలయం బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ అని, దాతల సహకారంతో ముందుకు సాగుతూ.. సందర్శించే రోగుల మా అతిథులనీ చెర్మెన్ నందమూరి బాలకృష్ణ అన్నారు. బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో అత్యాదునిక పరిశోదన కేంద్రం ఏర్పాటు కోసం పదికోట్ల విరాళాన్ని ప్రకటించిన అమెరికాకు చెందిన డా.రాఘవేంద్ర ప్రసాద్ కళ్యాణి దంపతులు. వారు మొదటి విడతగా ఐదు కోట్ల రూపాయల చెక్కునూ నందమూరి బాలకృష్ణకు దాతలు అందజేశారు. ఈ నిధులతో హాస్పిటల్ ఆవరణలో సరికొత్తగా ఏర్పాటు చేస్తున్న పరిశోధనా విభాగాన్ని అత్యాధునిక సాంకేతికతో కూడిన పరికరములు కొనుగోలు పరిశోధనల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, పరిశోధనలను చేయనున్నారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన సరికొత్త పరిశోధనాశాలను కళ్యాణి ప్రసాద్ పరిశోధనాలయంగా పేరు పెట్టనున్నారు. ఈ విరాళాన్ని లాంఛనంగా అందుకొనేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా ఆహూతులకు, దాతలకు స్వాగతం పలికారు. సీఈఓ డా.కె కృష్ణయ్య మాట్లాడుతూ.. హాస్పిటల్ చేస్తున్న సేవలను 25 ఏండ్లుగా సాగుతున్న సంస్థ ప్రయాణాన్ని వివరించారు. చికిత్సతో పాటూ పరిశోధనలకు మొదటి నుండి హాస్పిటల్ పెద్ద పీట వేస్తోందని అయితే నిధుల కొరత కారణంగా కొంత ఆలస్యమైనా ప్రస్తుతం దాతల ద్వారా అందిన సహాయంతో దీనిని వేగవంతం చేస్తామని అన్నారు. అనంతరం చైర్మెన్ నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. ముందుగా సభికులకు, రాష్ట్ర ప్రజలకు శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంస్థను స్థాపించే సమయంలో పేదలకు అందుబాటైన ధరలలో ప్రపంచ స్థాయి క్యాన్సర్ చికిత్స అందించాలనేది మొదటి లక్ష్యమైతే క్యాన్సర్‌పై పరిశోధనలు చేయడం ద్వారా వ్యాధిని నిరోధించడంతో పాటూ భారత దేశ అవసరాలకు అనుగుణంగా వ్యాధి కారకాలపై పరిశోధనలు చేయాలనేది మరో లక్ష్యంగా చేర్చడం జరిగిందని చెప్పారు. సాధారణంగా రోగులు లేదా చిన్న పిల్లల చికిత్స కోసం విరాళాలు అందిస్తుంటారని అయితే డా. ప్రసాద్ సైన్స్ పరిశోధనలకు విరాళం ఇవ్వడానికి ముందుకు రావడం సంతోషదాయకమని అన్నారు. శివరాత్రి పర్వదినాన ఇంతటి మంచి కార్యక్రమానికి స్వీకారం చుట్టడం శుబదాయకమనీ కొనియాడుతూ కళ్యాణి ప్రసాద్ క్యాన్సర్ పై పోరాడి విజయాన్ని సాధించిన పిమ్మట ఈ నిర్ణయం తీసుకోవడాన్ని అభినందించారు. ఇలా అందించిన విరాళంలో ప్రతి పైసాను సద్వినియోగం చేస్తామని హామీ ఇచ్చారు. డా.రాఘవేంద్ర కళ్యాణి ప్రసాద్ దంపతులను బాలకృష్ణ శాలువా మెమెంటోలతో సన్మానించి సత్కరించారు. కళ్యాణి ప్రసాద్ మాట్లాడుతూ.. క్యాన్సర్ వ్యాధితో పోరాడి విజయాన్ని అందుకోవడానికి వైద్యులు చేసిన కృషి ఎంతో ఉందని నిర్విరామంగా పని చేసే వైద్యుల కారణంగానే తాను నేడు సాధారణ జీవనాన్ని సాగించగలుగుతున్నానని అన్నారు. క్యాన్సర్‌లపై జరిగ పరిశోధనలతో భవిష్యత్తులో మరింత మేలు జరుగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. డా. రాఘవేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. జన్మకొకసారి శివరాత్రి అన్నట్లు తన జీవితంలో ఎన్నో శివరాత్రులు జరుపుకొన్నప్పటికీ నేటి ఈ శివరాత్రి ఎంతో ప్రాధాన్యత కలిగినదిగా అభివర్ణించారు. డా రాఘవేంద్ర ప్రసాద్, కళ్యాణిలను బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌తో అనుసంధానం చేయడానికి సహాయ పడిన గుత్తికొండ ఠాగూర్‌ను సత్కరించారు. తలసేమియా రోగుల కోసం ఎన్‌టీఆర్ ట్రస్టు నిర్వహించే రక్తదాన కార్యక్రమాలను, కర్నూలులో నిర్వహించే మోక్షజ్ఞ ఆర్గనైజేషన్ నిర్వహకులు యస్ మోతిలాల్, ఉదయ్ ప్రకాష్, జావీద్ బేగ్, నాగ సూరి, శివ తదితరులు క్యాన్సర్ రోగుల కోసం అందించిన 50 వేల రూపాయల చెక్కును బాలకృష్ణ అందుకొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు బోర్డు సభ్యులు డా జెయస్ ఆర్ ప్రసాద్, ఎం డి,డా.టి సుబ్రహ్మణ్యేశ్వర రావు, చైర్మెన్, ఇండో అమెరికన్ క్యాన్సర్ రీసెర్చ్ ఫౌండేషన్ డా మోహనే రావు, డా.శశికిరణ్,హెఓడీ, మెడికల్ ఆంకాలజీ విభాగం, డా.సెంధిల్ రాజప్ప, ఎం ఎస్, డా. ఫణి కోటేశ్వర రావు పలువురు వైద్యులు, వైద్యేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మహాశివరాత్రి పూజలు



నవతెలంగాణ-బేగంపేట్

వెస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన సుబ్రమణ్య స్వామి దేవాలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించామని, ఆలయ చైర్మెన్ రేపాల వెంకటేశ్వర్లు, ఆలయ ఈఓ అరుణ కుమారిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో శివుని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఆసకారాలు జరగకుండా ఏర్పాట్లు చేయడంతో భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. రుద్రాభిషేకం, ఏకరుద్రాభిషేకం, హారతి మంత్రపుష్పం, 108 కలశాలతో అభిషేకం వంటి పూజలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పి. నర్సింగ్, రాంమోహన్, కె. పరమేష్, కె. పద్మజా, పి.బాల్రాజ్, పి.శ్రీనివాస్, ఎక్స్ అఫిసియో మెంబర్ టీ. రాజేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

11
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
గురువారం ఫిబ్రవరి 27, 2025 www.navatelangana.com

ఆలయాన్ని సందర్శించిన మల్కాజిగిరి కోర్టు న్యాయమూర్తి..



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్ మల్కాజిగిరి కోర్టు న్యాయమూర్తి శ్రీ వియ్యాపు వరుణ్ తేజ్ పరమశివుడు దర్శనార్థం నేరడమేట్ ప్రధాన రోడ్డులో ఉన్నటువంటి శ్రీ అన్నపూర్ణ సాహిత కాశీ విశ్వనాథ దేవ స్థానాన్ని దేవుడి దర్శనార్థం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా సాధర స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి గర్భగుడిలోకి ఆహ్వానించి దేవుడి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు న్యాయమూర్తికి అందజేశారు. ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ నిర్వా హకులు న్యాయమూర్తిని ఘనంగా సన్మానించారు. ఆలయాన్ని సందర్శించడం చాలా సంతోషకరమైన విషయమనీ తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

మైనర్ బాలికపై వృద్ధుడు లైంగిక దాడి



నవతెలంగాణ-అంబర్‌పేట

ఓ మైనర్ బాలికను మభ్యపెట్టి వృద్ధుడు లైంగిక దాడికి పాల్పడిన సంఘటన బుధవారం నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కాచిగూడలో బసంతు అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉండే 60 ఏండ్ల వృద్ధుడు, అతని ఇంటి సమీపంలో ఉన్న 9వ తరగతి చదివే బాలిక(14)పై కన్నేశాడు. ఆ బాలికకు మాయ మాటలు చెప్పి అపార్ట్‌మెంట్‌లోకి పిలిచి లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక భయాందోళనలతో ఉండటాన్ని కుటుంబ సభ్యులు గమనించి ఆరా తీయగా జరిగిన విషయాన్ని చెప్పింది. దీంతో బాలిక కుటుంబ సభ్యులు నారాయణగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలికపై లైంగికదాడికి పాల్పడిన వృద్ధుడిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. బాలికను భరోసా సెంటర్‌కు పంపించి, స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయించారు. ఈ కేసులో రాజీ ప్రయత్నాలు సాగుతున్నట్లు సమాచారం. ఈ కేసును ఎస్సై నాగరాజు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా మహాశివరాత్రి వేడుకలు













నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం 132-జీడిమెట్ల డివిజన్ అంగడిపేటలోని శ్రీ దుర్గా చిదంబర నటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన విశేష పూజలకు బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి పంచామృత అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.. కోరిన కోర్కెలు తీర్చే దైవం ఆ భోళా శంకరుడని, స్వామి వారి కరుణాకటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా అష్టైశ్వర్యములతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలె శ్రీకాంత్, జగద్గిరిగుట్ట వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మెన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు కాలే గణేష్, బాల మల్లేష్, పులిమహేష్, ఆర్.మల్లా గౌడ్, అనిల్, లోకేష్, రామ్‌గౌడ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పలు శివాలయాలలో భక్తులతో కిటకిటలాడాయి. కూకట్ పల్లి నియోజకవర్గంలోని వసంతనగర్ విశ్వనాథ స్వామి ఆలయం, మూసాపేట్ పాపనాశేశ్వర ఆలయం, ఫతేనగర్‌లోని శ్రీ శివాలయం దేవాలయంలో బుధవారం నిర్వహించిన మహశివరాత్రి వేడుకలకు కూకట్ పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమకుమార్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, భోగాది వెంకటేశ్వర రావు, కలిగినిడి ప్రసాద్, వీరు, భరత్ గౌడ్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బేగంపేట్

సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని అమీర్‌పేట్ డివిజన్‌లోని వినాయక స్వామి బన్సీలాల్ పేట్ డివిజన్‌లోని మల్లికార్జున స్వామి దేవాలయాలను సందర్శించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి డా.కోట నీలిమ దర్శించుకున్నారు. ఆమెకు దేవాలయ ఈవో నరేందర్ రెడ్డి, ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవతామూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. స్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో సనత్ నగర్ నియోజకవర్గాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని కోట నీలిమ పేర్కొన్నారు.

నవతెలంగాణ-చర్లపల్లి

మహా శివరాత్రి సందర్భంగా బుధవారం వాసవి శివ నగర్ కాలనీలో శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం లో శివునికి అభిషేకం చేసి పూజలో కుషాయిగూడ పోలీస్ స్టేషన్ సీఐ భాస్కర్ రెడ్డి, ఎస్ఐ హనుమాన్ నాయక్, వెంకన్న, మేడ్చల్ మల్కాజగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి, అశోక్ గుప్తా, చంద్ర శేఖర్ రెడ్డి, సంతోష్ గుప్తా, సంజయ్ గౌడ్, రజోద్, పోలీస్ సిబ్బంది కాలనీవాసులు భక్తులు తదితరులున్నారు.

నవతెలంగాణ-పెట్ బషీరాబాద్

కొంపల్లి పరిధిలోని అంగడిపేటలో వెలసిన శ్రీ దుర్గా చిదంబరం నటనేశ్వర్ స్వామి ఆలయం నందు శివరాత్రి వేళ సుమారుగా ఒక లక్షకు పైగా మంది భక్తులతో ఆలయం కిటకిటలాడింది. క్యూ లైన్ లో అనేకమంది భక్తులు గంటల తరబడి దర్శనం కోసం వేచి దేవుడి దర్శించుకున్నారు. ఈ యొక్క గుడిని 138 సంవత్సరాల క్రితం శ్రీ రాంప్రసాద్ దీక్షిత్ అనే పీడబ్ల్యుడి చీఫ్ ఇంజనీర్ ఉత్తరప్రదేశ్ నుంచి హైదరాబాద్ ఫోక్స్ సాగర్ చెరువు నిర్మాణం నిమిత్తం బదిలీపై వచ్చిన ప్రభుత్వ ఉద్యోగి ఈ ఆలయాన్ని నిర్మించారు. ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. తరచూ అన్నదాన సేవాలు, గుడి నిర్వహణ పూర్తిగా స్వచ్ఛందంగా దీక్షిత్ కుటుంబ సభ్యులు చూసుకుంటున్నారని ఆలయ నిర్వాహకులు జిఎస్వి దీక్షిత్, కాకాని కుటుంబ సభ్యులు తెలిపారు. గుడి యందు భక్తుల తాకిడి వలన ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ట్రాఫిక్ సమస్యలు ఏర్పడకుండా పెట్ బషీరాబాద్ పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐలు విజయ వర్ధన్, నాగ రాజు, ఎస్ఐలు శ్రీనివాస్, నవీన్ రెడ్డి, కానిస్టేబుల్ బాలరాజు, శివ కృష్ణ, యాదగిరి, సౌజన్య, శుభం, శ్రీనివాస్ నాయక్ లు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న ప్రముఖ న్యాయవాది నరసింహారావు, సేవ యూత్ అధ్యక్షులు రచ్చ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కమలానగర్‌లో..

గోల్నాక డిజన్ పరిధిలోని కమలా నగర్ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ దంపతులు, నాయకులు నర్సింగ్ యాదవ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ ఆరోగ్యానికి కేంద్ర బిందువు ఇండియా



● కేంద్ర మంత్రి జే.పి.నడ్డా

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రపంచ ఆరోగ్యానికి కేంద్ర బిందువు ఇండియా అని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, రసాయనాలు, ఎరువులశాఖ మంత్రి జే.పి.నడ్డా అన్నారు. అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ హెల్త్ డైలాగ్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి ప్రపంచ ఆర్థిక వేదిక ఇండియా డిజిటల్ హెల్త్ యాక్టివేటర్‌ను ప్రారంభించి మాట్లాడారు."మానవ-కేంద్రీకృత సంరక్షణతో పాటు సాంకేతికతను ఉపయోగించడం ద్వారా ప్రపంచ ఆరోగ్య సంరక్షణ విప్లవానికి నాయకత్వం వహించడానికి భారతదేశం సిద్ధంగా ఉంది. మన జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా ఉండటంతో పాటుగా ఇండియా, అంతకు మించి ఆరోగ్య సంరక్షణ సేవలను చేరువ చేయటం, అందరికి అందుబాటులో ఉంచటం, నాణ్యమైన సేవలను అందించటం పెంచుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ వ్యవస్థాపకులు డాక్టర్ ప్రతాప్ సిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ ప్రీతిరెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి, కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, అపోలో హాస్పిటల్స్ అధ్యక్షుడు, సీఈఓ డాక్టర్ మధు శశిధర్, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్, తదితరులు పాల్గొన్నారు.

అంజన్‌కుమార్ యాదవ్ వ్యాఖ్యలను వక్రీకరిస్తున్నారు



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ వ్యాఖ్యలను కొందరు తప్పు పట్టే విధంగా వక్రీకరించి మాట్లాడుతున్నారని యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చక్రధర్ యాదవ్ అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. అంజన్‌కుమార్ యాదవ్ ఏ కులాన్నీ కించ పరిచేలా మాట్లాడలేదనీ, కేవలం ఆయన ఆవేదనను మాత్రమే వ్యక్తం చేశారని తెలిపారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ కోసం ఎంతో కష్ట పడ్డాను.. సేవ చేశాను అని చెప్పుకున్నారని తెలిపారు. అంజన్‌కుమార్ యాదవ్‌ను రాజకీయంగా ఎదగనివ్వకుండా ఎవరైతే ఆయనను ఆవరోధిస్తున్నారో.. ఇబ్బంది పెడుతున్నారో.. వారి పేర్లను మాత్రమే ఉద్ఘాటించారనీ, వారిని మాత్రమే విమర్శించారని తెలిపారు. కొన్ని మాధ్యమాల్లో ఒక కులాన్ని దూషించేలా చూపడం సరికాదన్నారు. ఈ విషయాన్ని అన్ని కులాల వారు అర్థం చేసుకోవాలని కోరారు. మంచి చెడు అనేవి అన్ని కులాల్లో ఉంటాయ నీ, మంచిని గ్రహించి, చెడును విమర్శిస్తారనీ, అంజన్‌కుమార్ యాదవ్ కూడా అలాగే విమర్శించారు తప్పితే ప్రత్యేకించి ఒక కులాన్నీ.. ఎక్కడా దూషించలేదని పేర్కొన్నారు.

వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలన పోస్టర్ విడుదల



నవతెలంగాణ-హయత్‌నగర్

వెట్టి చాకిరి నిర్మూలనకు రాచకొండ పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని హయత్ నగర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజుగౌడ్ తెలిపారు. బుధవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో పోస్టర్ విడుదల చేశారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ నేటికీ మన జిల్లాలో వెట్టి చాకిరీ కొనసాగుతున్నదని వెట్టి చాకిరీ నిర్మూలన చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని దివ్య, దిశ సంస్థ పునరుద్ధరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలన చట్టం గురించి ప్రజలకు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలి. బాండెడ్ లేబర్ (మానవ అక్రమ రవాణా) మానవ అక్రమ రవాణా , బాల కార్మికులు అయి ఉండోచ్చు. వారిని గుర్తించి వారిని హింసకు దోపిడీ కి గురికాకుండా స్వేచ్ఛ గా గౌరవంగా జీవించడం కోసం మనందరం వారికి రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు వెంకట్ రెడ్డి, లింగా రెడ్డి, దివ్య దిశ సంస్థ వాలంటీర్లు శంకర్, సీమ తదితరులు పాల్గొన్నారు.

మార్జినోళ్ళు కథా సంపుటికి మాడభూషి రంగాచార్య స్మారక సాహితీ పురస్కారం



నవతెలంగాణ-కల్చరల్

శ్రీనివాస్ గౌడ్ రచించిన మార్జినోళ్ళ కథా సంపుటికి డాక్టర్ మాడభూషి రంగాచార్య స్మారక సాహితీ పురస్కారం ప్రధాన సభ రవీంద్ర భారతి లోని సమావేశ మందిరంలో భాషా సాంస్కృతిక శాఖ, మాడభూషి రంగాచార్య స్మారక సంఘం నిర్వహణలో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ కథా రచయిత విహారి పురస్కారం సంస్థ పక్షాన బహుకరించి మాట్లాడారు. మార్జినోళ్ల సంపుటిలో పన్నెండు కథలలో వాస్తవికతను దగ్గరలో ఉన్నాయన్నారు. దిగువ వర్గ ప్రజల జీవితాలను అతి దగ్గర నుంచి పరిశీలించి శ్రీనివాస్ గౌడ్ అక్షర రూపం ఇచ్చారని వివరించారు. సభకు అధ్యక్షత వహించిన సాహితీ వేత్త సుధామ మాట్లాడుతూ రంగాచార్య తెలంగాణ సాహిత్య వనంలో తన రచనతో పరిమళం అద్దారు అని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులు రెండు దశాబ్దాలుగా పది వేల నగదు ఉత్తమ కథా రచయితకు బహుకరిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాళేశ్వరం శంకరం మార్జినోళ్ల కథా సంపుటిలోని కథలను పరిచయం చేశారు. ఈ సందర్భంగా నేటి కాలపు మేటి కథకులు 5వ భాగం ఆవిష్కరించారు. మాడభూషి లలితా దేవి కార్యక్రమ నిర్వహణ చేశారు.

పరమేశ్వరుడికి పాలాభిషేకం..



నవతెలంగాణ, బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న శ్రీశ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం కొత్తపేట్ వెంకటాపురం గ్రామ సరిహద్దుల్లో గల నూతనంగా నిర్మించిన కాశీ విశ్వనాథ స్వామికి బాలాపూర్ ఇన్‌స్పెక్టర్ ఎం.సుధాకర్ ప్రత్యేకంగా పాలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శ్రీనివాస్, జానీ భాషా, ఆలయ కమిటీ అధ్యక్షులు సిల్వేరి సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని పున:నిర్మించడానికి తమ పార్టీ కట్టుబడి ఉంది

● ఇంక్విలాబ్ సేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎం.హుస్సేన్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



దేశ యువతకు సాధికారత కల్పించడానికి, సమగ్రత, నిర్భయ నాయకత్వం ఆధారంగా దేశాన్ని పున:నిర్మించడానికి ఇంక్విలాబ్ సేన పార్టీ కట్టుబడి ఉందని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఎం.ఎం.హుస్సేన్ అన్నారు. తమ ఉద్యమంలో చేరేందుకు ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న ఔత్సాహిక యువ నేతలకు ఇంక్విలాబ్ సేన పార్టీ తరఫున బుధవారం స్వాగతం పలికినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయం, సమానత్వం, పురోగతి, ఆదర్శాల పట్ల వారి నిబద్ధత సమాజంలో అర్థవంతమైన మార్పును తీసుకురావాలనే తమ సంకల్పాన్ని బలపరుస్తుందన్నారు. ఈ విస్తరణలో కీలక పాత్ర పోషించిన ఈ చైతన్యవంతమైన వ్యక్తులకు, నాయకులకు అభినందనలు తెలియజేస్తున్నామన్నారు.



టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) బుధవారం విజయ్ ఆనంద్ క్రికెట్ గ్రౌండ్‌లో జరిగిన ఫాస్ట్ బౌలర్స్ సూపర్ ఫోర్టీ సెలక్షన్స్‌కు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ పార్లమెంట్‌సభ్యులు అసదుద్దీన్ ఒవైసీ, స్టార్ ఇండియన్ క్రికెటర్ మొహమ్మద్ సిరాజ్, ప్రకాష్, ఇతర విశిష్ట అతిథులు హాజరయ్యారు. ఎంఎస్కే ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడమీ వ్యవస్థాపకులు ఎంఎస్కే ప్రసాద్ పేద కుటుంబాలకు చెందిన ప్రతిభ కలిగిన యవకులకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడాన్ని వారు ప్రశంసించారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

జియాగూడ స్లాటర్ హౌస్‌ను ఆధునీకరించాలి

● సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ అబ్బాస్..
● కమేల కార్మికులతో రౌండ్ టేబుల్ సమావేశం..



నవతెలంగాణ-ధూల్‌పేట్



జియాగూడలోని స్లాటర్ హౌస్‌ను వెంటనే ఆధునీకరించాలని సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ అబ్బాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కమేల కార్మికుల నాయకులతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. జియాగూడ స్లాటర్ హౌస్ ఆధునీకరించడంలో ప్రభుత్వాల నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. టీడీపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అధికా రంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఆధునీకరిస్తామని చెబుతూ కాలం వెలదీస్తూ కార్మికులను మోసం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అభివృద్ధి చేస్తారని చూస్తున్న నేటికీ ఆటిూసే ఎత్తకపోవడం విచారకరమన్నారు. దీంతో స్లాటర్ హౌస్ అభివృద్ధి, కార్మికుల కు కనీస సౌకర్యాల కల్పనకు నోచుకోవడంలేదన్నారు. స్లాటర్ హౌస్ అభివృద్ధికి కార్మికులంతా ఐక్య ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ ఆధునీకరణ అభివృద్ధికి అంతా ప్రభుత్వ మే బాధ్యత వహించాలన్నారు. రూ.40 కోట్లు ఖర్చుతో గౌలిపుర కమేల నిర్మించి 15 ఏండ్లు గడిచినా ప్రారంభించకపోవడంతో సంబంధం లేని అనామికులు నేడు ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితులు రాకుండా ఉండాలంటే కార్మికులంతా ఏకమై ఉద్యమ రూపకల్పన చేసుకొని ముందుకు రావాలని సీపీఐ(ఎం) పార్టీ కార్మికులకు అండగా ఉంటుందని తెలిపారు. స్లాటర్ హౌస్ కార్మిక సంఘం నాయకులు షేక్ ఫిరోజ్ ఖురేషి, మొహమ్మద్ హబీబ్ ఖురేషి, గజ్జి మల్లేష్ యాదవ్, నోముల సైదులు యాదవ్, జె.తారా బాయి, రవి, సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రావణ్ కుమార్, సీపీఐ(ఎం) కార్వాన్ జోన్ కన్వీనర్ జీ.విట్టల్ తదితరులు మాట్లాడు తూ.. 50 ఏండ్లుగా నడుస్తున్న ఈ స్లాటర్ హౌస్ నేటికీ ఎటువంటి అభివృద్ధి చెందకపోవటానికి ప్రభుత్వాల నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. కటిక వృత్తిదారులు, మాంస విక్ర యదారులు, ఆటోలు, గొర్లు-మేకలను సరఫరా చేసే ట్రాలీలు.. వంటి వివిధ రకాల కార్మికులు వేల మంది కార్మికులు ఈ స్లాటర్ హౌస్‌పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారన్నారు. అంతేకాక ఇతర పనులు చేసుకుంటూ కొన్ని వేల మంది ఈ కమెలపై ఆధారపడి జీవిస్తున్నారని ఆరోపించారు. నిత్యం జన సందోహంతో కిటకిటలాడే ఈ స్లాటర్ హౌస్ ప్రాంతంలో రోడ్లు, పార్కింగ్ స్థలాలు సరిపోక సామాన్య ప్రజలు సైతం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే స్లాటర్ హౌస్ ఆధునీకరించి పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ సమస్యను నివారించాలన్నారు. ప్రజలకు సరిపోయే సౌచాలయాలు, డ్రింకింగ్ వాటర్ ఏర్పాటు చేయాలని, ఆటోలకు ట్రాలీలకు అక్రమ చలాన్లు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమెలా సంఘ నాయకులు, కార్మిక నాయకులు, 40 మంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రేడియో గ్రాఫర్స్‌కు అత్యాధునిక పరికరాలపై అవగాహన కలిపిస్తాం

ఇండియా సొసైటీ ఆఫ్ రేడియో గ్రాఫర్స్ అండ్ టెక్నాలజిస్ట్ ప్రెసిడెంట్ ఎ.యం. అన్సారి

నవతెలంగాణ-ముషీరాబాద్



రాష్ట్ర వ్యాప్తంగా రేడియో గ్రాఫర్స్‌కు అత్యాధునిక పరికరాలైన ఏఐ సాఫ్ట్‌వేర్‌పై అవగాహన కలిపిస్తామని ఇండియా సొసైటీ ఆఫ్ రేడియో గ్రాఫర్స్ టెక్నాలజిస్ట్ ప్రెసిడెంట్ ఎ.యం అన్సారి అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలో ఇండియా సొసైటీ ఆఫ్ రేడియో గ్రాఫర్స్ టెక్నాలజిస్టల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఇండియన్ సొసైటీ ఆఫ్ రేడియోగ్రాఫర్స్ అండ్ టెక్నాలజిస్ట్ కమాండర్ నేషనల్ సెక్రెటరీ కోఆర్డినేటర్ డాక్టర్ కే.జే డానియల్, నేషనల్ వెల్ఫేర్ సెక్రెటరీ, శ్రీ కుమార్ చంద్రన్, గవ ర్నింగ్ బాడీ మెంబర్ టోనీ ఆంటోనీ ఆధ్వర్యంలో రేడియో గ్రాఫర్స్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఎయం అన్సారి, ఉపాధ్యక్షులుగా ఎండి.అహ్మద్ మొయినుద్దీన్, రహీమా సుల్తానా, సెక్రటరీ గడ్డం గంగాధర్, ఫైనాన్స్ సెక్రటరీ లింగరాజు బండి, లీగల్ అడ్వైజర్ ఎం.శ్రీనివాస్, జాయింట్ సెక్రెట రీ ఆర్. మోహిని, బి.సురేష్, జేమ్స్ జార్జ్, విద్యాసాగర్, ఎక్స్ అఫీషి యో మెంబర్స్ సయ్యద్ సుజాత అలీ, కేప్రభాకర్ గౌడ్, స్టేట్ ఎగ్జి క్యూటివ్ మెంబర్స్ మహాదేవ్ చిళ్ళల్, పాండురంగారెడ్డి, మానస గుంటూరు రమేష్ రాజేంద్రప్రసాద్, రామకృష్ణ, ఓబులేష్, ఖరార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లా డుతూ రాష్ట్రంలో మహిళా విభాగం కన్వీనర్ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర వ్యాప్తంగా కోఆర్డినేషన్ మహిళల సభ్యుల సంఖ్యను పెంచ డం వారికి ఉన్న ప్రత్యేక సమస్యలను గుర్తిస్తామన్నారు. ఉద్యోగుల సమస్యలు అకాడమిక్ క్లాస్‌లతో పాటు సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సమన్వయం చేస్తూ ప్రచారం చేయడం రేడియో గ్రాఫర్ సమస్యలు పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పిస్తామన్నారు. ఇంటర్నేషనల్ విదేశీ ఉద్యోగ అవకాశాలకు సహకారం అందించి ఉద్యోగ అవకాశాల గురించి రాష్ట్రవ్యాప్తంగా సెమినార్లు ఏర్పాటు చేస్తామన్నారు. జాబ్ మేళాలు నిర్వహిస్తామని రాష్ట్రవ్యాప్తంగా ప్రోగ్రామ్ క్యాలెండర్ తయారు చేసి జాబ్ క్యాలెండర్‌కు పోరాడుతామని తెలిపారు.

కుల దురహంకార హంతకులను కఠినంగా శిక్షించాలి

● కులాంతర వివాహితుల రక్షణ చట్టం చేయాలి
● రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



నవతెలంగాణ-ముషీరాబాద్

కులదురహంకార హంతకులను కఠినంగా శిక్షించాలని, కులాంతర వివాహితుల రక్షణ చట్టం చేయాలని దళిత బహుజన మహిళ విద్యార్థి ప్రజాసంఘాల సమావేశంలో పలువురు వక్తలు తెలిపారు.కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నందుకు వడ్లకొండ కృష్ణ(మాల బంటి) అనే దళిత యువకుని కుల దురహంకారహత్యను ప్రజలు ప్రజాసంఘాలు రాజకీయ పార్టీలు ఖండించాలని తక్షణమే కృష్ణ భార్య భార్గవి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని పలు ప్రజాసంఘాల నేతలు డిమాండ్ చేస్తూ బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దళిత బహుజన మహిళ విద్యార్థి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కులనిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరం అభినవ్ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో బాధితురాలు వడ్లకొండ కృష్ణ భార్య భార్గవి, తండ్రి డేవిడ్, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు బి.చెన్నయ్య, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు ఏసురత్నం, మారుపాక అనిల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులాంతర వివాహాలు చట్ట బద్ధమైనవేనని తెలిపారు. రాష్ట్రంలో 11ఏండ్లలో 128 కుల దురహంకార హత్యలు జరిగాయన్నారు. కులాంతర వివాహితులకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలనీ కులాంతర ప్రేమ పెండిండ్లు సందర్భంగా పోలీసుల నిర్లక్ష్యం జరుగుతుందన్నారు. వడ్లకొండ కృష్ణ (మాలబంటి)ని అత్యంత క్రూరంగా కొట్టి చంపేశారని సూర్యాపేట నగరంలో జరిగిన ఈ ఘటనపై అనేక దళిత, బహుజన, కుల సంఘాలు, మహిళ, విద్యార్థి ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున స్పందించాయని తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా నిలబడి న్యాయ పోరాటాన్ని చేస్తామన్నారు. కృష్ణ భార్య భార్గవికి ప్రభుత్వ ఉద్యోగం వారికి ఇండ్ల స్థలం ఇల్లు కృష్ణ తండ్రికి ప్రభుత్వ పెన్షన్ ఇవ్వాలన్నారు. సూర్యాపేటలో పాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి మాల బంటి హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సూర్యాపేటలో వడ్లకొండ కృష్ణ ఆత్మగౌరవ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. బాధితురాలు వడ్లకొండ కృష్ణ భార్య భార్గవి మాట్లాడుతూ కులాంతర మతాంతర వివాహాలు చేసుకుంటే అంత తప్పు అని ప్రశ్నించారు. ఇంత క్రూరంగా వెంటాడి హత్య చేస్తారా అని మండిపడ్డారు. ఇటువంటి దుర్మార్గమైన చర్యలను తీవ్రంగా ఖండిస్తూ దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులకు త్వరగా శిక్ష పడే విధంగా చూడాలని నాలాంటి పరిస్థితి ఇంకెవరికి రాకుండా కఠిన చట్టాలు తేవాలన్నారు. కుల దురంకారహత్యలు నిందితులకు కఠిన శిక్షలు పడే విధంగా పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రాంప్రసాద్, చైతన్య మహిళా సంఘం నేత జయ, కుల నిర్మూలన పోరాట సమితి(కేఎన్‌పీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రప్ప, పాలిటెక్నిక్ ఎస్సీ,ఎస్టీ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు సైదులు, పీఓడబ్ల్యూ రాష్ట్ర నేతలు స్వరూప అనూష, కులనిర్మూలన సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎండీ వహీద్, డీఎల్ క్రిష్ణ చంద్, బహుజన సాహిత్య అకాడమీ నల్ల రాధాకృష్ణ, తదితర సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక రుగ్మతలపై పోరాటం..

నేషనల్ రైట్స్ మూమెంట్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ జాతీయ చైర్మెన్ డాక్టర్ ఎం.పి.రాజేష్ ఖన్నా

నవతెలంగాణ-ధూల్‌పేట్



సామాజిక రుగ్మతలపై పోరాటం చేస్తున్నామని నేషనల్ రైట్స్ మూమెంట్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ జాతీయ చైర్మెన్ డాక్టర్ ఎం.పి.రాజేష్ ఖన్నా ఆచారియర్ అన్నారు. అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమా వేశం రాయల్ కాలని పెరల్ సిటీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ తెలంగాణ విభా గం చైర్మెన్‌గా మహ్మద్ షాబుద్దీన్, వర్కింగ్ టీమ్ గవర్నర్‌గా ఇష్రత్ ఫాతీమాకు నియా మకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం సమాజం లో చోటు చేసుకుంటున్న నేరాల నివారణ, వరకట్న వేధింపులు, అత్యాచార ఘటనలు, మహిళలకు ఆత్మరక్షణ, బాల్య వివాహాలు, బాల కార్మికులు, మహిళలకు రక్షణపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అంటే కాకుండా తదితర అంశాలలో అసోసియేషన్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నామన్నారు. సామాజిక పరిణామాలపై పరిస్థితులను అధిగమించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జాతీయ ఎగ్జిక్యూటివ్ చైర్మెన్ డాక్టర్ మహ్మద్ సాహిల్ ఖాన్‌తో పాటు నాగేశ్వరీ, వెంక టేష్, మక్సూద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో

మారుమోగిన కీసరగుట్ట

● కీసరగుట్ట స్వామివారిని దర్శించుకోవడానికి భారీగా తరలివచ్చిన భక్తులు
● స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు
● జాతరలో పోలీసుల గట్టి బందోబస్తు



స్వామి వారి కల్యాణంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి దంపతులు





శివలింగాలకు భక్తుల పూజలు

హరహర మహాదేవా శంభో శంకర అంటూ శివనామ స్మరణతో కీసరగుట్ట పరిసర ప్రాంతం భక్తులతో పులకించిపోయింది. నగరంలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు ఉదయం నుండే ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. శివలింగాలకు భక్తులు అభిషేకాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

నవతెలంగాణ-కీసర

కన్నుల పండువగా శ్రీ భవాని శివదుర్గ శ్రీరామలింగేశ్వర స్వామి వార్ల కళ్యాణం.. శ్రీ భవాని శివదుర్గ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవ రాత్రి వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య కన్నుల పండువగా నిర్వహించారు. ప్రభుత్వ పరంగా స్వామివారికి పట్టు వస్త్రాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి దంపతులు, ఎమ్మెల్యే మల్లారెడ్డి తీసుకువచ్చారు.. పట్టు వస్త్రాలను అలంకరించిన వేదపండితులు, కన్నుల పండువగా కళ్యాణం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో ఆలయా చైర్మెన్ తటాకం నారాయణ, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఆలయ ట్రస్టుబోర్డు సభ్యులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్వామివారి సేవలో ప్రముఖులు..

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వక స్వామివారిని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, న్యాయమూర్తులు, అధికారులు దర్శించుకున్నారు. యాగశాలలో చైర్మెన్ తటాకం నారాయణ శర్మ ప్రముఖులను స్వామివారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని ఆశీర్వచనలను అందించారు.



శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి అఖండ జ్యోతి యాత్ర ప్రారంభం

నవతెలంగాణ-అంబర్‌పేట



భగవన్నామస్మరణ చేస్తూనే సమాజ సేవలో ఉంటూ ఆధ్యాత్మికతను పెంపొందించుకోవచ్చునని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సూచించారు. యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని యాత్ర కమిటీ చైర్మెన్ సద్ది వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన 31వ అఖండ జ్యోతి రథయాత్ర ను బుధవారం బర్కత్పుర యాదాద్రి భవన్ వద్ద కేంద్ర మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ నిరంతరం భక్తిభావంతోనే పుణ్య ఫలం లభిస్తుందని, ఎన్ని పనులున్నా భగవంతుని సన్నిధిలో కాసేపు గడపడానికి సమయాన్ని కేటాయించాలని చెప్పా రు. రథయాత్ర మార్చి 1న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంకు చేరుకుంటుందని యాత్ర కమిటీ చైర్మెన్ సద్ది వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీకాంత్ పడాల, యం.ఎస్. ధరణి, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్. గౌతంరావు, కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్. నంద కిషోర్ యాదవ్, చిట్టి శ్రీధర్, సుభాష్ పటేల్, బుచ్చిరెడ్డి, చంద్రశేఖర్రావు, దిడ్డి బాలాజీ, సత్య నారాయణ గౌడ్, లక్ష్మారెడ్డి, ఉపేందర్రావు, దుగ్యాల పవన్ కుమార్, బొమ్మల సుదీష్ కుమార్, ఎ.గణపతి తదితరులున్నారు.

కంటోన్మెంట్‌లో శివాలయాల్లో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

మహా శివరాత్రి సందర్భంగా బుధవారం కంటోన్మెంట్‌లోని పలు శివాలయాలో పోటెత్తిన భక్తులు. కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ కూడా పలు దేవాలయాల్లో సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు జంపనను సన్మానించారు. అలాగే సుబ్రమణ్య స్వామి దేవాలయంలో వెంకటేశ్వర పెరమాల దేవస్థానం ధర్మకర్త పి నరేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. తాడ్బంద్ శివాలయంలో మాజీ ఉపాధ్యక్షుడు కేశవ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి శివ పార్వతి కల్యాణాన్ని కూడా స్టేషన్‌కు ఏర్పాటు చేశారు.

శివనామస్మరణతో మారుమోగిన శైవాలయాలు



ప్రేమ్‌నగర్‌లో



పటేల్‌నగర్‌లో



కాచిగూడలో



కాచిగూడలో



సుల్తాన్‌బజార్‌లో



ధూల్‌పేట్‌లో

శివాలయాలకు పోటెత్తిన భక్తులు

నవతెలంగాణ-అంబర్‌పేట

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అంబర్‌పేట ప్రేమ్ నగర్‌లోని శ్రీ ముత్యాలమ్మ నల్ల పోచమ్మ దేవాలయంలో రాష్ట్ర బీసీ విద్యార్థి విభాగం నాయకుడు రాజశేఖర్ గంగాపుత్ర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయ కమిటీ వారు చేపట్టిన నియమ నిబంధనలు పాటించాలని వారికి సహకరించాలని కోరుతూ భక్తులందరిపై పరమేశ్వరుని కరుణ కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, మహాశివుని ఆశీస్సులతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ వారు యాదగిరి, బాలయ్య, శంకర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

పటేల్ నగర్‌లో..

పటేల్ నగర్ శివాలయంలో మహాశివరాత్రి వేడుకలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ అంబర్‌పేట డివిజన్ అధ్యక్షులు ఎం.సిద్దార్థ ముదిరాజ్, తదితరులున్నారు.

కాచిగూడలో..

కాచిగూడలో మహా శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగేందర్ ధాత్రిక్ బాబ్జి ఆయన కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహా శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న కాచిగూడకు చెందిన సీనియర్ నాయకులు ధాత్రిక్ నాగేందర్ బాబ్జి, బబ్లు సింగ్, అంటో, శేషు, రాము, శ్రీనివాస్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గౌలిగూడ చమన్ శివాలయంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈపూజలో ప్రజాఏక్త పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్, ఎస్ బి.విఘ్నేశ్వర్, అనిల్ కుమార్, విజయ్ సాయి, ముఖేష్, ఉదయ్ సాయి, మను సింగ్ సోంపరి శ్రీకాంత్ ,ఎంకే నరేందర్, నరేష్ దత్వాల తదితరులున్నారు.

శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాజాసింగ్..

నవతెలంగాణ-ధూల్‌పేట్

మహా శివరాత్రి సందర్భంగా అభినవ సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రహింపురలోని బాబా గోవిందా దాస్ మఠంలో 121 జంటలతో 15వ సామూహిక మహ రుద్రభిషేకం నిర్వహించడం జరిగింది. ఉదయాన్నే రుద్ర హిమం, రుద్రాభిషేకంలో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోషామహల్ ఎంఎల్ఏ రాజసింగ్, స్థానిక నాయకులు, విద్యావంతుల రహింపురా బాబా గోవింద్ దాస్ మఠంలో అభినవ సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ నిర్వాహకులు లక్ష్మినారాయణ, మేఘరాజ్ లక్ష్మినారాయణ, పూజారి వేణుగోపాల్, రత్నపురి క్రిష్ణ, కోట బాలాజీ, హెచ్ రాజు, జిత్రి కిషన్, దత్తాత్రేయ, శివకుమార్, డీ సత్యనారాయణ, నాగరాజ్ ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు.

13 నవతెలంగాణ హైదరాబాద్
మానవి
www.navatelangana.com
గురువారం
27 ఫిబ్రవరి 2024



చిరుతిండి అంటే ఎవరికి మాత్రం ఇష్టం ఉండదు. పెద్దల నుండి పిల్లల వరకు వాటిని ఇష్టంగా తినేవారే. సాయంత్రం అలా ఏదో ఒకటి నోట్లో వేసుకోనిదే కొందరికి ఏమీ తోచదు. ఇక పిల్లల విషయంలో అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన పనే లేదు. అన్నం కంటే ముందు వీటినే ఇష్టపడతారు. టైం లేక చాలా మంది షాపుల్లో దొరికే ప్యాకెట్లను తెచ్చి ఇంట్లో డబ్బాలు నింపేస్తుంటారు. ఇవి ఆరోగ్యానికి అంత మంచివి కావు. కాబట్టి కాస్త సమయం చిక్కితే ఆరోగ్యకరమైన చిరుతిండి ఇంట్లోనే తయారు చేసి పెట్టుకోండి. రుచికి రుచి బలానికి బలం. మరి వాటి తయారీ విధానం ఎలాగో తెలుసుకుందాం.

శక్తినిచ్చే చిరుతిండి

మోరంగడ్డ హల్వా

కావాల్సిన పదార్థాలు: అర కిలో మోరంగడ్డలు (ఉడికించినవి), ఒక టీ స్పూన్ నెయ్యి, కొద్దిగా జీడిపప్పులు, కొద్దిగా బాదంపప్పులు, కొద్దిగా కిస్మిస్లు, ఒక టేబుల్ స్పూన్ నూనె, ఒక కప్పు కాచి చల్లార్చిన పాలు, పావు కప్పు పంచదార, చిటికెడు కుంకుమపువ్వు (ఇష్టం వుంటే



వేసుకోవచ్చు), అర టీ స్పూన్ కుంకుమపువ్వు.

తయారీ విధానం: ముందుగా మోరం గడ్డలను తీసుకుని శుభ్రంగా కడిగి పెట్టుకోవాలి. తర్వాత ఓ గిన్నెలో నీళ్లు, దుంపలు వేసి ఉడికించాలి. దుంపలు మెత్తగా ఉడికిన తర్వాత చల్లారబెట్టి పొట్టు తీసి తురిమి పెట్టుకోవాలి. స్టౌ ఆన్ చేసి ఓ పాన్‌లో ఒక టీ స్పూన్ నెయ్యి వేసి బాదం, జీడిపప్పు, కిస్మిస్‌లు వేసి వేయించుకుని పక్కకు పెట్టుకోవాలి. ఆ తర్వాత అదే పాన్‌లో టేబుల్ స్పూన్ నెయ్యి వేసి తురిమిన మోరంగడ్డ వేసి వేయించుకోవాలి. (మీ అవసరాన్ని బట్టి ఇంకా కొంచెం నెయ్యిని కలుపుకోవచ్చు). ఇందులోనే కాచి చల్లార్చిన పాలు పోసి బాగా కలిపి సుమారు 10 నిమిషాలు ఉడికించుకోవాలి. ఇప్పుడు చక్కెర వేసి బాగా కలపాలి (గడ్డ తీపి ఆధారంగా చక్కెరను కలిపితే బాగుంటుంది). తర్వాత కుంకుమ పువ్వు, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. ముందుగా వేయించిన డ్రై ఫ్రూట్స్‌ను ఇందులో వేసి బాగా కలపాలి. ఇక చివర్లో వేయంచిన డ్రై ఫ్రూట్స్ గార్నిష్ చేసుకుంటే మోరంగడ్డ హల్వా రెడీ!

జొన్న గుమ్మడికాయ సూప్

కావాల్సిన పదార్థాలు: జొన్నపిండి - మూడు టేబుల్ స్పూన్లు, తీపి గుమ్మడి ముక్కలు - 350 నుంచి 400 గ్రాములు, ఉల్లిగడ్డ - ఒకటి, పుదీనా ఆకులు -



అరకప్పు, సాల్ట్ - కొద్దిగా, మిరియాల పొడి - ఒకటిన్నర టేబుల్ స్పూన్లు, నెయ్యి - ఒకటిన్నర టేబుల్ స్పూన్లు, జీలకర్ర - అరటేబుల్ స్పూన్, వాము - కొద్దిగా, వెల్లుల్లి రెబ్బలు - నాలుగు, నిమ్మకాయ - ఒకటి, కొత్తిమీర తరుగు - కొద్దిగా.

తయారీ విధానం: ముందుగా స్టౌపై కడాయి పెట్టుకొని జొన్నపిండిని లో ఫ్లేమ్ మీద మంచి సువాసన వచ్చేంత వరకు వేయించుకొని పక్కనుంచుకోవాలి. ఇప్పుడు స్టౌ మీద మరో పాన్ పెట్టుకొని 750 - 800ఎంఎల్ వాటర్ పోసుకొని మరిగించుకోవాలి. నీళ్ల వేడెక్కి మరుగుతున్నప్పుడు అందులో మీడియం సైజ్‌లో కట్ చేసుకున్న తీపి గుమ్మడి ముక్కలు, కాస్త పెద్దగా తరుకున్న ఉల్లి ముక్కలు వేసి మెత్తగా ఉడికించుకోవాలి. ఒకవేళ మీకు తీపి గుమ్మడి ఇష్టం లేకపోతే బూడిద గుమ్మడిని వాడుకోవచ్చు. ఉడికించుకున్నాక పుదీనా ఆకులు వేసి కలిపి మరో మూడు నిమిషాల పాటు ఉడికించుకోవాలి. ఆ తర్వాత స్టెయినర్ సహాయంతో ఆ వాటర్‌ని ఒక బౌల్‌లోకి వడకట్టుకోవాలి. ఇప్పుడు మిక్సీ జార్ తీసుకొని అందులో వడకట్టుకున్న గుమ్మడి, ఉల్లి, పుదీనా ఆకుల మిశ్రమాన్ని వేసుకోవాలి. ముందుగా వేయించుకున్న జొన్నపిండిని కూడా యాడ్ చేసుకొని, గుమ్మడి ముక్కల మిశ్రమాన్ని ఉడికించుకున్న వాటర్‌ని కొద్దిగా పోసుకొని కాస్త బరకగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత స్టౌపై కడాయి పెట్టుకొని వడకట్టుకున్న గుమ్మడి ముక్కలు ఉడికించిన వాటర్‌ని పోసుకోవాలి. అందులో మీరు గ్రైండ్ చేసుకున్న మిశ్రమాన్ని కలుపుతూ కొద్దికొద్దిగా యాడ్ చేసుకోవాలి. ఆ తర్వాత మీడియం ఫ్లేమ్ మీద మిశ్రమం చిక్కగా మారేంత వరకు ఉడికించుకోవాలి. అలా ఉడికించుకునేటప్పుడే అందులో రుచికి సరిపడా సాల్ట్, మిరియాల పొడి వేసుకొని కలిపి ఉడికించాలి. సూప్ రెండు, మూడు పొంగులు రాగానే మంటను లో ఫ్లేమ్‌లోకి పెట్టుకొని మరిగించుకోవాలి. ఇప్పుడు ఇంకో స్టౌవ్ మీద ఒక చిన్న కడాయి పెట్టుకొని నెయ్యి వేసుకోవాలి. అది కరిగి కాస్త వేడయ్యాక జీలకర్ర, వాము వేసి వేయించుకోవాలి. తర్వాత సన్నగా కట్ చేసుకున్న వెల్లుల్లి తరుగు వేసుకొని లైట్ గోల్డెన్ కలర్ వచ్చేంత వరకు వేపుకొని స్టౌ ఆఫ్ చేసుకోవాలి. దీన్ని మరుగుతున్న సూప్‌లో పోసుకొని బాగా మిక్స్ చేసుకోవాలి. చివరగా కొద్దిగా కొత్తిమీర తరుగు చల్లుకొని, నిమ్మరసం పిండుకొని వేడివేడిగా సర్వ్ చేసుకుంటే చాలు.

నట్స్ లడ్డూ

కావాల్సిన పదార్థాలు: వేయించిన పల్లీలు - కప్పు, ఖర్జూరాలు - నాలుగు ముక్కలు, ఏలకులు - రెండు, ఆర్గానిక్ బెల్లం - టేబుల్ స్పూను.

తయారీ విధానం: పల్లీలు, ఏలకులను



గ్రైండర్లో మెత్తగా పొడి చేసుకోవాలి. ఈ మిశ్రమానికి బెల్లం, గింజలు లేని ఖర్జూరం వేసి మళ్ళీ మిక్సీ పట్టాలి. మెత్తగా అయిన తర్వాత ఈ మిశ్రమంలో కొంత తీసుకొని మీడియం సైజులో లడ్డూలుగా తయారు చేసుకోండి. అలంకరించడానికి ప్రతి లడ్డూ పైన కొన్ని బాదం ముక్కలు, పిస్తా ముక్కలు పెట్టండి.

డ్రై ఫ్రూట్ బర్ఫీ

కావల్సిన పదార్థాలు: వాల్‌నట్ - 200 గ్రాములు, బాదం - 200 గ్రాములు, జీడిపప్పు - 300 గ్రాములు, అంజీర్ -



200 గ్రాములు, ఖర్జూరాలు - 150 గ్రాములు, నెయ్యి - టేబుల్ స్పూను.

తయారీ విధానం: డ్రైఫ్రూట్స్ అన్నీ ఫుడ్ ప్రాసెసర్‌లో వేసి బరకగా పొడి చేసుకోవాలి. మిశ్రమంలో సగ భాగాన్ని ఒక గిన్నెలోకి తీసుకోవాలి. మిగిలిన సగ భాగాన్ని మళ్లీ మిక్సీ పట్టాలి. ఎండు అంజీర్లను వీలైనంత సన్నగా కోసి ఒక గిన్నెలో వేయండి. ఇవి కూడా మిశ్రమంతో కలిపి మెత్తగా మిక్సీ పట్టుకోవాలి. ఒక బరువైన పాన్ తీసుకుని అందులో కొంచెం నెయ్యి వేసి మీడియం మంట మీద వేడి చేయండి. అంజీర్ పండ్లు, ఖర్జూరం వేసి వేయించండి. తర్వాత గ్రౌండ్ నట్స్ వేసి అన్నింటిని బాగా కలపండి. ఈ మిశ్రమాన్ని ఒక చతురస్రాకారపు డిష్ లోకి తీసి డిష్‌లో సమానంగా పరచండి. బాగా చల్లబడిన తర్వాత చతురస్రాకారంలో కత్తిరించండి.

సబ్బుకు బదులు.....



ముఖం కడుక్కోవడానికి సబ్బును ఉపయోగిస్తాం.. ఇది సర్వసాధారణమైన విషయం అయితే కొందరు సబ్బులతో పాటు ఫేస్ వాష్‌లను సైతం ఉపయోగిస్తారు. కానీ ఇవన్నీ ముఖంపై ఎంతో కొంత ప్రభావాన్ని చూపుతాయని నిపుణులు చెబుతున్నారు. ముఖానికి సహజమైన వస్తువులను ఉపయోగిస్తేనే మరింత మేలు జరుగుతుందని సూచిస్తున్నారు. మరి ముఖాన్ని సబ్బుకు బదులు ఉపయోగించాల్సినవి ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

- శనగపిండి సహజమైన క్లెన్సర్‌గా చెబుతుంటారు. ఇప్పటికే మన పెద్దవాళ్లు చాలా మంది దీనిని వాడుతున్నారు కూడా. ఇది చర్మం నుంచి ఆయిల్‌ను సహజంగా తొలగిస్తుంది. ఇందుకోసం పెరుగు లేదా పాలలో ఒక టేబుల్ స్పూన్ శనగపిండిని కలిపి పేస్ట్‌లాగా చేయాలి. ఈ పేస్ట్‌ను ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది ముఖం నిగనిగలాడుతుంది.
- ఇక బియ్యం పిండి కూడా ముఖాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఉపయోగపడుతుంది. ఇందుకోసం ఒక టేబుల్ స్పూన్ బియ్యం పిండిని నీళ్లలో లేదా పాలలో కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. అనంతరం ఆ పేస్ట్‌ను ముఖానికి పట్టించి 15 నిమిషాల తర్వాత గోరు వెచ్చని నీటితో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది.
- ఇక పెరుగు కూడా ముఖాన్ని సహజంగా రక్షిస్తుంది. ఇందుకోసం పెరుగును ముఖానికి అప్లై చేసి కాసేపు మసాజ్ చేయాలి. ఇలా 20 నిమిషాల పాటు చేసిన తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది.
- ముఖాన్ని మెరిసేలా చేయడంలో ముల్తానీ మిట్టి ఎంతగానో సహకరిస్తుంది. ఒక టేబుల్ స్పూన్ ముల్తానీ మిట్టిని రోజ్ వాటర్ లేదా నార్మల్ వాటర్‌లో కలిపి పేస్ట్ లా తయారు చేయండి. ఈ పేస్ట్‌ను ముఖానికి పట్టించి 20 నిమిషాల పాటు ఉంచి తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి.
- అలోవెరా జెల్ ముఖ చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. రాత్రి పడుకునే ముందు మీ ముఖానికి జెల్ అప్లై చేసుకోవాలి. ఉదయం నిద్రలేచిన వెంటనే చల్లటి నీటితో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది. ముఖ్యంగా స్మూత్‌గా మారుతుంది.

బీసీల గురించి మాట్లాడే అర్హత బీజేపీకి ఎక్కడిది?

(మొదటిపేజీ తరువాయి)



హరించే విధంగా బీజేపీ వైఖరి ఉందని పేర్కొన్నారు. ప్రతి అంశాన్ని మతం ఆధారంగానే మాట్లాడుతూ, మతోన్మాదాన్ని, మత ఘర్షణలను సృష్టించడమనేది బీజేపీకి వెన్నతో పెట్టిన విద్య అని తెలిపారు. కులాల వృత్తులు దెబ్బతిన్నటువంటి నేపథ్యంలో రిజర్వేషన్లు కావాలంటూ కోరుకుంటున్నారని పేర్కొన్నారు. బీసీల రిజర్వేషన్లు జనాభాకనుగుణంగా కావాలని అడగడంలో తప్పులేదని వివరించారు. కానీ ఇస్లాం మతం స్వీకరించారనే పేరుతో బీసీల్లో చేర్చకూడదనడం సరైందికాదని తెలిపారు. క్రిస్టియన్, హిందూ, ఇస్లాం, సిక్కు, జైన, బౌద్ధ మతాలు స్వీకరించినంత మాత్రాన వాళ్ల సామాజిక, కుల హోదాలు మారిపోవడం అనేది భారతదేశంలో జరగదని పేర్కొన్నారు. ఒకవేళ మతం ఆధారంగానే రిజర్వేషన్లు అయితే, ఆ మతాలు స్వీకరించిన ఎవరికీ ఈ రిజర్వేషన్లు అమలు జరిగేటటువంటి అవకాశం ఉండదబోదని స్పష్టం చేశారు. ఇది రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధమని తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తిని తీసుకున్నా సరే, సామాజిక హోదా, కులాల అణచివేత ఆధారంగా రిజర్వేషన్లు కావాలని కోరారు. రాజ్యాంగ స్ఫూర్తి కూడా అదే చెబుతోందని వివరించారు. సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా బీజేపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను సామాజిక న్యాయం కోరుకునే శక్తులు, ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కేఆర్ఎంబీ భేటీకి ఏపీ డుమ్మా

(మొదటిపేజీ తరువాయి)

వాదలను రికార్డు చేసి కేంద్ర ప్రభుత్వానికి, సీడబ్ల్యూసీకి పంపాలని డిమాండ్ చేశారు. శ్రీశైలంతో పాటు నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నుంచి వచ్చే నీటిని మే నెల వరకు తమకు 55 టీఎంసీలు అందివ్వాలని ఇప్పటికే ఏపీ సర్కారు ప్రతిపాదించిన విషయం తెలిసిందే. ఇదిలావుండగా ఎస్ఎల్‌బీసీ కుడి ప్రధాన కాలువ ద్వారా ఏపీ తీసుకుంటున్న జలాలను తక్షణమే 7000 క్యూసెక్కులకు తగ్గించాలని బోర్డు ఆదేశించింది. అలాగే శ్రీశైలం జలాశయం నుంచి తీసుకుంటున్న జలాలను కూడా ఆ రాష్ట్రం తక్షణమే తగ్గించాలనీ, కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే వాడుకోవాలని సూచించింది. ప్రస్తుత ఏడాదిలో ఏపీ తన వాటాకు మించి కృష్ణా నీటిని వాడుకుందనీ, ఇకపై శ్రీశైలం, సాగర్ నుంచి ఆ రాష్ట్రం నీళ్ల తీసుకోకుండా నిలువరించాలని తెలంగాణ ఫిర్యాదు చేసిన నేపథ్యంలో బోర్డు ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

50లక్షల డాలర్లకు గోల్డ్ కార్డ్

(మొదటిపేజీ తరువాయి)

నివాస హెూదాను ఇవ్వడంతో పాటూ విదేశీయులకు అమెరికా పౌరసత్వానికి ఈ గోల్డ్ కార్డులు బాట వేస్తాయని చెబుతున్నారు. 10లక్షల కార్డులు అమ్ముడవుతాయని భావిస్తున్నట్టు చెప్పారు. ఈ చొరవ తీసుకోవడం వల్ల జాతీయ రుణాలను త్వరగా తీర్చివేయగలుగుతామని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈబీ-5 ఇమ్మిగ్రెంట్ ఇన్వెస్టర్ వీసా కార్యక్రమం స్థానంలో ఈ గోల్డ్ కార్డులను ప్రవేశపెట్టనున్నట్లు ట్రంప్ విలేకర్లతో చెప్పారు. అమెరికా ఉద్యోగాలను సంరక్షించే లేదా సృష్టించేంత పెద్ద మొత్తంలో డబ్బు సంపాదించే విదేశీ పెట్టుబడిదారులు ఈ గోల్డ్ కార్డులతో శాశ్వత నివాసులుగా మారడానికి అనుమతించబడుతుంది. అమెరికా వ్యాపారాల్లో పెట్టుబడులు పెడతామనే హామీలతో విదేశీయులకు గ్రీన్ కార్డులను ఇబి-5 ప్రోగ్రామ్ కిందఇప్పటివరకు మంజూరు చేస్తూ వచ్చారు. సంపన్నులు ఈ కార్డును కొనుగోలు చేసి తమ దేశంలోకి ప్రవేశించవచ్చని చెప్పారు. రెండు వారాల్లో ఈ పథకం అమల్లోకి రానుంది. అప్పుడు మొత్తం వివరాలు తెలుస్తాయని ట్రంప్ చెప్పారు. రష్యన్లు ఈ పథకానికి అర్హులా అని ఒక విలేకరి ప్రశ్నించగా, అర్హులేనని చెబుతూ రష్యన్ సంపన్నుల్లో కొందరు చాలా మంచివారని వ్యాఖ్యానించారు.

గిరిజన హక్కులకు తూట్లు

(మొదటిపేజీ తరువాయి)

ఖాళీ చేయించడం వన్యప్రాణుల సంరక్షణ చట్టం సహా అనేక చట్టాలను ఉల్లంఘించడమే అవుతుందని నిపుణులు అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ ఒప్పందాలకు కూడా ఇది విరుద్ధమే అవుతుందని వారు గుర్తు చేశారు. అయినా కేంద్రం తన ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది. కేవలం 2021 తర్వాతే టైగర్ రిజర్వ్‌ల నుంచి ఖాళీ చేయించాల్సిన 2.9 లక్షల మందిని గుర్తించింది.

చట్టానికి తూట్లు

2006 నాటి అటవీ హక్కుల గుర్తింపు చట్టం (ఎఫ్ఆర్ఏ) కింద గిరిజన తెగలన్నింటికీ హక్కులు ఉన్నాయి. తాము స్వచ్ఛందంగా అంగీకరించి ఖాళీ చేస్తే తప్ప ఫారెస్ట్ రిజర్వ్‌లో నివసించే హక్కును వారికి ఆ చట్టం కల్పించింది. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వాలు వారికి టైటిల్ డీడ్స్ కల్పించాల్సి ఉంటుంది. అయితే చాలా మంది గిరిజనులకు నేటికీ అవి అందలేదు. ఎఫ్ఆర్ఏ కేవలం కాగితపు పులిగా మిగిలిపోయింది. గత ఏడాది మహారాష్ట్ర, ఒడిశా, కర్నాటక, అసోం, ఛత్తీస్‌గఢ్‌లోని కొన్ని జిల్లాలలో చేసిన అధ్యయనం ప్రకారం చట్టాన్ని అమలు చేయడంలో వైఫల్యం కొట్టొచ్చినట్టు కన్పిస్తోంది.

వాణిజ్య అవసరాలకు అటవీ భూములు

కార్పొరేట్ సంస్థలు, బడా వ్యాపారులు తమ వనరులు, భూములను వాణిజ్య అవసరాల కోసం సేకరించడాన్ని అనేక గిరిజన తెగలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. తమ అంగీకారం లేకుండానే మైనింగ్ కార్యకలాపాలు జరుపుతున్నారని, పర్సా బొగ్గు గని వద్ద విచక్షణారహితంగా చెట్లను నరికేశారని ఛత్తీస్‌గఢ్‌లోని హస్‌డియో అరండ్ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనం ఆరోపిస్తోంది. గ్రామసభ అనుమతి పొందినట్లు ఫోర్జరీ పత్రాలు సృష్టించి మైనింగ్ చేపట్టారని విచారణలో తేలింది. 2024లో కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అటవీ సంరక్షణ చట్టాన్ని సవరించింది. 'అడవి' అనే పదానికి సరికొత్త నిర్వచనాన్ని ఇచ్చింది. ఎలాంటి అనుమతులు అవసరం లేకుండా అటవీ భూములను అభివృద్ధి పనుల కోసం సేకరించ వచ్చునని స్పష్టం చేసింది. అయితే సుప్రీంకోర్టు అడ్డుపడడంతో గిరిజనులకు కొంత ఊరట లభించింది. అటవీ భూముల్లో సర్వేలు చేపట్టేందుకు, డ్రిల్లింగ్ నిర్వహించేందుకు అనుమతులు ఇచ్చే విషయంలో ఉదారంగా వ్యవహరించాలంటూ గత సంవత్సరం నవంబరులో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు పర్యావరణ శాఖ మార్గదర్శకాలు విడుదల చేసింది.

ఇదేమి సహజీవనం?

గుజరాత్‌లోని గిర్ అడవుల్లో గిరిజనులు పులుల సంరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్నారని, వారు ప్రకృతితో సహజీవనం చేస్తున్నారని చెప్పడానికి ఇది ఓ ఉదాహరణ అని ప్రధాని తన మన్ కీ బాత్‌లో చెప్పారు. కానీ అక్కడ జరిగిందేమిటి? గుజరాత్‌లో 2010లో 411 పులులు ఉండగా 2020 నాటికి వాటి సంఖ్య 676కి పెరిగింది. అయితే అదే సమయంలో గిరిజనుల జీవనాధారమైన పశు సంపదపై పులుల దాడి ఎక్కువైంది. గిరిజనులపై కూడా పులులు దాడి చేసిన ఉదంతాలు ఉన్నాయి. సహజీవనం మాట దేవుడెరుగు...వారు పులులు అంటేనే భయపడే పరిస్థితి తలెత్తింది. వాటి కారణంగా తమ ఆర్థిక పరిస్థితి దెబ్బ తింటోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

15 మీ. దూరంలో రెస్క్యూ టీమ్‌లు

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ.. ఎంతటి ఉన్నతస్థాయి పరిజ్ఞానాన్ని అయినా ఉపయోగించి సొరంగంలో చిక్కుకున్న వారిని బయటకు తీసుకురావాలన్న ముఖ్యమంత్రి ఆదేశానుసారం న్యూఢిల్లీలోని బోర్డర్స్ రోడ్స్ ఆర్గనైజేషన్, టన్నెల్ వర్క్స్‌లో నిష్ణాతులైన వారిని పిలిపించామని చెప్పారు. రెస్క్యూ టీమ్‌లు నిరంతరం తీవ్రంగా శ్రమిస్తున్నాయన్నారు. తోడిన కొద్దీ మట్టి, నీరు ఉబికి వస్తుండటంతో సహాయక పనులు ముందుకు సాగడం లేదని అన్నారు. మట్టి దిబ్బలు రాళ్ల పడి బోరింగ్ మిషన్ పూర్తిగా దెబ్బ తిన్నదని, దీనిని బయటకు తెస్తేనే కార్మికులను కాపాడే అవకాశాలు ఉన్నాయని అన్నారు. గ్యాస్ కట్టర్‌తో బోరింగ్ మిషన్‌ను ముక్కలు చేసి బయటికి పంపాల్సి ఉంటుందని, ఈ పని చేయడానికి రెస్క్యూ టీమ్‌కు కొంత సమయం పడుతుందన్నారు. రెండ్రోజుల్లో ఆపరేషన్‌ను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని, నిపుణులు కూడా సొరంగంలో అత్యంత ప్రమాదకరమైన స్థలంలో పనులు చేస్తున్నారని చెప్పారు.

బోరింగ్ మిషన్‌ను పగలగొట్టడానికి రేపటి నుంచి పని వేగవంతం చేస్తామన్నారు. జాతీయ, అంతర్జాతీయంగా వివిధ ప్రాంతాల్లో సొరంగ ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని ఎలా రక్షించారో.. వారి సహాయ సహకారాలతో ముందుకు వెళు తున్నామన్నారు. ఈ ప్రమాదం నుంచి గట్టెక్కే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇప్పటికే రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్లతో, నేవీ అధికారులతో చర్చలు జరిపి ఉన్నతమైన విధానం ద్వారా సొరంగం నుంచి కార్మికులను వెలికి తీసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ముందుగా డీ వాటరింగ్ చేసి తర్వాత మట్టిని తొలగించి బోరింగ్ మిషన్‌ను ముక్కలుగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఘటన స్థలానికి 15 మీటర్ల దూరంలో రెస్క్యూ టీమ్ ఉందని, ఇప్పుడే అత్యంత జాగ్రత్తగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని వివరించారు. టన్నెల్‌లో ఉన్న నీటిని భారీ పంపులతో బయటికి పంపడం, బురదను తొలగించడం ద్వారా డీబీఎం ముందుభాగం చెరుకోనున్నట్టు చెప్పారు. ఈ సహాయక చర్యల్లో దేశంలోని మైనింగ్ రెస్క్యూ సిబ్బంది, ఇండియా బోర్డర్స్ ఆర్గనైజేషన్ సేవలను వినియోగించుకుంటున్నట్టు తెలిపారు. ఆర్మీ నేవీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ ర్యాట్ మైనర్ సేవలను వినియోగించుకొని పూర్తి ప్రణాళికతో రెండ్రోజుల్లో ఆపరేషన్ పూర్తి చేసేందుకు సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్టు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు రోజులుగా సర్వశక్తులూ ఒడ్డి పోరాడుతోందని, అన్ని వ్యవస్థలనూ ఇక్కడే కేంద్రకరింపజేసి పనిచేస్తున్నట్టు వివరించారు. ఇండియన్ మెరైన్ కమాండో ఫోర్స్ (మార్కోస్ టీమ్)బలగాలు కూడా రంగంలోకి దిగాయని తెలిపారు. తద్వారా సానుకూలంగా పరిణామాలు మారవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రమాద ప్రదేశంలో నిరంతరం పనులను పర్యవేక్షిస్తున్న జిల్లా యంత్రాంగాన్ని, కలెక్టర్‌ను, ఎస్పీని మంత్రులు అభినందించారు.

ప్రభుత్వ వైఫల్యం వల్లే సొరంగం కూలిందని ప్రతిపక్షాలు విమర్శలు చేయడం తగదన్నారు.



కాళేశ్వరం, మేడిగడ్డ ఎలా కూలిందో రాష్ట్ర ప్రజలకు తెలుసునని అన్నారు. ప్రతిపక్ష నాయకుల మాటలు పూర్తిగా దిగజారుడుగా ఉన్నాయని విమర్శించారు. ఒక ప్రమాదం జరిగినప్పుడు బాధిత కుటుంబాలకు, అధికారులకు భరోసా ఇవ్వాల్సిన నాయకులు ఇలా మాట్లాడటం అత్యంత హేయమన్నారు. ఇలాంటి విపత్తులు జరిగినప్పుడు రాజకీయ లబ్ది కోసం మాట్లాడటం సిగ్గుచేటన్నారు. టన్నెల్ లోపల జరుగుతున్న సహాయక చర్యలను మంత్రులు సమీక్షించారు. డీబీఎం వరకు చేరే మార్గాలను సహాయక బృందాలు అన్వేషిస్తున్నట్టు అధికారులు వివరించారు.

సమీక్ష సమావేశంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, టీఎస్ ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషరఫ్ అలీ, ఢిల్లీ నుంచి వచ్చిన ఆర్మీ అధికారులు కల్నల్ బ్లాక్ స్మిత్ మెహ్రా, లెఫ్టినెంట్ కల్నల్ హార్పల్, ఎన్డీఆర్ఎఫ్ డీఐజీ మోహెన్ షహది, ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ ప్రసన్న, నేవీ అధికారి వికె.ప్రసాద్, రాబిన్సన్ టన్నెల్ అధికారి గ్లెన్, ర్యాట్ మైనర్స్ బృందం ప్రతినిధి ఫిరోజ్ కురేషి పాల్గొన్నారు.

ఎన్నికలప్రచారవ్యయంలో బీజేపీటాప్

(మొదటిపేజీ తరువాయి)

ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) అనే స్వచ్ఛంద సంస్థ ఓ నివేదికలో తెలిపింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంబంధమైన ఖర్చుల కోసం రూ.619.67 కోట్లు వెచ్చించిందని ఆ నివేదిక వివరించింది. ఆరు జాతీయ పార్టీలు తమ ఆదాయ వ్యయ వివరాలతో ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన ఆడిట్ నివేదికలను ఏడీఆర్ విశ్లేషించింది. ఇతర ఖర్చుల విషయానికి వస్తే అడ్మినిస్ట్రేటివ్ ఖర్చుల కోసం బీజేపీ రూ.349.71 కోట్లు, కాంగ్రెస్ రూ.340.70 కోట్లు వెచ్చించాయి.

ఏడీఆర్ నివేదిక ప్రకారం.. 2023-24లో కాంగ్రెస్‌కు రూ.1,225 కోట్లు, సీపీఐ (ఎం)కు రూ.167.636 కోట్లు, బీఎస్పీకి రూ.64.7798 కోట్లు, ఆప్‌కు రూ.22.68 కోట్లు, నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీఈపీ)కి రూ.0.2244 కోట్ల ఆదాయం సమకూరింది. అయితే ఈ ఐదు జాతీయ పార్టీల మొత్తం ఆదాయం కంటే బీజేపీకే అధిక ఆదాయం (రూ.4,340.4 కోట్లు) లభించడం గమనార్హం. బీజేపీ, కాంగ్రెస్, ఆప్ పార్టీలకు వాటి మొత్తం ఆదాయంలో 43.36 శాతం (రూ.2,524.13 కోట్లు) ఎన్నికల బాండ్ల ద్వారా విరాళాల రూపంలో లభించింది. ఎన్నికల బాండ్ల ద్వారా బీజేపీకి రూ.1,685.62 కోట్లు, కాంగ్రెస్‌కు రూ.828.36 కోట్లు, ఆప్‌కు రూ.10.15 కోట్ల ఆదాయం సమకూరింది.

దోషులుగా తేలిన నేతలపై జీవితకాల నిషేధానికి వ్యతిరేకం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

వివిధ కేసుల్లో దోషులుగా తేలిన నేతలపై జీవిత కాల నిషేధాన్ని విధించాలన్న అభ్యర్థనను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ కేసులో సదరు వ్యక్తిపై ఆరేండ్ల పాటు నిషేధం విధిస్తే సరిపోతుందని తెలిపింది. ఓ వ్యక్తిపై జీవిత కాల నిషేధం అనేది కఠినతరమని పేర్కొంది. దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం విధించాలంటూ న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది. ఈ నేపథ్యంలో దీనిపై స్పందన తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు కోరింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తన అభిప్రాయాన్ని వివరిస్తూ బుధవారం అఫిడవిట్ దాఖలు చేసింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాల నిషేధం విధించడం అత్యంత కఠినమైన చర్య అని, కాబట్టి ప్రస్తుతం అమల్లో ఉన్న ఆరేండ్ల పాటు నిషేధం సరిపోతుందని తన అఫిడవిట్‌లో పేర్కొంది. అయినా క్రిమినల్ కేసులలో దోషులుగా తేలిన రాజకీయ నాయకులపై జీవితకాల నిషేధం విధించాలా? ఆరేండ్లు నిషేధం విధించాలా? అనేది పార్లమెంట్ పరిధిలోని అంశమని పేర్కొంది. పార్లమెంట్ ఇప్పటికే అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని ఆరేండ్లు నిషేధం విధించాలని నిర్ణయించిందని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది.

హిమానీనదాల సంరక్షణలో భారత్ ముందుండాలి

ప్రధాని మోడీకి సోనమ్ వాంగ్‌చుక్ లేఖ

న్యూఢిల్లీ : హిమానీనదాల సంరక్షణలో భారత్ ముందుండాలని ప్రధాని మోడీకి వాతావరణ వేత్త సోనమ్ వాంగ్‌చుక్ సూచించారు. ఈ మేరకు ప్రధానికి ఆయన బహిరంగ లేఖరాసారు. ఈ విషయాన్ని ఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మన జీవనదులకు మూలంగా ఉన్న హిమానీనదాలను సంరక్షించడానికి సరైన చర్యలు తీసుకోలేకపోతే నదులు ఎండిపోయే అవకాశం ఉందని, 144 ఏండ్ల తరువాత మరోసారి జరిగే మహా కుంభమేళాను ఇసుకపైనే జరగవచ్చు నని చెప్పారు. హిమాలయ హిమానీనదాలను సంరక్షించడానికి కృషి చేస్తున్న వాంగ్‌చుక్ ఇటీవల ఖార్దుంగ్‌లాలోని హిమానీనదం నుంచి మంచు ముక్కను సేకరించి దానిని న్యూయార్క్‌లోని ఐరాస ప్రధాన కార్యాలయానికి తీసుకునివెళ్లారు. తరువాత దానిని ఈ నెల 21న అంటే ప్రపంచ హిమానీనదాల దినోత్సవానికి ఒక నెల ముందు న్యూయార్క్‌లోని హడ్సన్, ఈస్ట్ నదుల సంగం వద్ద నిమజ్జనం చేశారు. తాజాగా భారత్‌కు తిరిగివచ్చిన వాంగ్‌చుక్ ఖార్దుంగ్‌లాలోని హిమానీనదం నుంచి మంచు ముక్కను సేకరించడానికి పడిన శ్రమను విలేకరులకు వివరించారు.

కేంద్రం నుంచి ప్రాజెక్టుల్ని అడ్డుకుంటుంది కిషన్‌రెడ్డే...

ఆయన కేసీఆర్‌కు వ్యాపార భాగస్వామి



- సీబీఐ కేసుల ఎఫెక్ట్...త్వరలో బీజేపీలోకి బీఆర్‌ఎస్ విలీనం
- ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ దుర్ఘటనకు బీఆర్‌ఎస్సే కారణం
- బీజేపీనే మాకు రాజకీయ ప్రత్యర్థి
- అప్పుడు రాని ఉప ఎన్నికలు ఇప్పుడెలా వస్తాయి? : ఢిల్లీలో మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్రం నుంచి అనుమతులు రాకుండా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జీ కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కిషన్‌రెడ్డి మాజీ సీఎం కేసీఆర్‌కు వ్యాపార భాగస్వామి అని చెప్పారు. బుధవారం ప్రధాని మోడీతో భేటీ అనంతరం తుగ్లక్‌రోడ్ లోని సీఎం అధికారిక నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులు పూర్తి చేస్తే, ఆపేరు బీఆర్‌ఎస్, బీజేపీకి కాకుండా కాంగ్రెస్‌కు దక్కుతుందనే ఏకైక కారణంతోనే కిషన్‌రెడ్డి, కేసీఆర్ కుమ్మక్కై, కేంద్ర అనుమతుల్ని అడ్డుకుంటున్నారని వివరించారు. రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదాలు తెచ్చే బాధ్యత కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌పై ఉందన్నారు. అవి తెస్తే, తానే కిషన్‌రెడ్డికి గండపెండేరం తొడిగి, బహిరంగ సభ పెట్టి సన్మానం చేస్తానని చెప్పారు. తెలంగాణలో బీఆర్‌ఎస్ పని ఐపోయిందనీ, బీజేపీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎవరొచ్చినా భవిష్యత్తులో ఆ పార్టీతోనే తమకు పోటీ ఉంటుందని చెప్పారు. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణకు కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు డిమాండ్ చేయడం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందన్నారు. సీబీఐ విచారణల పేరుతో ఆ పార్టీని విలీనం చేసుకోవాలని బీజేపీ ప్లాన్ చేస్తున్నదని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో ప్రభాకర్‌రావు విదేశాల్లో ఉన్నారనీ, ఆయన్ని దేశానికి తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని చెప్పారు. ఫార్ములా ఈ-రేసు కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తు జరుగుతున్నదనీ, కేటీఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. ఈడీ దర్యాప్తుపై రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్రమంత్రులు ఎందుకు మాట్లాడట్లేదో వివరణ ఇవ్వాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం సహా అనేక అంశాలపై చట్టపరంగా దర్యాప్తు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఫోన్ ట్యాపింగ్ అంశం హైకోర్టు పరిధిలో ఉందనీ, హరీశ్‌రావును అరెస్టు చేయొద్దని హైకోర్టు ఆదేశించిందని చెప్పారు. కాళేశ్వరం అవినీతిపై జస్టిస్ ఘోష్ కమిషన్ దర్యాప్తు చేస్తోందని, ఆ కమిషన్ నివేదిక తర్వాత తదుపరి చర్యలు ఉంటాయన్నారు. ఈసారి కాళేశ్వరం నీళ్లు లేకపోయినా దేశంలోనే అత్యధికంగా కోటి 56 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రాష్ట్రంలో పండిందన్నారు.

బీఆర్‌ఎస్సే కారణం

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం(ఎస్‌ఎల్బీసీ) ఘటనకు బీఆర్‌ఎస్ పార్టీనే కారణమని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ఆరోపించారు. సుమారు 3.60 లక్షల ఎకరాలకు సాగునీరందించే గొప్ప లక్ష్యంతో కేవలం రూ. 5 వేల కోట్లతో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును మొదలుపెట్టిందని గుర్తుచేశారు. కమీషన్లు రావనే దురుద్దేశంతో కేసీఆర్ పదేండ్ల పాలనలో ఈ ప్రాజెక్టును పక్కన పెట్టారని ఆరోపించారు. కనీసం విద్యుత్ బిల్లులు కూడా కట్టలేదన్నారు. దానికి బదులు కమిషన్ల కక్కుర్తితో కేవలం లక్ష ఎకరాలకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్రాజెక్టును ఎంచుకుని, రూ.లక్ష కోట్లు మింగి, కనీసం 50 వేల ఎకరాలకు కూడా సాగునీరు అందించలేదని ఆక్షేపించారు. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నదని చెప్పారు. మంత్రులు అక్కడే ఉండి పనులు పర్యవేక్షిస్తున్నారనీ, తాను కూడా ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకొని ఆదేశాలు ఇస్తున్నానని తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్‌లో 11 సంస్థలు పాల్గొంటున్నాయని వివరించారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా ఎస్‌ఎల్‌బీసీని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పదేండ్లుగా ప్రాజెక్టును పట్టించుకోకపోవడంతో పూడికతీత సమయంలో ఒకేసారి మట్టికూలి ప్రమాదం జరిగిందన్నారు. ఎస్-ఎల్‌బీసీ ప్రమాదం అనుకోకుండా సంభవించిందనీ, కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోవడం మాత్రం మానవ తప్పిదమేనని అన్నారు.

చట్టం మారలే...

పార్టీ ఫిరాయింపులపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. 2014 నుంచి 2024 వరకు రాజ్యాంగం ఏం మారలేదన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ ఏ పార్టీలో గెలిచి, ఏ మంత్రివర్గంలో పనిచేశారో అందరికీ గుర్తుందన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో ఇతర పార్టీల నుంచి వచ్చి చేరడమే కాకుండా, మంత్రులుగా పనిచేసినా ఉప ఎన్నికలు రాలేదని గుర్తుచేశారు. ఇప్పుడు ఉప ఎన్నికలు వస్తాయని కేటీఆర్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీనే చేయని బీఆర్‌ఎస్...బై ఎలక్షన్స్ అంటూ ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. బీజేపీని గెలిపించేందుకే బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదన్నారు. చిరంజీవి పెట్టిన ప్రజారాజ్యం పార్టీ అన్ని రకాలుగా చట్టబద్ధంగా కాంగ్రెస్ పార్టీలో విలీనమైందనీ, ఎమ్మెల్యేల్లో 1/3 వంతు మంది మరో పార్టీలో చేరితే విలీనం కాలేదని వివరణ ఇచ్చారు. పార్టీ ఫిరాయింపులపై బీఆర్‌ఎస్, బీజేపీ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. గోవా, మణిపూర్ రాష్ట్రాల్లో బీజేపీ ఏం చేసిందో దేశ ప్రజలు మర్చిపోలేదన్నారు.

ఆ మరణాలపై విచారణ ఎందుకు కోరడం లేదు?

కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని అవినీతిపై ఫిర్యాదు చేసిన రామలింగమూర్తి, ఆ కేసును వాదించిన న్యాయవాది సంజీవరెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్ వ్యాపార భాగస్వామిగా దుబాయ్‌లో ఉన్న కేదార్ అనుమానాస్పదంగా చనిపోయారనీ, వారి మరణాలపై బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు ఎందుకు విచారణ కోరడం లేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. దుబాయ్‌లో అనుమానాస్పదంగా మరణించిన కేదార్ ఏడాది క్రితం హైదరాబాద్‌లో జరిగిన ఒక డ్రగ్స్ కేసులో ఏ-4గా ఉన్నారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ కేసులో దర్యాప్తును వేగవంతం చేయగానే దుబాయ్‌లో కేదార్ మృతి పలు అనుమానాలకు దారి తీస్తున్నదనీ, ఈ వరుస మరణాల వెనుక ఉన్న మిస్టరీ ఏంటని అడిగారు. వీటిపై ఎవరైనా ఫిర్యాదులు చేస్తే, తాము దర్యాప్తు చేస్తామన్నారు.

ఫోకస్ పని పైనే... ప్రచారంపై కాదు

తన ఫోకస్ అంతా ప్రజలకు మంచి చేయాలనీ, కొత్త సంక్షేమ పథకాలపై మాత్రమే ఉంటుందని సీఎం స్పష్టత ఇచ్చారు. బీఆర్‌ఎస్ వాళ్లు ఖాళీగా ఉన్నారనీ, అందుకే సోషల్ మీడియా, ఇతర వేదికలపై అసత్యాలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వంలో లబ్దిపొందిన ప్రతి వ్యక్తి, కుటుంబం మద్దతుగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

నెలకు రూ.6,500 కోట్లు వడ్డీ

గత పదేండ్లలో బీఆర్‌ఎస్ పాలనలో చేసిన అప్పులకు ప్రతినెలా రూ.6,500 కోట్లు వడ్డీలుగా చెల్లిస్తున్నామని సీఎం చెప్పారు. ప్రతినెలా రాష్ట్రానికి దాదాపు రూ.18,500 కోట్ల ఆదాయం వస్తే, దానిలో వడ్డీలు, ఉద్యోగుల జీతభత్యాలకే రూ.13 వేల కోట్ల వరకు ఖర్చవుతుందని వివరించారు. మిగిలిన సొమ్ముతోనే సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందనీ, అందుకే రాష్ట్ర ఆదాయాన్ని పెంచే పనిలో పడ్డామన్నారు. రాష్ట్రానికి ఆదాయాన్ని పెంచే పనిలో పడ్డామన్నారు. పన్నుల శాఖలో సంస్కరణలు చేశామని, దీనివల్ల జీఎస్టీ రాబడిలో సుమారు 8 శాతం వృద్ధిని నమోదు చేశామని చెప్పారు. మైనింగ్ రంగాన్ని కూడా గాడిలో పెట్టామన్నారు. గతంలో ఇసుకను అక్రమంగా తరలించేవారని, కానీ ఇప్పుడు అక్రమాలకు తావులేకుండా చేశామన్నారు. గతంలో నిర్దిష్ట సమయంలోనే ఇసుక బుకింగ్ కు అవకాశం ఉండేదని, కానీ ఇప్పుడు 24 గంటలూ ఇసుకను బుక్ చేసుకోవచ్చనే ఆదేశాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.

డానిశ్ అజేయ శతకం

రాణించిన కరుణ్ నాయర్
విదర్భ తొలి ఇన్నింగ్స్ 254/4



నాగ్‌పూర్ (మహారాష్ట్ర)

డానిశ్ మలేవార్ (138 నాటౌట్, 259 బంతుల్లో 14 ఫోర్లు, 2 సిక్సులు) అజేయ సెంచరీతో కదం తొక్కాడు. కరుణ్ నాయర్ (86, 188 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్) అర్థ సెంచరీతో మెరిశాడు. డానిశ్ మలేవార్, కరుణ్ నాయర్ జోడీ నాల్గో వికెట్‌కు 415 బంతుల్లో 215 పరుగులు జోడించటంతో రంజీ ట్రోఫీ ఫైనల్లో విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో నిలదొక్కుకుంది. కేరళ పేసర్లు నిప్పులు చెరగటంతో ఆరంభంలోనే 24/3తో ఢీలా పడిన విదర్భను డానిశ్ మలేవార్, కరుణ్ నాయర్‌లు ఆదుకున్నారు. స్పిన్నర్లు ఆశించిన మాయ చేయకపోవటం కేరళకు ప్రతికూలంగా మారింది. తొలి రోజు ఆట ముగిసేసరికి విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో 86 ఓవర్లలో 254/4 పరుగులు చేసింది.

ఆరంభం కేరళదే

టాస్ నెగ్గిన కేరళ తొలుత ఫీల్డింగ్ ఎంచుకుంది. సొంతగడ్డపై బ్యాటింగ్‌కు వచ్చిన విదర్భను కేరళ పేసర్లు వణికించారు. మహ్మద్ నిదేశ్ (2/33) తొలి ఓవర్లోనే కేరళకు బ్రేక్ అందించాడు. ఓపెనర్ పార్థ్ రాకేశ్ (0)ను డకౌట్ చేసి విదర్భను గట్టి దెబ్బ కొట్టాడు. మరో పేసర్ ఈడెన్ ఆపిల్ టామ్ ఓవర్లో ధ్రువ్ శోరె (16) వికెట్ కోల్పోగా.. దర్శన్ నల్కండె (1)ను నిదేశ్ సాగనంపాడు. 12.5 ఓవర్లలో 24 పరుగులకే విదర్భ టాప్-3 వికెట్లు కోల్పోయింది. తొలి సెషన్ డ్రింక్స్ విరామానికి ముందే కేరళ స్పీడ్‌స్టర్లు నిప్పులు చెరిగారు. విదర్భ కోలుకోవటం కష్టమే అనిపించింది.

అదరగొట్టారు

ప్రతికూల పరిస్థితుల్లో క్రీజులో జతకలిసిన డానిశ్ మలేవార్ (138 నాటౌట్), కరుణ్ నాయర్ (86) అసమాన ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. తొలి సెషన్లో పేసర్ల విజృంభణను ఎదుర్కొని నిలబడిన ఈ జోడీ.. రెండో సెషన్లో బంతి స్పిన్నర్ల చేతికి అందినా ఏకాగ్రత కోల్పోలేదు. పిచ్ నుంచి



స్పిన్నర్లకు సహకారం లేకపోవటం సైతం బ్యాటర్లకు అనుకూలించింది. ఎదురుదాడి చేయకుండా.. స్ట్రయిక్ రొటేషన్‌పై దృష్టి నిలిపిన కరుణ్ నాయర్, డానిశ్‌లు విదర్భను గడ్డు స్థితి నుంచి గట్టెక్కించారు. తొలి సెషన్, రెండో సెషన్ సహా మూడో సెషన్ ఆఖరు వరకు వికెట్ ఇవ్వకుండా అదరగొట్టారు. డానిశ్ ఏడు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 104 బంతుల్లో అర్థ సెంచరీ సాధించగా.. కరుణ్ నాయర్ మూడు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 125 బంతుల్లో అర్థ సెంచరీ అందుకున్నాడు. 12 ఫోర్లు, 2 సిక్సర్లతో డానిశ్ మలేవార్ సెంచరీతో కదం తొక్కాడు. మూడో సెషన్లో కొత్త బంతిని తీసుకున్న కేరళ.. తొలి బంతికే ప్రమాదకర కరుణ్ నాయర్‌ను సాగనంపింది. సెంచరీ దిశగా సాగుతున్న కరుణ్ నాయర్ రనౌట్ కావటంతో 215 పరుగుల నాల్గో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. యశ్ ఠాకూర్ (5 నాటౌట్)తో కలిసి డానిశ్ మలేవార్ అజేయంగా ఆడుతున్నాడు.

కమిన్స్ సాధన షురూ



మెల్‌బోర్న్ : ఆస్ట్రేలియా స్టార్ పేసర్ పాట్ కమిన్స్ ఐపీఎల్ 2025 సీజన్ కోసం సన్నద్ధత షురూ చేశాడు. భారత్‌తో టెస్టు సిరీస్‌లో చీలమండ గాయానికి గురైన పాట్ కమిన్స్ మళ్లీ మైదానంలో కనిపించలేదు. చాంపియన్స్ ట్రోఫీకి సైతం దూరం అయ్యాడు. వైద్యుల సూచన మేరకు విశ్రాంతి తీసుకున్న కమిన్స్.. ఐపీఎల్, టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్‌కు సిద్ధంగా ఉండేందుకు ప్రాక్టీస్ మొదలెట్టాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న కమిన్స్.. బుధవారం నుంచే తొలి సెషన్ బౌలింగ్ ప్రాక్టీస్ ఆరంభించినట్టు తెలిపాడు. 'ప్రస్తుతం చీలమండ బలంగానే అనిపిస్తోంది. విశ్రాంతి లభించటంతో సాధారణంగానే ఉన్నాను. ఐపీఎల్ సమయానికి పూర్తి స్థాయిలో ఫిట్‌గా ఉండగలను. కొన్ని వారాల పాటు బౌలింగ్ సాధన చేస్తూ.. విరామం, విశ్రాంతితో వేగంగా కోలుకునేందుకు చూస్తున్నాను. అప్పుడే మళ్లీ గాయం గురించి బెంగ ఉండదు' అని కమిన్స్ అన్నాడు. ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మార్చి 23న ఉప్పల్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో తొలి మ్యాచ్ ఆడనుంది.

అనుభవం లేకపోవటంతోనే..!


పాక్ నిష్క్రమణపై కోచ్ అకిబ్ జావెద్



కరాచి : 29 ఏండ్లుగా ఐసీసీ టోర్నమెంట్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు ఎదురుచూసిన పాకిస్థాన్.. సొంతగడ్డపై ఘనంగా చాంపియన్స్ ట్రోఫీకి నిర్వహిస్తూ పోటీ నుంచి నిష్క్రమించటంపై అభిమానుల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. గ్రూప్ దశలో రెండు మ్యాచుల్లోనూ ఓడిన పాకిస్థాన్ సెమీఫైనల్ ఆశలు ఆవిరి చేసుకుంది. ఆటగాళ్లలో అనుభవం లేకపోవటంతోనే పాకిస్థాన్ ఓటమికి ప్రధాన కారణమని ఆ జట్టు చీఫ్ కోచ్ అకిబ్ జావెద్ తెలిపాడు. 'పాకిస్థాన్ ఆటగాళ్లకు అనుభవం కొరవడింది. జట్టులోని ఆటగాళ్లందరూ కలిసినా 400 మ్యాచులు ఆడలేదు. బాబర్ మినహా జట్టులో ఎవరూ (రిజ్వాన్ 88, షహీన్ 64) వందకు పైగా మ్యాచులు ఆడలేదు. ఇతర ఆటగాళ్లకు కేవలం 30 మ్యాచుల లోపే అనుభవం ఉంది. ఫకర్ జమాన్, సయీబ్ ఆయుబ్ వంటి ఆటగాళ్లు గాయంతో జట్టుకు దూరం కావటం సైతం పాకిస్థాన్ అవకాశాలను ప్రభావితం చేసింది' అని అకిబ్ జావెద్ అభిప్రాయపడ్డాడు.

నవచిత్రం

యూనిక్ కాన్సెప్ట్‌తో 'శబ్దం'



ఆది పినిశెట్టి

'వైశాలి'తో సూపర్‌హిట్‌ని అందించిన హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివళగన్ రెండోసారి మరో ఆసక్తికర సూపర్ నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ 'శబ్దం' కోసం చేతులు కలిపారు.
7జి ఫిల్మ్స్ శివ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సిమ్రాన్, లైలా, లక్ష్మీ మీనన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా ఈనెల 28న ఆంధ్రాలో ఎన్ సినిమాస్, నైజాంలో మైత్రి డిస్ట్రిబ్యూషన్ ద్వారా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో ఆది పినిశెట్టి మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

- ఇదొక మంచి కథా బలం, ఎమోషన్ ఉన్న హర్రర్ జోనర్ సినిమా. రెగ్యులర్ హర్రర్ సినిమాలకి చాలా భిన్నంగా ఉంటుంది. ఆత్మలని ఒక సైంటిఫిక్ మెథడ్‌లో అన్వేషించే విధానం చాలా కొత్త అనుభూతిని ఇస్తుంది. స్క్రీన్ ప్లే చాలా ఆసక్తికరంగా ఉంటుంది.
- ఇలాంటి సినిమాలు తీయడం కూడా కష్టమే. ఇలాంటి వరల్డ్‌ని ఇంతకు ముందు ఎవరూ చూపించలేదు. హర్రర్ సినిమాల్లో 'వైశాలి' ఎంత డిఫరెంట్ సినిమానో ఈ సినిమా కూడా అంత డిఫరెంట్‌గా, స్పెషల్‌గా ఉంటుంది. టెక్నికల్‌గానూ సినిమా చాలా రిచ్‌గా ఉంటుంది. యూనిక్ కాన్సెప్ట్‌తో అలరిస్తుంది.
- ఇందులో నాది పారానార్మల్ ఇన్వెస్టిగేటర్ క్యారెక్టర్. ఆత్మలని సౌండ్‌తోనే పసిగడుతుంటాడు. సౌండ్ అనేది ప్రతి సీన్‌లో ఇంపార్టెన్స్ ఉంటుంది. నిజానికి నేను ఆత్మలని నమ్మను. కానీ ఈ సినిమా కోసం మెటీరియల్ చదువుతున్నపుడు నిజంగా అలాంటి అదృశ్యశక్తులు ఉంటాయేమో అనిపించింది. మా డైరెక్టర్ అరివళగన్‌కి థ్యాంక్స్ చెప్పాలి. 'వైశాలి' ఇప్పుడు చూసినా రిలవెంట్‌గా ఉంటుంది. కథలో ఉన్న నిజాయితీ అది. అదే నిజాయితీతో ఈ సినిమా తీశాం. 'వైశాలి' కూడా హర్రర్. అది నా కెరీర్ స్పెషల్ మూవీ. అలాగే ఈ సినిమా కూడా నాకు స్పెషల్ మూవీనే.

'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే'..



తెలుగు సినిమా ఇండస్ట్రీలోనే తొలి ప్రయత్నంగా, హన్సిక లీడ్ రోల్‌లో '105 మినిట్స్' అనే సింగిల్ షాట్, సింగిల్ క్యారెక్టర్ మూవీతో వినూత్న ప్రయోగం చేశారు దర్శకుడు రాజా దుస్సా.
ఇప్పుడు తన తదుపరి చిత్రంగా తెలంగాణ యాస భాష నేపథ్యంలో 'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్లే' అంటూ పూర్తి వినోదాత్మకమైన చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. శ్రీ రామకృష్ణ సినిమా బ్యానర్‌లో గాలి కృష్ణ నిర్మిస్తున్నారు. నాంపల్లి సోమాచారి, అలూరి రాజిరెడ్డి, రూప కిరణ్ గంజి సహ నిర్మాతలు.
1980లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వరంగల్ జిల్లాలో జరిగిన ఒక యదార్థ సంఘటనను తీసుకొని ఈ చిత్రాన్ని పూర్తి వినోదాత్మకంగా రూపొందిస్తున్నామని దర్శకుడు రాజా దుస్సా తెలిపారు. ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: రాజా దుస్సా, నిర్మాతలు: గాలి కృష్ణ, స్క్రిప్ట్ కోఆర్డినేటర్: రామ్ వెలిశాల, కెమెరా : వి.వేణు మురళీధర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : కార్తికేయ శ్రీనివాస్ (వాసు).



విక్కీ కౌశల్

తెలుగులోనూ 'ఛావా' రిలీజ్


ఛత్రపతి శంభాజీ మహారాజ్ వీరగాథని వివరించే చారిత్రక ఇతిహాసం, అపూర్వమైన ప్రశంసలు అందుకుని, సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతున్న బ్లాక్ బస్టర్ చిత్రం 'ఛావా'. ఈ సినిమా తెలుగులోనూ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. తొలుత హిందీలో విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకుల డిమాండ్‌కు అనుగుణంగా మార్చి 7న తెలుగులోకి అనువాదమై, థియేటర్లలో విడుదల కానుంది.
గీతా ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్స్ ద్వారా ఈ సినిమా తెలుగులో రిలీజ్ కానుంది. 300 కంటే ఎక్కువ తెలుగు, హిందీ, ఇంగ్లీష్ బ్లాక్‌బస్టర్ చిత్రాలను రిలీజ్ చేసిన ట్రాక్ రికార్డ్ ఉన్న గీతా ఆర్ట్స్ ఈ సినిమాను ప్రతి మూలకు చేరేలా చూసుకోవడానికి పర్ఫెక్ట్ పార్ట్నర్‌గా మేకర్స్ భావిస్తున్నారు.
దినేష్ విజన్ మాడ్డాక్ ఫిల్మ్స్ నిర్మించిన ఈ సినిమాలో విక్కీ కౌశల్, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో నటించారు. ఈనెల 14న విడుదలైనప్పటి నుండి ఈ చిత్రం రికార్డు స్థాయిలో వసూళ్లు సాధించింది. కేవలం 11 రోజుల్లో భారతదేశంలో రూ.417.20కోట్లతో బిజిఓసిని అధిగమించింది.



అధర్మంపై పోరాడే 'తల్వార్'

హీరో ఆకాష్ జగన్నాథ్ నటిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'తల్వార్'. వార్నిక్ స్టూడియోస్ బ్యానర్ పై భాస్కర్ ఇ.ఎల్.వి నిర్మిస్తున్నారు. కాశీ పరశురామ్ దర్శకుడు. ఈ చిత్రంలో పూరి జగన్నాథ్, ప్రకాష్ రాజ్, షిన్ టామ్‌చాకో, అనసూయ భరద్వాజ్, అజయ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.
మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ సినిమా నుంచి పవర్ ఫుల్ ఆడియో గ్లింప్స్ రిలీజ్ చేశారు. వాయిస్ ఓవర్‌లో ఆకాష్ జగన్నాథ్ తరతరాలుగా జరుగుతున్న యుద్ధం, రక్తపాతం గురించి పవర్‌ఫుల్ డైలాగ్ చెప్పారు. యుద్ధం జరిగే తీరు మారినా..చివరకు రక్తపాతంతో ముగుస్తోందనే డైలాగ్ ఇంప్రెస్ చేయగా, అధర్మంతో అయినా ధర్మాన్ని గెలిపించేందుకు సిద్ధమంటూ కథానాయకుడు చెప్పిన డైలాగ్ ఈ ఆడియో గ్లింప్స్‌కు హైలెట్‌గా నిలుస్తోంది.
రీసెంట్‌గా షూట్ స్టార్ట్ అయిన ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వచ్చేందుకు సిద్ధమవుతోంది.

ఓటీటీలో అరుదైన రికార్డ్



దుల్కర్ సల్మాన్

దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా, వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'లక్కీ భాస్కర్'. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. గత ఏడాది అక్టోబర్ 31న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలతో పాటు, ప్రేక్షకుల మెప్పు పొందింది.
బాక్సాఫీస్ దగ్గర కాసుల వర్షం కురిపించిన ఈ సినిమా దుల్కర్ సల్మాన్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు రాబట్టిన చిత్రంగా నిలిచింది. తాజాగా ఈ చిత్రం మరో చరిత్ర సృష్టించింది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు బ్రహ్మరథం పడుతున్నారు. దాంతో నెట్‌ఫ్లిక్స్‌లో వరుసగా 13 వారాల పాటు ట్రెండ్ అయిన మొదటి దక్షిణ భారతీయ చిత్రంగా సరికొత్త చరిత్ర సృష్టించింది.
కట్టిపడేసే కథా కథనాలు, నటీనటుల అద్భుత నటన, సాంకేతిక నిపుణుల పనితీరు.. ఇలా అన్నీ తోడై ఈ సినిమాను గొప్ప చిత్రంగా నిలిపాయి. అందుకే అప్పుడు థియేటర్లలో, ఇప్పుడు ఓటీటీలో ఈ స్థాయి స్పందన లభిస్తోంది. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం కథకి ప్రాణం పోసింది. ఇక భాస్కర్ పాత్రలో ఒదిగిపోయిన దుల్కర్ సల్మాన్, తన అత్యుత్తమ నటనతో సినిమాని మరో స్థాయికి తీసుకెళ్ళారు. అలాగే చిత్రాన్ని ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయేలా చేశారు. మొదటి వారంలో ఏకంగా 15 దేశాలలో నెట్‌ఫ్లిక్స్ టాప్ 10లో మొదటి స్థానాన్ని పొందింది. అలాగే 17.8 బిలియన్ నిమిషాల వీక్షణలతో రెండు వారాల పాటు ప్రపంచవ్యాప్తంగా రెండవ స్థానంలో నిలిచింది. ఇక ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్‌లో వరుసగా 13 వారాల పాటు ట్రెండ్ అయిన తొలి సౌత్ ఇండియన్ సినిమాగానూ చరిత్ర సృష్టించింది అని మేకర్స్ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

మహిళా జర్నలిస్టుల నేపథ్యంలో..



మిమో చక్రవర్తి

'నేనెక్కడున్నా' సినిమాతో బాలీవుడ్ సీనియర్ హీరో మిథున్ చక్రవర్తి కుమారుడు మిమో చక్రవర్తి తెలుగు చిత్రసీమకు హీరోగా పరిచయం అవుతున్నారు. ఇందులో ఎయిర్ టెల్ ఫేం సషా చెత్రి హీరోయిన్. కేబీఆర్ సమర్పణలో మారుతి శ్యాం ప్రసాద్ రెడ్డి నిర్మించిన చిత్రమిది. మాధవ్ కోదాడ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.
ఈ శుక్రవారం సినిమా విడుదల కానున్న సందర్భంగా మిమో చక్రవర్తి మీడియాతో ముచ్చటించారు.

- నా బాల్యమంతా సౌత్ మూవీస్ చూస్తూ గడిపా. ఊటీలో మా నాన్నకి (మిథున్ చక్రవర్తి)కి హోటల్ ఉంది. నేను అక్కడ ఉన్నాను. అందువల్ల తెలుగు - తమిళ సినిమాలు చూస్తూ పెరిగా. నేను తెలుగు సినిమా చేస్తున్నానని తెలిసినప్పుడు నాన్న చాలా హ్యాపీగా ఫీలయ్యారు. 'నువ్వు 100 పర్సెంట్ ఇవ్వు', అలాగే భాష రాదని అసలు ఆలోచించవద్దని చెప్పారు.
- జర్నలిజం మీద తక్కువ సినిమాలు వచ్చాయి. అంతేకాకుండా ఇది ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమా. కథ విన్నప్పుడు ఇందులో మహిళా సాధికారిత, మహిళా జర్నలిజం గురించి మాత్రమే చెప్పలేదు. ఇదొక సందేశాత్మక సినిమా కాదు. ఇందులో మెసేజ్ ఉంది. ఎట్ ద సేమ్ టైమ్... ఇదొక కంప్లీట్ పాప్ కార్న్ ఎంటర్‌టైనర్. పాటలు, మంచి యాక్షన్ సీక్వెన్సులు, సన్నివేశాలు ఉన్నాయి. మహిళా జర్నలిస్టులు తమ కాళ్ళ మీద ఎందుకు నిలబడలేరు? అనే చక్కటి సందేశాన్ని ఇస్తుంది. ఇందులో హీరోగా చేశాను. ఒకవేళ విలన్ రోల్ చేసే అవకాశం వస్తే కచ్చితంగా నటిస్తాను. విలన్ క్యారెక్టర్స్ కోసం ఎదురు చూస్తున్నాను. విలన్ పాత్రలకు నేను పర్ఫెక్ట్ ఫిట్ అనుకుంటున్నాను. నటుడిగా నన్ను నేను పరిమితం చేసుకోవాలని అనుకోవడం లేదు. మంచి క్యారెక్టర్లు వస్తే కమెడియన్, సపోర్టింగ్ రోల్స్ చేయడానికి కూడా రెడీ.
- దర్శకుడు మాధవ్ కోదాడ ఇంతకు ముందు కొన్ని షార్ట్ ఫిలిమ్స్ చేశారు. అయితే ఇది ఆయన ఫస్ట్ ఫీచర్ ఫిల్మ్. దీని కోసం ఎంతో కష్టపడ్డారు. సినిమా విడుదల వరకు వచ్చిందంటే కారణం ఆయనే.
- థ్రిల్లర్ సినిమా కనుక ఇందులో ఎక్కువ సాంగ్స్ లేవు. నేను ఒక సాంగ్ చేశా. స్టార్టింగ్ టు ఎండింగ్ థ్రిల్ ఇస్తుంది. ఎండింగ్ ట్విస్ట్ ఝట్కా ఇస్తుంది. ఫస్ట్ టైం నేను కథ విన్నప్పుడు ఆ ట్విస్ట్ ఊహించలేదు. మెసేజ్ కూడా బావుంటుంది.
- పవన్ కళ్యాణ్, ప్రభాస్, విజయ్ అంటే ఇష్టం. రజనీకాంత్ అన్నా ఇష్టమే. మిగతా స్టార్ హీరోలు అందరితో సినిమాలు చేయాలని ఉంది. విక్రమ్ భట్ దర్శకత్వంలో పదమూడేళ్ల క్రితం చేసిన హిట్ ఫిల్మ్ 'హాంటెడ్' సీక్వెల్ చేస్తున్నా. నెట్‌ఫ్లిక్స్ కోసం 'ఖాకీ' వెబ్ సిరీస్ సీజన్ 2 చేస్తున్నాను.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.